తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

21-3-2023 మంగళవారం సంపుటి : 29
సంచిక : 49, పేజీలు : 10+4 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha

# స్కామ్‌ల ఘనత బాబుదే

### స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలకపాత్ర ఆయనదే

### నైపుణ్యత పేరిట వంచనలో నిపుణుడు కూడా ఆయనే

### 371 కోట్లు హారతి కర్పూరం చేయడం అన్యాయం

### సీమెన్స్ సంస్థ రూ. 3 వేల కోట్లు ఇస్తోందని బాబు తప్పుడు ప్రచారం

### ఎపిలో మొదలై విదేశాలకు పాకిన స్కాం: సిఎం జగన్



**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అత్యంత నిపుణతతో ప్రభుత్వ, ప్రజల సొమ్మును దోచుకోవడం విపక్షనేత చంద్రబాబు అని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంటు కుంభకోణం రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కీలకంగా వ్యవహరించిన సూత్రదారి చంద్రబాబు అన్నారు. నమ్మిన జనాన్ని,అయిన వాళ్లని మోసగించడంలో ఆయన ఆరితేరిపోయారన్నారు. శాసనసభలో సోమవారం స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంపై జరిగిన చర్చలో సిఎం జగన్ ఉద్వేగంతో మాట్లాడుతూ స్కిల్ పేరిట చంద్రబాబు ప్రభుత్వం అడ్డంగా దోచుకుందన్నారు.డబ్బులు దోచేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.డబ్బులు కొట్టేయడంలో చంద్రబాబు చూపించిన అతి పెద్దస్కిల్ ఇదన్నారు.రూ.371 కోట్లు హారతి కర్పూరంలా మాయం చేసారు.ఈ డబ్బులను డొల్ల కంపెనీ ద్వారా మళ్లించారు.విదేశీ లాటరీ తరహాలో స్కాంకు పాల్పడ్డారన్నారు. పక్కా స్కిల్డ్ క్రిమినల్ చేసిన స్కామ్ ఇది అన్నారు.నారా చంద్రబాబు నాయుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిఎం జగన్ మండిపడ్డారు.కేబినేట్‌లో ఒకటి చెప్పి వాస్తవంగా మరొకటి చేసారన్నారు.ఈ స్కామ్ ఎపిలో మొదలై విదేశాలకు పాకిందన్నారు. విదేశాల నుంచి డొల్ల కంపెనీల

≫2

### నేటి నుంచి ఉద్యోగుల

## 'వర్క్ టు రూల్'

**ఒంగోలు, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ ముందుగా తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి మద్దతు కోరుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులమంతా చేయి చేయి కలుపుదాం ఉద్యమానికి బలోపేతం చేద్దాం అనే కార్యక్రమాలలో భాగంగా ఉద్యోగులను ప్రత్యక్షంగా కలిపేందుకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి పలు ప్రభుత్వ కార్యాలయాల సందర్శన చేసిన అనంతరం ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియా మాట్లాడుతూ ఉద్యోగులు అంతా ప్రభుత్వంలో భాగస్వామ్యాలే

≫2

### విద్యా సంస్కరణల అమలులో

## టీచర్లే కీలకం

### ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాలి

### సిఎం జగన్‌ను కలుసుకొని ధన్యవాదాలు తెలిపిన కొత్త ఎమ్మెల్సీలు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న సంస్కరణలను అమలు చేయడంలో ఉపాధ్యాయులు కీలక భాగస్వామం తీసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల విద్యార్థులను అక్షరజ్ఞానవంతులుగా, ప్రపంచ స్థాయి విజ్ఞానవేత్తలుగా తీర్చిదిద్దాలన్నారు.శాసనమండలికి ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి ఇటీవల ఎంపికైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రరెడ్డి, ఎ,మధుసూదన్‌లు సిఎం జగన్‌ను సోమవారం ప్రత్యేకంగా కలుసుకున్నారు. తమకు మద్దతును అందించి గెలవడానికి సహకరించిన సిఎం జగన్‌కు

≫2









సోమవారం సిఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

# స్కామ్‌ల ఘనత బాబుదే

≫ ద్వారా తిరిగి సొమ్ము రాష్ట్రానికి వచ్చిందన్నారు. వ్యూహం ప్రకారం ముఠాగా ఏర్పడి రూ.371కోట్లు కొట్టేశారన్నారు,.చంద్రబాబు ముఠా విజన్ ప్రకారం స్కామ్ చేసారన్నారు. దోచేసిన డబ్బు ఎలా జేబులోకి తెచ్చుకోవాలో బాబుకు తెలుసున్నారు. ఇన్వెస్టిగేషన్ చేస్తే ఏం చేయాలో బాబు పక్కాగా ప్లాన్ చేసాడన్నారు. ఇవన్ని ఒక క్రిమినల్ మాత్రమే చేయగలడన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ఈ స్కాం ఊపిరిపోసుకుందన్నారు.ఏదైనా ప్రాజెక్టు చేపడితే పూర్తి చర్చ జరగాలన్నారు.చంద్రబాబు టెండర్ల ప్రక్రియకుడా చేపట్టలేదన్నారు. లోపాయికారీ ఒప్పందంతో దోపిడికి పాల్పడ్డారన్నారు. సీమెన్స్ అనే ప్రైవేటు సంస్థ రూ.3వేలు కోట్లు ఇస్తోందని ప్రచారం చేసారన్నారు.ఒక్క ప్రైవేటు కంపెనీ ఎక్కడైనా రూ.మూడు వేలు గ్రాంట్ ఇస్తుందా? డీపీఆర్‌ను సైతం తయారు చేయించలేదన్నారు.సీమెన్స్ కంపెనీలోని వ్యక్తితో లాలూచిపడ్డారు. చంద్రబాబు అన్ని నిబంధనలను బేఖాతరు చేసారు.ఆయన చెప్పింది వేదం అన్నట్లుగా ప్రవర్తించారు.

ఈ స్కామపై చంద్రబాబు అనుకూల మీడియా ఎందుకు ప్రస్తావించలేదన్నారు.స్కామ్ దత్తపుత్రుడు కుడా మౌనంగా ఉన్నాడన్నారు. దోచుకో, పంచుకో, తినుకో అన్నదే వారి విధానమన్నారు.ఎవరు రాయడం, ఎవడూ చూపడన్నారు. ఎవరు అడగడన్నారు. ఈ స్కామ్‌పై ఎందుకు ప్రభుత్వ ప్రతికూల ప్రసార మాధ్యమాలు ఎందుకు స్పందించాడన్నారు.ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు.మిగిలిన రూ.3వేలు కోట్లు సీమెన్స్ ఇస్తుందని ప్రచారం చేసారు.కేబినేట్ నిర్ణయం ఒప్పందానికి సంబంధం లేకుండా జీవో స్వరూపాన్ని మొత్తం మార్చేసారు. జీవో వేరే,ఒప్పందం వేరు అన్నారు.మరి సంతకాలు ఎలా చేసారన్నారు.ఈ ప్రాజెక్ట్ మొత_ంలో చంద్రబాబు కీలక పాత్ర అన్నారు. ఆరు క్లస్టరు ఏర్పాటు చేసామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామన్నారు.మిగిలిన రూ.3వేల కోట్లు సీమెన్ ఇస్తుందని జీవోలో చెప్పారు.90శాతం సీమెన్స్ 10శాతం ప్రభుత్వం భరిస్తుందన్నారు.

**సిఎం జగన్‌ను కలిసిన ఎంఎల్‌ఏలు**

శాసన సభా కార్యాలయంలో సిఎం జగన్‌ను ఎంఎల్‌ఏలు కలుసుకున్నారు. టిడిపి అసెంబ్లీలో చేసిన గలాభా గురించి వివరించారు.వారు జరిపిన దాడిలో తన ముంజేతికి తగిలిన గాయాన్ని ఎంఎల్‌ఏ సుధాకర్‌బాబు చూపించారు.స్పీకరు విషయంలో వారు వ్యవహరించిన తీరు తెలిపారు. వారి పట్ల ఉపేక్షతగదని తాను ముందు నుంచి చెబుతున్నానని సిఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వాస్తవాలను చంద్రబాబు ఆదేశాలతో ఆయన బృందం చేసే దౌర్జన్యాలను ప్రజలకు చెప్పాలన్నారు.కేమేరాల్లో నిజాలుంటాయి. వాటిని ప్రజల ముందు ఉంచుదామన్నారు.హోం మంత్రి తానేటి వనిత, మంత్రి పినిపె విశ్వరూప్,ఎంఎల్‌ఏలు ఎలిజా తదితరులు సిఎం జగన్‌ను కలిసారు.

## వివేకా హత్య కేసులో
# ఎందుకంత జాప్యం

## కేసు వివరాలను షీల్డ్ కవర్‌లో అందజేయండి
### సిబిఐకి సుప్రీంకోర్టు ఆదేశం
### విచారణాధికారిని మార్పు చేయాలని యోచిస్తున్నారా
### సిబిఐ డైరెక్టర్‌ను ప్రశ్నించిన అత్యున్నత న్యాయస్థానం
### తెలంగాణ హైకోర్టులో భాస్కర్‌రెడ్డి పిటిషన్

**కడప క్రైం, మార్చి 20, ప్రభాతవార్త:** వివేకా హత్య జరిగి 4 సంవత్సరాలు పూర్తయినా ఈ కేసులో ఎందుకు దర్యాప్తు ఆలస్యం అవుతోందని సుప్రీంకోర్టు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఈ కేసులో మరేదైనా కోణంఉందా.. లేక విచారణాధికారి ఆలస్యం చేస్తున్నాడా? ఇప్పటి వరకు జరిగిన విచారణకు సంబంధించి దర్యాప్తు నివేదికను షీల్డ్ కవరులో వెంటనే కోర్టుకు అందజేయాలని అత్యున్నత న్యాయస్థానం సిబిఐని ఆదేశించింది. అంతేకాకుండా ఈ కేసులో ఇప్పటి వరకు ఉన్న దర్యాప్తు అధికారిని మార్చాలని సిబిఐ యోచిస్తోందా అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సిబిఐ డైరెక్టర్ వెంటనే కోర్టుకు తెలపాలని ఈ సందర్భంగా కోర్టు సిబిఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదేశించింది. సోమవారం సుప్రీంకోర్టు ఈ కేసులో విచారణపై అసహనం వ్యక్తం చేస్తూ కేసు త్వరితగతిన పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించింది. అందుకు ప్రధాన కారణం ఈ కేసులో మొదటి నుంచి కుట్రదారులుగా, అనుమానితులుగా ఉన్న కడప ఎంపీ, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలు విచారణ వేగవంతం అయినట్లు కనిపిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో విచారణ జరగలేదని అంతేకాకుండా కేసు దర్యాప్తును ఎందుకు ముందుకు సాగడం లేదన్న ప్రశ్నలతో ధర్మాసనం ఓ వైపు అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇందుకు ప్రధాన కారణం ఈ కేసులో అనుమానితుగా ఉన్న కడప ఎంపీ అవినాష్ సిబిఐ విచారణ పేరుతో తన కుటుంబాన్ని వేధిస్తోందని అంతే కాకుండా విచారణాధికారి ఎస్పీ రాంసింగ్ విచారణ సమయంలో హైదరాబాదులోని కోఠీ సిబిఐ కార్యాలయంలో తన వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా నమోదు చేయలేదని ఆ సమయంలో విచారణాధికారి రికార్డింగ్‌కు సంబంధించిన కంప్యూటర్ మౌస్ తీసుకొని మధ్య మధ్యలో రికార్డింగ్‌ను మార్పులు, చేర్పులు చేస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. అంతేకాకుండా మృతుడు వివేకా కుటుంబంలో అంతర్గత కలహాలుండడంతో పాటు ఆయన 2వ వివాహం చేసుకోవడంతో ఆయన కుమార్తె సునీతారెడ్డి, అల్లుడు రాజశేఖర్‌రెడ్డిలు ఈ హత్యలో ప్రమేయం ఉందంటూ ఆయన తన పిటీషన్‌లో పేర్కొన్నాడు. అయితే సునీతారెడ్డి ఈ కేసులో తాను కూడా ఇంప్లీడ్ అయ్యి ఒక పిటీషన్ ఆమె దాఖలు చేసింది. ఈ కేసును తప్పు దారి పట్టించేందుకు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఎంపీ అవినాష్‌రెడ్డి కోర్టు ఎక్కి అడ్డదారులు తొక్కుతున్నారని విచారణను పక్కదారి పట్టిస్తున్నాడని ఆమె తన పిటీషన్‌లోపేర్కొంది. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన తెలంగడాణ హైకోర్టు గత శుక్రవారం 17వ తేదీ అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్ కొట్టి వేస్తూ విచారణ సమయంలో కేవలం 2 అంశాలను మాత్రమే ఆయనకు అనుకూలంగా తీర్పునిచ్చింది. సిబిఐ అధికారుల విచారణలో ఆడియో, వీడియో రికార్డులు అవినాష్ న్యాయవాది విచారణ సమయంలో అవినాష్‌రెడ్డి న్యాయవాదికి కనిపించేలా చూడాలని సిబిఐని ఆదేశించింది. ఈ తరుణంలో ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిని కూడా విచారణకు రావాలంటూ పలుమార్లు సిబిఐ నోటీసులు జారీ చేసింది. అయితే గతంలో పులివెందులలో భాస్కర్‌రెడ్డి ఆర్ అండ్ బీ అతిథి గృహంలో పలుమార్లు విచారణకు హాజరైనప్పటికీ తాజాగా ప్రస్తుతం సిబిఐఇచ్చిన నోటీసులకు ఆయన స్పందించలేదు. ఒక దశలో విచారణ కొరకు కడప కేంద్ర కారాగారం అతిథి గృహం వద్దకు వెళ్లగా అక్కడ సిబిఐ అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆయన వెనుదిరిగారు. తాజాగా ఈ కేసులో అనుమానితునిగా ఉన్న ఎంపీ అవినాష్ తండ్రి భాస్కర్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో సోమవారం దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని తీసివేయాలంటూ ఒక పిటీషన్ దాఖలు చేశారు. దస్తగిరి ఈ కేసులో ప్రధాననిందితుడని అయితే అతను బెయిల్‌పై అప్రూవర్‌గా మారాడని తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తూ ఈ కేసులో తమను ఇబ్బంది పెడుతున్నాడని ఎలాంటి ప్రమేయం లేని తమ పాత్ర ఉందని సిబిఐకి వాంగ్మూలం ఇచ్చాడని దస్తగిరి బెయిల్ రద్దు చేస్తూ సునీత ఈ పిటీషన్‌లో తాను కూడా ఇంప్లీడ్ అవుతున్నట్లు పిటీషన్ దాఖలు చేసింది.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా భేటీ దృశ్యం

## భారత్-జపాన్ ద్వైపాక్షికబంధం
# మరింత శక్తిమంతం

### ప్రధాని మోడీతో జపాన్‌ప్రధాని కిషిడా భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** భారత్ జపాన్‌లమధ్య రక్షణరంగం, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు హైటెక్నాలజీ రంగాల్లో పరస్పరసహకారం మరింత పెంపొందించుకోవాలని ఇరుదేశాలప్రధానమంత్రులు నిర్ణయించారు. జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా ఒకరోజుపర్యటననిమిత్తం భారత్‌కు వచ్చిన సందర్భంగా ప్రధానిమోడీతో భేటీ అయ్యారు. ఇరు దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడాలని ఆకాక్షించారు. జి20 అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ సదస్సును విజయంతంగా నిర్వహించుకునేదిశగా ప్రణాళికలతోపాటు జి7 దేశాలకు జపాన్ అధ్యక్షత వహిస్తుంది. ఈ సందర్భంగానే రెండుదేశాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న కీలక సమస్యలపైనా చర్చలుజరిపారు. ముందు ప్రతినిధిబృందం స్థాయిలో జరిగిన చర్చలుఫలవంతం అయ్యాయని రెండుదేశాలుప్రకటించాయి. భారత్‌జపాన్ భాగస్వామ్యం శాంతియుతంగా స్థిరంగా కొనసాగాలని కొవిడ్ అనంతర ప్రపంచానికి రెండుదేశాలు కీలకం కావాలని ఆకాంక్షను వ్యక్తంచేసినట్లు విదేశాంగ శాఖప్రతినిది అరిందమ్ బాగ్చి వెల్లడించారు. తన పర్యటన రెండుదేశాలమధ్య వ్యూహాత్మక, ప్రత్యేక ప్రపంచ స్థాయి భాగస్వామ్యానికి దోహదంచేస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జపాన్ జి7దేశాల అధ్యక్షతస్థానంలో ఉంది. అలాగేభారత్ జి20 దేశాలకు అధ్యక్షస్థానంలో కొనసాగుతున్నది. ఈసందర్భంలోనే జపాన్; భారత్‌లు అంతర్జాతీయంగా ప్రపంచదేశాలతో ఏవిధంగా స్పందించాలన్న అంశంపైనే ఇద్దరిమధ్య కీలక చర్చలు కూడా చోటుచేసుకున్నాయి. దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా మిలిటరీ విన్యాసాలను వేగంతంచేయడం, దూకుడు ప్రదర్శిస్తున్న తరుణంలో రెండుదేశాల మధ్య సంబంధాలు ఇపుడు కీలకం అయ్యాయి. గత ఏడాది మార్చిలో భారత్ పర్యటన సందర్భంగా కిషిడా భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 3.20 లక్షలకోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లుప్రకటించారు.

# టీచర్లే కీలకం

≫ వారు ధన్యవాదాలు తెలిపారు.విజయం సాధించినవారికి సిఎం జగన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నారు. నాడు,నేడు మొదటి విడుతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు.మనం చేసే ప్రతిపని ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు, ప్రజలకు తెలిసే విధంగా ఎంఎల్‌సీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పోరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగివున్నాయన్నారు. పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు. నాడు,నేడు రెండోదశఖర్చు అంచనా రూ.11,267 కోట్లు అని తెలిపారు నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివాలయంలో 12వేల మంది ఇంజినీర్లు,సిబ్బందికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు,స్కూల్‌ల్లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.మనబడినాడు-నేడు యథావిధిగా కొనసాగిస్తున్నామన్నారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 324154
2nd Prize Rs.7000/- 71930
3rd Prize Rs.3500/-
00040 02518 13751 27158 56232
72983 73885 81076 81964 99080
4th Prize Rs.200/-
0356 1511 1801 2160 2362 2499 7914
8022 8454 9028
5th Prize Rs.100/-
0896 2361 2457 3354 3856 3971 4754
6470 6993 7127
6th Prize Rs.50/-
0106 1002 2614 4709 6468 8225 9232
0172 1269 2714 4766 6469 8236 9267
0211 1285 2847 4866 6507 8249 9349
0417 1292 2869 4876 6566 8276 9465
0553 1311 2914 5000 6668 8300 9561
0663 1332 3083 5056 6749 8357 9566
0731 1479 3137 5099 6849 8407 9620
0737 1537 3480 5526 6862 8576 9788
0787 1589 3999 5567 7134 8604 9830
0793 1658 4107 5763 7376 8774 9980
0824 1686 4189 5770 7458 8781
0834 1913 4312 5801 7589 9045
0865 2398 4421 5856 7603 9048
0877 2414 4543 6070 7776 9076
1000 2464 4604 6406 8096 9225

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 275483
2nd Prize Rs.7000/- 95296
3rd Prize Rs.3500/-
22144 29711 38365 49614 50298
52030 69386 73813 78743 82786
4th Prize Rs.200/-
0268 1569 2253 2265 3469 4036 6507
7530 8781 9034
5th Prize Rs.100/-
0207 0706 1562 1595 2149 2566 3569
3979 7348 7504
6th Prize Rs.50/-
0049 1876 3609 4906 6212 7661 9109
0093 2210 3611 4952 6326 7791 9189
0487 2242 3641 5112 6360 7826 9265
0509 2249 3703 5119 6437 7864 9374
0670 2281 3743 5171 6575 8107 9396
0829 2401 4089 5213 6722 8116 9415
1032 2592 4214 5288 6809 8179 9522
1193 2746 4216 5324 6840 8280 9578
1230 2752 4396 5568 6903 8284 9602
1319 2969 4461 5667 6954 8444 9940
1361 3106 4651 5787 7123 8464
1394 3225 4676 5831 7184 8734
1567 3381 4681 5965 7216 8772
1837 3399 4746 6041 7407 8885
1855 3582 4867 6172 7487 8913

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:20/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 728269
2nd Prize Rs.7000/- 46083
3rd Prize Rs.3500/-
00407 01986 02419 12970 27166
29723 30582 32600 90880 99035
4th Prize Rs.200/-
0973 3134 3606 3824 4288 7220 9073
9352 9430 9557
5th Prize Rs.100/-
1602 1827 2115 2204 3648 4302 5912
6155 8181 9560
6th Prize Rs.50/-
0215 2099 3077 4594 5819 7112 8443
0313 2129 3427 4732 6008 7184 8727
0416 2133 3473 4740 6057 7483 8752
0447 2542 3603 4770 6078 7503 9001
0628 2709 3645 4816 6118 7515 9065
0885 2779 3698 5169 6135 7523 9164
0920 2825 3700 5252 6196 7556 9177
0925 2864 3708 5272 6257 7634 9359
1159 2880 3730 5348 6260 7652 9836
1264 2933 3757 5465 6366 7772 9987
1310 2981 3821 5543 6379 7780
1642 3004 3937 5580 6450 7798
1916 3021 4395 5587 6812 8134
1963 3035 4514 5645 6994 8145
2062 3060 4554 5687 7085 8271

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 853697
2nd Prize Rs.7000/- 25826
3rd Prize Rs.3500/-
00695 05025 07811 14342 20288
41852 49787 51486 77497 91427
4th Prize Rs.200/-
2987 3828 4825 6516 6886 6983 7254
7582 7862 9440
5th Prize Rs.100/-
0631 0772 0916 3323 4372 5878 6017
7779 8739 9774
6th Prize Rs.50/-
0053 1549 3208 4667 6398 7767 9308
0066 1776 3336 4837 6541 7803 9490
0073 1779 3367 4889 6606 7843 9515
0085 1948 3441 4898 6819 7846 9549
0137 2122 3486 4995 6912 7906 9587
0316 2250 3493 5234 7029 7927 9633
0396 2421 3560 5265 7037 8423 9650
0406 2495 3687 5535 7067 8481 9731
0546 2712 3893 5589 7084 8558 9819
0645 2826 3908 5672 7086 8785 9845
1052 2837 3948 5966 7138 8812
1259 2891 3993 6027 7435 8925
1383 3059 4013 6119 7519 8943
1493 3106 4329 6141 7702 8951
1497 3207 4345 6209 7707 9301

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:20/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 446341
2nd Prize Rs.7000/- 33020
3rd Prize Rs.3500/-
13510 16514 26141 31042 49290
52037 61516 62119 65803 68849
4th Prize Rs.200/-
0321 1582 3536 3812 4056 5252 7166
7300 7706 8876
5th Prize Rs.100/-
0351 0839 1484 2279 2922 3586 4756
5193 6836 9814
6th Prize Rs.50/-
0284 1674 3011 4459 5712 7194 8612
0335 1746 3070 4517 5884 7267 8763
0356 1945 3092 4523 6175 7389 8766
0398 2231 3268 4555 6255 7494 8952
0439 2358 3408 4730 6259 7518 9232
0543 2365 3486 4734 6292 7556 9251
0576 2427 3710 4812 6519 7792 9363
0594 2496 3715 4996 6682 8135 9612
0611 2714 3749 5084 6715 8223 9673
0990 2722 3795 5125 6720 8300 9995
1031 2770 3916 5280 6950 8378
1170 2958 3988 5325 7033 8380
1394 2967 4000 5347 7069 8383
1418 2980 4187 5583 7117 8393
1429 2988 4201 5588 7141 8563

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 563126
2nd Prize Rs.7000/- 66293
3rd Prize Rs.3500/-
08655 18103 21858 28027 34676
45582 59546 67696 69029 96568
4th Prize Rs.200/-
3223 3825 4220 4429 6361 6769 7155
7216 7357 8539
5th Prize Rs.100/-
0117 2240 3038 3236 4776 6679 6707
7783 9157 9710
6th Prize Rs.50/-
0101 1668 3074 4415 5431 6746 8786
0476 1887 3224 4470 5469 6755 8822
0545 1919 3310 4672 5578 6779 8882
0648 1960 3338 4871 5664 6806 9083
0836 1990 3425 4884 5689 6922 9107
0881 1999 3483 4902 5844 7028 9522
0994 2046 3539 4971 5847 7048 9539
1038 2235 3563 4987 5951 7186 9594
1104 2351 3712 5097 5958 7332 9681
1178 2529 3750 5132 6029 7334 9698
1292 2663 3848 5228 6319 7623
1401 2675 4188 5255 6338 7652
1501 2733 4249 5335 6505 8126
1571 2820 4354 5381 6546 8279
1595 2953 4398 5383 6637 8298

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:20/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 193874
2nd Prize Rs.7000/- 94828
3rd Prize Rs.3500/-
05898 10880 49931 55614 58121
69432 71187 79649 88205 94284
4th Prize Rs.200/-
0051 1935 2215 2331 2717 4066 4884
6173 9421 9831
5th Prize Rs.100/-
0544 1474 1825 3109 3409 3535 5791
6394 9442 9712
6th Prize Rs.50/-
0298 1665 3720 5036 6399 8023 8789
0314 2052 3755 5140 6402 8051 8820
0328 2204 3763 5225 6449 8054 8995
0410 2317 3788 5237 6751 8101 9126
0495 2397 3828 5319 6967 8158 9257
0608 2516 3842 5459 6980 8186 9429
0637 2723 3970 5479 6993 8259 9447
0684 2858 4150 5800 7056 8306 9491
0860 2938 4214 5854 7301 8328 9824
0909 3054 4322 5911 7705 8403 9894
1139 3160 4730 6018 7789 8459
1405 3230 4826 6118 7873 8504
1436 3233 4908 6253 7993 8668
1437 3337 4998 6275 8005 8677
1494 3663 5019 6375 8010 8715

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 395257
2nd Prize Rs.7000/- 94334
3rd Prize Rs.3500/-
07012 13662 24824 25191 32747
42475 50106 71962 88383 99301
4th Prize Rs.200/-
1230 2528 3672 3792 5043 7914 8866
9003 9310 9507
5th Prize Rs.100/-
2757 3693 5415 6530 6821 8527 8591
8727 9280 9758
6th Prize Rs.50/-
0117 1495 2789 3435 5004 6466 8759
0172 1642 2800 3574 5009 6482 8940
0350 1671 2822 3734 5148 6589 9251
0392 1871 2923 3758 5227 6616 9286
0515 1967 2984 3781 5399 6951 9549
0522 2120 3081 4000 5451 7050 9689
0546 2248 3092 4231 5493 7179 9818
0554 2283 3112 4256 5588 7186 9939
0621 2286 3211 4344 5619 7377 9990
0868 2323 3222 4382 6108 7700 9995
0970 2659 3232 4388 6125 8240
1063 2673 3272 4421 6126 8391
1224 2684 3288 4670 6419 8406
1270 2735 3333 4735 6423 8423
1334 2751 3407 4915 6462 8684

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:20/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 524639
2nd Prize Rs.7000/- 85926
3rd Prize Rs.3500/-
00466 08549 24631 28844 31046
32945 40630 56991 95415 97807
4th Prize Rs.200/-
0897 1087 2659 3140 3890 4491 5154
6360 8288 8483
5th Prize Rs.100/-
1115 1954 2640 2997 3636 5665 6642
6943 8257 8736
6th Prize Rs.50/-
0000 1767 2957 3891 5573 6741 8588
0174 1972 2959 4085 5625 6893 8654
0456 1975 3012 4187 5764 7179 8684
0519 2009 3223 4310 6128 7236 8727
0647 2026 3248 4336 6142 7251 8879
0719 2115 3400 4403 6151 7355 8885
0959 2170 3468 4443 6195 7379 8947
0992 2178 3511 4622 6237 7443 8962
1123 2249 3541 4676 6262 7621 9499
1598 2376 3567 4684 6378 7702 9586
1676 2668 3596 4959 6387 7717
1678 2710 3602 5020 6561 7942
1680 2731 3674 5084 6591 7965
1699 2785 3720 5279 6667 8123
1725 2786 3787 5508 6679 8208

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 247641
2nd Prize Rs.7000/- 67584
3rd Prize Rs.3500/-
07738 11074 21639 23192 28948
34169 56754 73254 73868 90795
4th Prize Rs.200/-
0694 2426 3909 5544 5650 5727 7153
8416 9226 9870
5th Prize Rs.100/-
0191 0865 4335 4624 5192 6850 7267
7308 7520 8210
6th Prize Rs.50/-
0037 1081 3095 4632 6367 7892 9397
0180 1224 3175 4674 6575 8067 9450
0259 1282 3395 4890 6769 8109 9504
0287 1369 3475 4988 7053 8166 9640
0300 1632 3527 5022 7100 8221 9669
0369 1730 3619 5035 7118 8259 9689
0372 2093 3659 5077 7148 8302 9740
0410 2119 3853 5359 7301 8614 9768
0417 2431 3908 5479 7318 8883 9804
0606 2515 4152 5730 7371 9061 9960
0641 2816 4161 5827 7404 9062
0738 2912 4183 5857 7594 9077
0739 2924 4398 6067 7861 9270
0745 2955 4408 6247 7866 9313
0986 3012 4617 6273 7890 9381

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:20/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 965982
2nd Prize Rs.7000/- 36427
3rd Prize Rs.3500/-
15790 18563 29576 39786 42785
47602 51274 77443 84139 97423
4th Prize Rs.200/-
0003 0333 1236 2476 3446 5176 6842
7104 7218 8910
5th Prize Rs.100/-
0754 1151 4151 4691 5019 5170 6467
6825 7452 8785
6th Prize Rs.50/-
0001 1415 3011 4710 5684 7854 9104
0018 1447 3117 4795 5747 8216 9135
0071 1463 3274 4796 5969 8269 9199
0097 1514 3275 4807 5985 8338 9278
0105 1735 3294 4826 5988 8505 9373
0124 1786 3367 4835 6039 8518 9388
0207 1866 3377 4892 6049 8548 9487
0567 1887 3585 5236 6086 8603 9593
0579 1929 3744 5319 6562 8658 9807
0661 2012 3808 5447 6971 8697 9811
0827 2176 3809 5475 7020 8709
0926 2192 3930 5545 7281 8846
1146 2194 4052 5594 7342 9006
1240 2401 4345 5629 7729 9077
1414 2526 4479 5634 7782 9098

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 742468
2nd Prize Rs.7000/- 95342
3rd Prize Rs.3500/-
14738 16560 26365 29667 38567
64539 74831 83499 87614 95094
4th Prize Rs.200/-
0261 0655 1723 2204 2955 3781 3862
5176 5499 9406
5th Prize Rs.100/-
4507 5830 6798 7325 7741 8204 9548
9658 9685 9872
6th Prize Rs.50/-
0089 1372 3032 4554 6306 7355 8841
0109 1487 3182 4585 6546 7553 8989
0154 1785 3198 4890 6548 7598 9006
0184 2078 3359 5215 6549 7745 9089
0203 2105 3580 5235 6561 7874 9280
0217 2191 3767 5301 6601 7996 9337
0337 2312 3814 5354 6860 8005 9382
0445 2318 3817 5450 6994 8031 9489
0538 2435 3931 5559 7052 8104 9906
0714 2488 4072 5680 7125 8181 9967
1058 2593 4122 5681 7128 8418
1112 2736 4227 5683 7179 8630
1220 2743 4315 5930 7256 8654
1231 2925 4485 6115 7304 8794
1362 3028 4516 6262 7311 8815

## అసెంబ్లీ చరిత్రలో మార్చి20
# ఒక చీకటి రోజు: మంత్రి వేణుగోపాల్



**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ చరిత్రలో ఈ మార్చి20 ఒక చీకటి రోజు (బ్లాక్‌డే) అని సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. ఏడు రోజులుగా అసెంబ్లీలో టిడిపి శాసనసభ్యుడు డోలా వీరాంజనేయస్వామి స్పీకర్‌ను పదెపదే దుర్భాషలాడుతున్నారన్నారు, ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఏకంగా ఈ రోజు స్పీకర్‌పై దాడికి దిగారన్నారు.ఈ రోజు చరిత్రలో దురదృష్టకరమైన దినమన్నారు.ప్రతిపక్షనాయకుడు ఎక్కడో కూర్చొని దశ,దిశ చేస్తుంటాడన్నారు. సభకు రాదని మండిపడ్డారు, అసెంబ్లీ సమావేశాల్లో సభ్యసమాజం తలదించుకునేలా టిడిపి సభ్యులు వ్యవహరిస్తున్నారన్నారు, టిడిపి సభ్యుల చర్చ లేవనెత్తడం,వాకౌట్ చేయడం ఇదే వారి పని అన్నారు.ఏడు రోజులుగా స్పీకర్‌ను దుర్భాషలాడు తున్నారన్నారు.ఈ రోజు స్పీకర్‌పై దాడికి దిగారు. వెల్‌లోకి వెళ్లడమే నేరం, పైగా ప్లకార్డులతో నిరసరన తెలిపారు. హద్దులు దాటి సభాపతిపై దాడిచేసారన్నారు.భర్తను కొట్టినమ్మ భావురుమన్నట్లుంది టిడిపి తీరన్నారు. మాపై వారేదాడిచేసి, నింద మాపై వేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో చర్చ జరుగకూడదనే పథకం ప్రకారం ఈ రోజు గొడవ చేసార అని మంత్రి తెలిపారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘోరంగా విఫలమవుతుందన్నారు.

# నేటి నుంచి ఉద్యోగులు 'వర్క్ టు రూల్'

≫ అంటున్న ప్రభుత్వం ఉద్యోగుల పరిస్థితి చూస్తుంటే మా డబ్బులు మాకు ఇవ్వండి, మా బకాయిలు మాకు చెల్లించండి. మా జీతాలు, మా పెన్షన్లు మాకు ఒకటో తేదీన ఇవ్వండి మహాప్రభో అని వేడుకుంటూ ఇన్నాళ్లు వేచి చూసి తప్పని పరిస్థితుల్లో ఉద్యమానికి సిద్ధపడ్డాయని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక,ఆర్థికేతర సమస్యలతో పాటుగా ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చిన సిపియస్‌ను తక్షణమే రద్దు చేయాలని ఇప్పటికైనా 21 సంవత్సరాలు పూర్తయినా సరే నేటికి క్రమబద్ధీకరణ కాకుండా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని ,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని ,ఎంప్లాయిస్ హెల్త్‌కార్డులు (ఇహెచ్‌ఎస్) పూర్తిగా వినియోగంలోకి తేవాలని కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని బొప్పరాజు డిమాండ్ చేశారు.

# ఆత్మకూరు సిఐ గుండెపోటుతో మృతి



**ఆత్మకూరు,మార్చి20, ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో అంకిత భావంతో పనిచేసి పలువులు మన్ననలను పొందిన ఆత్మకూరు సిఐ మల్లిక నాగేశ్వరరావు (49) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు.ఆత్మకూరులోని తనింటిలో వుండగా ఒక్కసారిగా చాతిలో నొప్పిరావడంతో కుప్పకూలిపోయారు. ఆయనను ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు.చికిత్స చేస్తుండగ తుదిశ్వాసవిడిచారు. బాపట్లజిల్లా చీరాల పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన నాగేశ్వరరావు 1996లో పోలీస్‌శాఖలోచేరి అంచెలంచెలుగ ఎదిగి శబాస్ పోలీస్ అనిపించుకున్నారు.మంగళగిరిలోని సిఐడి విభాగంలో పనిచేస్తున్న నాగేశ్వరరావు గతేడాది అక్టోబర్‌లో ఆత్మకూరు సిఐగా భాధ్యతలు స్వీకరించారు. ఈ ఆరునెలల కాలంలో సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనదైనశైలిలో పనిచేశారు. సమర్ధవంతమైన అధికారిగా పేరుతెచ్చుకున్నారు.

నాగేశ్వరావును గొండెపోటురూపంలో మృత్యువు కబళించడంతో పోలీస్‌శాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సిఐ నాగాశ్వరరావు మృతి తెలుసుకొని వెంటనే జిల్లా ఎస్.పి విజయారావు,ఎ.ఎస్.పి హిమవతి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది నాగేశ్వరరావు మృతదేహానిక ఘననివాళులర్పించారు.

## వారం - వర్జ్యం

**21-3-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
అమావాస్య రా.11-22; పూర్వాభాద్ర సా.05-51
వర్జ్యం తె.03-01 ల 04-32
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**వృషభం:** విద్యార్థులకు విజయం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు తీర్పు సానుకూలం.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. సహనంతో వ్యవహరించండి.

**తుల:** ధన లాభం. క్రయ-విక్రయాలు బాగుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు లాభదాయకంగా ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండడం శ్రేయస్కరం. ధన ప్రాప్తి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 6వ రోజు కొనసాగిన శాసనమండలి సమావేశాలు

## జిఓ నంబర్ 1 రద్దుపై చర్చకు ప్రతిపక్ష సభ్యుల ఆందోళన
## నిరసన తెలుపుతూ వాకౌట్
## కొనసాగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమం

**సచివాలయం, మార్చి20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి 42వ సమావేశలలో ఆరో రోజైన సోమవారం ఉదయం 10 గంటలకు ఛైర్మన్ మోషేన్ రాజు అధ్యక్షతన సభ ప్రారంభం కాగానే జీవో ఎంఎస్ నెంబర్ ఒకటి రద్దు విషయంపై సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించి ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని కొనసాగించగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ వాకౌట్ చేశారు. మొదటగా రాష్ట్రంలో అల్పసంఖ్యాక నిరుద్యోగ యువత కోసం అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా సమాధానం ఇచ్చారు. అనంతరం పోలవం ప్రాజెక్టు గురించి సభ్యులు ప్రశ్న అడగ్గా మంత్రి అంబటి రాంబాబు సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు వ్యయ వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర సమాధానం ఇచ్చారు. తరువారం రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు వ్యవస్థ అమలులో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా అయినచో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలపై అడిగిన ప్రశ్నకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరాలు ఇప్పటివరకు సంక్షేమంపై ఖర్చు చేసిన మొత్తం వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున సమాధానం ఇచ్చారు. 2019 నుంచి ఇప్పటివరకు 14219 మంది ఉపాధ్యాయులు వివిధ డిఎస్సిల ద్వారా ఎంపిక కాబడిన వారికి నియామకం జరిగిందని 507 బ్యాక్ లాగ్ పోస్టుల పరిమితి నియామకం కోసం 2022లో నోటిఫికేషన్ జారీ చేయగా దాన్ని గౌరవ హైకోర్టు నిలిపివేసిందని సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమాధానమిచ్చారు.

చివరగా సూక్ష్మ, నీటి పారుదల పథకం లక్ష్యాల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా నీటి ఆదా అత్యధిక స్థాయి ఎరువులు వినియోగ సామర్థ్యాన్ని సాధించడం ద్వారా ఎరువులు, శ్రమ ఆరా పంట ఉత్పాదకత ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం వ్యవసాయ రంగంలో ఇంధనం సాంస్కృతిక పద్ధతుల్లో ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం వ్యాధులు, చీడపీడల సమస్యలు తగ్గించడం వంటికి సూక్ష్మ నీటి పారుదల లక్ష్యాలుగా మంత్రి సమాధానం ఇచ్చారు.

# వైఎస్సార్సీని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

## టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, మార్చి 20, ప్రభాతవార్త :** తెదేపా ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామిపై సోమవారం అసెంబ్లీ సాక్షిగా జరిగిన దాడి ఘటనపై వైసీపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రజల్లోకి వెళ్ళాలని,వైసీపీని వదిలే ప్రసక్తే లేదని నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.ఈనెల 25వ తేది నుండి రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పర్యటనలు చేపట్టనున్నారు.జీవో నంబర్ 1జారీ చేసిన ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. అసెంబ్లీలో జరిగిన ఘటన చూస్తుంటే కోపం వసుందన్నారు. జీవో నంబర్ 1ను రద్దుచేయమని అడగడం తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆగస్టు సంక్షోభంలోనూ.. తెలంగాణ ఉద్యమం సందర్భంలోనూ సభలో ఎమ్మెల్యేలను కొట్టలేదని గుర్తుచేశారు. ఇలాంటి పరిణామాలు ఎప్పుడూ జరగలేదన్న ఆయన ఇవాళ ఏపి అసెంబ్లీలో జరిగిన ఘటన చరిత్రలో చీకటి రోజని వ్యాఖ్యానించారు. పెద్దమనిషి బుచ్చయ్య చౌదరి మీదకు వస్తారా?... అని మండిపడ్డారు. స్వామి మీద చేయి వేయకుండా చూసుకోలేకపోయాననే బాధ తనకెప్పుడు ఉంటుందన్నారు వైసీపీని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎవ్వరూ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలి...ప్రతిపక్ష సభ్యులపై దాడులు చేయాలనే ఆలోచన తనకెప్పుడూ రాలేదన్నారు. బాబాయ్ గొడ్డలిపోటు, కోడికత్తి డ్రామా తరహాలోనే ఇప్పుడు సభలో వైసీపీ వ్యవహారం ఉందని ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది చిన్నగాలే. రాబోయేది సునామీ అని హెచ్చరించారు. ఇక్కడ ఎవ్వరూ శాశ్వతం కాదు,కానీ అసెంబ్లీ శాశ్వతమని చంద్రబాబు స్పష్టంచేశారు. రాష్ట్ర విభజన సందర్భంలో మాట్లాడుకునే పరిస్థితి కూడా లేనప్పుడే... ఎమ్మెల్యేలు విజ్ఞతతో వ్యవహరించారని గుర్తుచేశారు. వైసీపీ 150మంది ఉన్నారని... మేం 20మంది ఉంటే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. సభలో మమ్మల్ని చంపేస్తారా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్పీకర్ నిస్సహాయుడా అని విమర్శించారు. నేతల మీద దాడి.. ఆఫీసుల మీద దాడి...ఇదేనా వైసీపీ విధానం అని దుయ్యబట్టారు. 25నుంచి రాష్ట్ర వ్యాప్త పర్యటన... స్వామీ పోరాటం ఊరికే పోదన్న చంద్రబాబు, స్వామిపై విలన్ల మాదిరి వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేశారని మండిపడ్డారు.

స్వామిపై దాడి చేసిన వారిని సభలో అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు. సభలో స్వామిపై దాడిచేసిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని ..ఈనెల 25వ తేది నుండి టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తారని తెలిపారు. జీవో నెంబర్ 1,సభలో ఘటనలను ప్రజలకు వివరిస్తారని చెప్పారు.ఇవే అంశాలపై ఢిల్లీకి వెళ్తామని స్పష్టంచేశారు.



# కుప్పంలో మొదలైన వలసల పర్వం

## చంద్రబాబు సమక్షంలో 60 కుటుంబాలు వైఎస్సార్సీ నుంచి టిడిపిలో చేరిక

**కుప్పం, మార్చి 20 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో అధికార వైకాపా పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. కుప్పం నియోజకవర్గ దళిత, వైకాపా నేత కన్నన్ అధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలోని సుమారు 60 వైకాపా కుటుంబాలు సోమవారం తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారిని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కుప్పంలో వైకాపా నుంచి అధిక సంఖ్యలో నేతలు, కార్యకర్తలు తెదేపాలోకి రావడం హర్షణీయమన్నారు. కుప్పంలో పార్టీ బలోపేతంకు మరింత కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. రానున్నది తెదేపా ప్రభుత్వమేనని కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పం టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం మొదలైందని ఈ సందర్భంగా కుప్పంలో అరవై వైకాపా కుటుంబాలు తెదేపాలో చేరడం శుభపరిణామ మన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు త్రిలోక్, బిఎంకె రవిచంద్ర, వెంకటేష్, కలై, మురుగేష్, సామిడి, ధర్మ, అంబేద్కర్, విజయ్‌కుమార్, మునస్వామి, సురేష్ పాల్గొన్నారు.

# షార్‌లో రాకెట్ అనుసంధాన పనులు వేగవంతం

**శ్రీహరికోట (తడ), మార్చి 20 ప్రభాతవార్త** శ్రీహరికోట ఈ నెల 26న ఉదయం 9 గంటలకు జరగనున్న ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. రాకెట్ అనుసంధానం పనుల్లో శాస్త్రవేత్తలు బిజీ అయ్యారు. ఈ రాకెట్ ద్వారా 36 వన్‌వెబ్ శాటిలైట్లను ప్రయోగిస్తున్నారు. ఇస్రోకు భారీ రాకెట్ ఎల్‌విఎం3 ఇప్పటికే కమర్షియల్ లాభాలను ఆర్జించిపెట్టింది. ప్రస్తుతం జరుగుతున్న రాకెట్ ద్వారా ఒకేసారి 36 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. గతంలో జిఎస్ఎల్‌వి మార్క్ 3గా పిలవబడ్డ ఈ భారీ రాకెట్ భారత భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది. ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చడానికి ఇది ఉపయోగపడుతోంది. మూడు దశల ఈ భారీ రాకెట్ 43.5 మీటర్ల ఎత్తు, 5 మీటర్ల వ్యాసం కలిగిన రాకెట్ పైభాగంలో ఉపగ్రహాలను అమర్చే గది (పేలోడ్ ఫెయిరింగ్) కలిగి ఉంది. ప్రయోగ సమయాన 640 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను విజయవంతంగా మరోసారి మోసుకెళితే భారత్‌కు ఎక్కువ వాణిజ్య లాభాలు సమకూరుతాయని ఇస్రో శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. దీనికితోడు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రయోగాలు కూడా ఈ తరహా రాకెట్ల ద్వారానే చేపట్టనున్నారు. స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్ల అభివృద్ధి, మాడ్యులర్ డిజైన్ మరియు అప్‌గ్రేడ్ చేయడం, రాకెట్ దశల అనుసంధానం వంటి అంశాలపై ఇప్పటికే ఇస్రోకి మంచి అనుభవం వచ్చింది.



అంతరిక్షంలోకి భారీ ఉపకరణాలను ప్రయోగించడానికి అంతరిక్ష పరిశోధన సామర్థ్యాలను పెంచుకోవడానికి ఈ తరహా రాకెట్ ఎంతో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు విశ్వాసంగా ఉన్నారు. ఎల్‌విఎం3 రాకెట్ల ద్వారానే భవిష్యత్‌లో భారతదేశ అంతరిక్ష కార్యక్రమాలు మరింత ఊపందుకుంటాయని వారు ఆశిస్తున్నారు. ఈ నెలలో జరిగే ఈ భారీ రాకెట్ ప్రయోగ విజయం తర్వాత వెంటవెంటనే రాకెట్ల తయారీ, ప్రయోగాలకు శ్రీహరికోట ప్రధాన కేంద్రంగా మారుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు గట్టి ధీమా వ్యక్తం చేస్తున్నారు.




# తెలుగు సంవత్సరాదికి ముస్తాబైన శ్రీకాళహస్తి

## ఊరంతా పండుగ సంబరం

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసం తెలుగుసంవత్సరాదికి ముస్తాబౌతుంది. ఆలయంలోనూ, నాలుగుమాడావీధుల్లోనూ దేవస్థానం ముస్తాబులు ప్రారంభించారు. సోమవారం ఉదయం నుంచి దేవస్థానం నాలుగు మాడావీధుల్లో తెలుగు సంవత్సరాది సంబరాలకు సిద్ధం చేస్తున్నారు. నాలుగు మాడావీదుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో నిత్య కళ్యాణం పచ్చతోరణం అన్నట్లు తీర్చిదిద్దుతున్నారు.ఇక ఆలయంలో ప్రత్యేకలైటింగ్‌ను ఏర్పాటు చేయగా బిక్షాల గాలిగోపురానికి విద్యుత్ దీపాల అలంకరణతో కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేశారు.గతంలో ఆలయం ఆంగ్ల సంవత్సరాదికి భారీ ఎత్తున ముస్తాబు చేసే వారు.అయితే దేవాదాయశాఖ గత కొన్ని సంవత్సరాలుగా మన పండగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించటంతో తెలుగు సంవత్సరాది ఉగాదికి ప్రత్యేక చోటు చేసుకుంది.దాంతో నాలుగు గోపురాల వద్ద ఇట్టే ఆకట్టుకునేటట్లు పూల ముస్తాబులు చేస్తున్నారు. దక్షిణ గోపురం నుంచి కంచుగడప వరకు పూల ముస్తాబులు అలాగే విజయస్థంభం, ధ్వజస్థంభంలను చక్కగా బెంగుళూరు పూలతో అలంకరించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని ఉగాది సంబరాలకు ముస్తాబులు చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం తెలుగుసంవత్సరాది దర్శనాలకు సిద్ధం చేస్తున్నారు.ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయంలో వేకువ జాము నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడావీధుల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది అనుభవంతో ఏర్పాట్లు చేస్తున్నారు.ఇక పలు సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలకు సిద్ధమౌతున్నారు.బుధవారం నిర్వహించే ఉగాది సందర్భంగా స్వామి అమ్మవార్లకు స్వామి సన్నిధి ముందు ఉత్సవమూర్తులకు అబిషేకం నిర్వహించబడుతుందని ఇఓ వి కె సాగర్‌బాబు తెలిపారు. సాయంత్రం నాలుగుగంటలకు పంచాంగ పఠనం,శ్రవణం నిర్వహించబడుతుందన్నారు.సాయంత్రం 7గంటలకు కోట మండపం వద్ద మేడసామి మోహన్‌చే కవి సమ్మేళనం,కవి సత్కారం ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాత్రి 8గంటలకు రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవాలకు సింహాసనం వాహనం మరియు చప్పర వాహనాలపై నాలుగుమాడావీధుల్లో గ్రామోత్సవం నిర్వహించబడుతుందన్నారు.

# నిర్భంధాలతో ఉద్యమాలను ఆపలేరు

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు



**రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త:** 20న విజయవాడలో తలపెట్టిన అంగన్వాడీల మహాదర్నాను విజయ వంతం కాకుండా గృహనిర్భంధాలు, అక్రమ అరెస్టులు చేసారని, నిర్భందాలతో ఉద్యమాలను ఆపలేరని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిఐటియు జిల్లా నాయకులు పుట్టా రామరాజు ప్రకటనలో ఖండించారు. అంగన్వాడీల వేతనాలు, గ్రాడ్యువిటీ పెంచుతామని సి.యం జగన్ హామీ ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న వారిని అడుగడుగునా పోలీసులతో అణచివేయడాన్ని తప్పుపట్టారు. జగన్ ప్రభుత్వానికి రానున్న కాలంలో గుణపాఠం తప్పదన్నారు. అసెంబ్లీలో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ప్రస్తావించి హామీలను సియం నిలబెట్టుకోవాలని రామారావు, రామరాజు అన్నారు.

# అంగన్‌వాడీల ఆందోళనను అడ్డుకున్న పోలీసులు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** జీవో నంబర్1ను రద్దుచేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ టీడీపీ ,వామపక్షపార్టీలు సోమవారం ఛలో విజయవాడ పిలుపు నిచ్చాయి.దాంతో ముందుగానే అప్రమత్తమైన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా విజయవాడకు తరలివస్తున్న వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలను అరెస్ట్‌చేసి ఎక్కడిక్కడ అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లుకు తరలించారు.దీంతో వివిధ పోలీసు స్టేషన్‌లో పోలీసుల అదుపులో అంగన్‌వాడీ కార్యకర్తలు బిగ్గరగా నినాదాలు చేస్తూ ఆందోళన చేసారు.సీఎంఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్‌బాబురావు ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయు పిలుపు మేరకు ఆందోళనకు వస్తున్న మహిళలను దౌర్జన్యంగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. పెత్తందారులపై యుద్ధమంటూ పేద మహిళ అంగన్‌వాడీలపై ప్రభుత్వం యుద్ధం చేస్తోందన్నారు.ముందస్తు అనుమతి కోరినా,ధర్నాకు అనుమతి ఇవ్వకుండా వచ్చిన వారిని వచ్చినట్లు విచక్షణారహితంఆ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.అంగన్‌వాడీలు న్యాయమైన కోర్కెటు పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అంగన్‌వాడీల కోర్కెలపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయాలని సీఎం తన చిత్తశుద్దిని రుజువు చేసుకోవాలని బాబురావు అన్నారు.

# అసెంబ్లీలో హద్దుమీరిన వైఎస్సార్సీ రౌడీయిజం

## దళిత ఎమ్మెల్యేపైనే దాడి - అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు - అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి , మార్చి, 20 ప్రభాతవార్త :** వైసిపి శాసనసభ్యులు సాక్షత్తూ శాసనసభలోనే రౌడీయిజం చేసారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. సోమవారం ఎపి శాసనసభలో దళిత శాసనసభ్యుడైన డోలా బాల వీరాంజనేయులుపై రౌడి మూకలలా వైసిపి శాసనసభ్యులు దౌర్జన్యం చేసారని శాసనసభ చరిత్రలోనే ఇది చీకటి రోజు అని గొట్టిపాటి అన్నారు. ఈ రోజు బ్లాక్ డే గా మిగిలిపోతుందన్నారు. శాసనసభలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంటే టిడిపికి చెందిన శాసనసభ్యుడు దళిత ప్రజా ప్రతినిధిపై వైసిపి ఎమ్మెల్యేలు దాడి చేయడం హేయమైన చర్యగా గొట్టిపాటి అభివర్ధించారు. డోలా బాలవీరాంజనేయస్వామి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై దాడికి పాల్పడటం ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది అని అన్నారు. ఈ చర్యలను గమనిస్తే జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని స్పష్టమైయిందన్నారు. సాక్షత్తూ శాసనసభ్యులపై రక్షణ లేకపోతే ఈ రాష్ట్రంలో 5కోట్ల ప్రజలకు రక్షణ వుందా అని ఆయన ప్రశ్నంచారు. ఈ సంఘటనలను గమనిస్తే ఇది సైకో పాలన కాక మరి ఏమిటి అని ఆయన ప్రశ్నంచారు. ఈ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గర పడిందని, ఎన్నికల ఎప్పుడు జరిగినా ప్రజలు తరిమి కొట్టడానికి సిద్ధంగా వున్నారని అన్నారు. సభలో జరిగే దంతా సభాపతికి తెలుసునని అసెంబ్లీలో వున్నా కెమోరాల ఇన్‌పుట్‌ను ఎటువంటి కత్తిరింపులు లేకుండా విడదల చేయాలని గొట్టిపాటి డిమాండ్ చేశారు. సభలో దౌర్జన్యానికి పాల్పడిన ప్రజా ప్రతినిధులు ఎవరు అనేది ప్రజలకు తెలుస్తుందని మేము తప్పుచేసివుంటే ఏలాంటి చర్యలు తీసుకున్నా తాము దానికి సిద్ధంగా వున్నామని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

# ఏప్రిల్ 27న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజలు

## - పరిశీలించిన ఆర్‌డిఓ కమిషనర్

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్నప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల భూమి పూజలను వైష్ణవ ఆగమ సిద్దాంతం ప్రకారం ఏప్రిల్ నెల 27న నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సోమవారం తెలిపారు. సోమవారం ఉదయం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కెయస్ రామారావు, మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్‌లు కలసి ఆలయ పరిసరాలు,ప్రాంగణాన్ని, భూమి పూజలు చేసే ప్రాంతాలను పరిశీలించారు.ఇక్కడ రాజుల కాలంలో నిర్మించిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంను వారి రాణులు దర్శనం చేసుకునేందుకు అనుకూలంగా నిర్మించుకున్నారు.ఈ ఆలయాన్ని పాతికేళ్ళ ముందు వరకు టిటిడి పర్యవేక్షించేది. అయితే స్థానిక శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో టిటిడి అధికారులతో చర్చించిన మీదట ఈ ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అప్పగించారు. అప్పటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రసన్న వరదరాజస్వామి దేవస్థానంకు ప్రత్యేక పాలకమండలిని నియమించుకునే వారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి మొదట స్థానిక అర్చకులు, సీనియర్ల సూచనల మేరకు ఉగాది మరుసటి రోజు ఈ నెల 23న భూమి పూజలకు నిర్ణయించారు.అయితే ఇక్కడి అర్చకులు శ్రీనివాసశర్మ వైష్ణవ ఆలయ నిర్మాణానికి వైష్ణవ ఆగమ శాస్త్రం ప్రకారం ముహూర్తం నిర్ణయించాలని సూచించారు.దాంతో టిటిడి ఆగమ నిపుణులు, పంచాంగం పరిష్కారకర్త, ప్రొఫెసర్ వేదాంతం విష్ణుభట్టాచార్యులును సంప్రదించినట్లు ఛైర్మెన్ వివరించారు. వారు అన్ని విషయాలను పరిశీలించిన మీదట ఏప్రిల్ 27న సుమూహూర్తంగా నిర్ణయించినట్లు తెలిపారు. దాంతో అప్పటి వరకు నిర్మాణానికి బయటి నుంచి వస్తున్న రాతిని స్కిట్ ఆవరణలో దింపి అక్కడ మలచుకకుంటారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.శిల్పి పనులను పూర్తి చేసుకున్న తరువాత భూమి పూజల వెంటనే నిర్మాణం పనులు చేపడతామని వివరించారు. **పునాదులను పరిశీలించిన అధికారులు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి పనులకు సంబంధించిన పునాదుల ఏర్పాటు ఇతర ఏర్పాట్లను పురాతన ఆలయ పునాదులు తొలగింపు పనులను శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు, కమిషనర్ బి.బాలాజి నాయక్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ శ్రీనివాసులు అధికారులకు వివరిస్తూ ఇక్కడ ఆలయ నిర్మాణానికి సంబంధించి రాళ్లను కుప్పం నుంచి తెప్పిస్తున్నట్లు వివరించారు. ఆలయ ఆవరణలో తొలగించిన రాళ్ళలో ఉపయోగపడేవి వాడుకోవటానికి ఇంజనీరింగ్ విభాగానికి సూచించినట్లు ఛైర్మెన్ తెలిపారు.




వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

భూమి పూజలు ఆలస్యం అయ్యాయి కాబట్టి స్కిట్‌ఆవరణలోనే శిల్పి పనులు పూర్తి చేసుకోనుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఓతో పాటు దేవస్థానం ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసరెడ్డి, ఎఇఇ కిషోర్, ఎఇఓ లోకేష్ రెడ్డి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీదురాగతాలు, దౌర్జన్యాలు హద్దులు దాటుతున్నాయి : అచ్చెన్నాయుడు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ దురాగతాలు,దౌర్జన్యాలు హద్దులు దాటుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు ఆరోపించారు.నిరంకుశత్వం,అహంకారం వారిలో పరాకాష్టకు చేరిందన్నారు.దేవాలయం వంటి అసెంబ్లీలో తమ పార్టీ ఎంఎల్ఎలపై అత్యంత నీచమైన స్థితిలో దాడి చేయించారన్నారు.అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండయిన అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ శాసన సభ్యుడు డోలా బాలవీరాంజనేయ స్వామిపై వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు సుధాకర్ బాబు, ఎలీజాలు దాడి చేసారన్నారు.వెల్లంపల్లి మా స్థానాల్లోకి వచ్చి గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై దాడి చేసారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో వైకాంగ్రెస్‌కు తమపై ఉక్రోశం పెరిగిందన్నారు.ఒకరకంగా పిచ్చిపట్టి పరాకాష్టకు చేరిందన్నారు.స్పీకరు సైతం మా ఎమ్మెల్యే పట్టుకున్న ప్లకార్డును తోసేసారన్నారు.ధైర్యం ఉంటే అసెంబ్లీలో జరిగిన ఘటన వీడియో మొత్తాన్ని బయటపెట్టాలన్నారు.మాపై దాడి చేసిన వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమపైనే అసత్యాలు చెప్తున్నారన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు దాడి చేసినట్లు వీడియో ఉంటే ఎలాంటి చర్యలైనా మాపై తీసుకోండన్నారు.కట్‌అండ్‌పేస్ట్ లేకుండా ఎడిట చేయని వీడియో పుటేజ బయట పెట్టాలన్నారు.



అధికార పార్టీకి ఇక భవిష్యత్తు లేదన్నారు.తప్పుడు ప్రచారాలతో కాలక్షేపం చేయడమేనన్నారు. పట్టభద్రుల ఎన్నికలను సైతం హెచ్చరిక కాదని వాదించడం సరికాదన్నారు,.ఆ పార్టీకి జనాదరణలేదన్నారు.టీడీపీ వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తామన్నారు.

# 40లక్షల విలువ చేసే ఎర్రచందనం దుంగలు పట్టివేత.. నలుగురు అరెస్ట్

## - 4 వాహనాలు సీజ్.. నిందితులు ఎపి, తమిళనాడు వాసులు

**కుప్పం, మార్చి 20 ప్రభాతవార్త** శేషాచలం అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్న 40లక్షల విలువ చేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్ట్ చేసినట్లు కుప్పం అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశాలపై పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి సూచనలతో సోమవారం ఉదయం 5గంటల ప్రాంతంలో తాను, ఎస్సై శివకుమార్, సిబ్బంది కుప్పం మండలం నడిమూరు ప్రాంతంకు వెళ్లగా అక్కడ నాలుగు కార్లు ఉన్నాయని వాటిలో ఒకకారునుంచి మరో కారులోకి ఎర్రచందనం దుంగలు మార్చుతున్నారన్నారు. తమను గుర్తించిన నలుగురు వ్యక్తులు పారిపోయేందుకు యత్నించగా వారిని పట్టుకుని కార్లను తనిఖీ చేయగా ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయన్నారు. సుమారు 400కిలోలకు పైబడి ఉన్న 11 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని దీని విలువ 40లక్షల దాకా ఉంటుందన్నారు. పట్టుబడిన ఎర్రచందనం ఎ గ్రేడ్‌కు చెందినదిగా గుర్తించామన్నారు. అన్నమయ్య జిల్లా కూరపర్తికి చెందిన లక్ష్మణాచారి (30), తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంకు చెందిన పవన్‌కుమార్ (33), తమిళనాడు రాష్ట్రం శూలగిరికి చెందిన సయ్యద్ మౌలా (47), కృష్ణగిరి జిల్లా మురుగన్ నగర్‌కు చెందిన కృష్ణన్ (30)లను అరెస్ట్ చేశామన్నారు. అలాగే ఓ ఇన్నోవా, టాటాసుమో, స్కార్పియో, ఇటియోస్ వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండుకు తరలించామన్నారు. కార్యక్రమంలో ఎస్సై శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



వార్త

ఉన్నతమైన వ్యక్తి ప్రసంగాలలో నిరాడంబరంగా ఉన్నప్పటికీ, కార్యాచరణలో దానిని అధిగమిస్తాడు.
-కన్‌ఫూషియస్

# అకాల వర్షాలతో అతలాకుతలం

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా, ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి బయట పడలేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ, గుక్కెడు మంచినీటి కోసం ఎదురు చూస్తూ, ఎండవేడిమిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న ఈ పరిస్థితుల్లో ఒక్కసారి అకాల వర్షాలు అతలాకుతలంచేస్తున్నాయి. పిడుగుల శబ్దాలకు ప్రజలు గడగడలాడిపోతున్నారు. గత మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలులు, పడుతున్న పిడుగులతో ఇప్పటికే అరడజన్ మందికిపైగా మరణించారు. దేశవ్యాప్తంగా యేటా వందలాది మంది ఈ పిడుగుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ఈ పిడుగులు జనావాసాలకు దూరంగా ఎక్కడో అడవుల్లో, మైదానా ప్రాంతాల్లో పడేవి.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల్లో కూడా పడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్ల వానలతో యాసంగి పంటకు భారీనష్టంవాటిల్లింది. అన్నదాతలకు తీరని విషాదాన్ని మిగిల్చాయి.ముఖ్యంగా మరో నెలలో మామిడిపండ్లు చేతికి వస్తాయనుకున్న తరుణంలో ఈ మూడు రోజుల వర్షాలతో పిందె, కాయ రాలిపోయాయి. కాయలు దెబ్బతినడంతోపాటు చెట్ల కొమ్మలు విరిగాయి. మరికొన్ని చెట్లు కూడా నేలకొరిగినట్లు వార్తలు అందుతున్నాయి. తెలంగాణలో దాదాపు యాభైవేల ఎకరాల మామిడిపంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాలను బట్టి తెలుస్తున్నది. వేలాది ఎకరాల్లోని వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇలాంటిఉపద్రవాలు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి అపార నష్టం జరుగుతుంది. ఎందుకో ఏమోకానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంబూని, ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులను బట్టి కాలాలు, వాటికి అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని రైతులు విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్టుగానే రూపకల్పన చేస్తారు.రైతులు అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలి?ముందే ప్రణాళికలను వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతువులను బట్టి రూపొందించుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవనవిధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫానులు ఏర్పడడం కొత్తకాదు. వాటివల్ల వర్షాలు కురవడం, జనజీవనాన్ని అతలాకుతలం చేయడం వంటివిరైతులకు కూడా కొత్తకాదు. కానీ ఇదంతా ఖరీఫ్‌సీజన్‌లో జరుగుతుండడం సర్వసాధారణం. అలాగే రబీ సీజన్‌కు సంబంధించి వేసవిచివరిలో రోహిణికార్తె వెనకో,ముందు వడగండ్లవానలు,గాలిదుమారాలు రావడం,పంటలకు నష్టం జరగడం విన్నాంకన్నాం. అందుకే పంటలను మే రెండోవారానికి ఇంటికి చేర్చుకునే విధంగా రైతులు ప్రణాళికలు తయారు చేసుకుంటారు.ఇటు వ్యవసాయశాఖ కానీ, అటు నీటి పారుదల శాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తారు. కానీ ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో జనవరి నుండే అకాల వర్షాలు దాడిచేస్తున్నాయి.ఇప్పుడు తెలుగు రాష్ట్రాలపై మార్చిమూడోవారంలో వరుణదేవుడు విరుచుకుపడుతున్నాడు.వర్షాల రాకపోకల గూర్చి ఖచ్చితమైన అంచనా వేయలేని వాతావరణ పరిశోధన శాఖ ఈ అకాల వర్షాల గురించి అప్పుడప్పుడు హెచ్చరిస్తున్నా పంటలన్నీ పొలాల్లోనే ఉండడంతో ఏమీచేయలేని నిస్సహాయక స్థితిలో రైతులున్నారు. ఫలితంగా ఆకస్మికంగా వస్తున్న ఈవర్షాలతో రైతులు కుదేలైపోతున్నారు. ఊహించని విధంగా విరుచుకుపడిన ప్రస్తుత వర్షాలతో జరిగిన బీభత్సంలో నష్టం అంతాఇంతాకాదు. వ్యయప్రయాసలకు ఓర్చి మరెన్నో ఆటుపోట్లు ఎదుర్కొని చేతికి అందాల్సిన పంటలు నీటిపాలు కావడంతో రైతులకు దిక్కుతోచడంలేదు. ముఖ్యంగా మామిడిరైతుల పరిస్థితి దారుణంగా ఉంది. యేడాది అంతాకష్టపడితే ఒకేపంట వస్తున్నది. ఎందుకోఏమోకానీ ఈసారి మామిడికి ఆది నుంచి దెబ్బ తగులుతూనే ఉంది.మిరప పంటకు వచ్చిన తామరపురుగు మామిడికి కూడా తాకింది.పూతదశలోనే అరవై, డైబ్బై శాతం పైగా పూతరాలిపోయింది. ఇప్పుడు పడుతున్న వర్షాలు మామిడి రైతులను కోలుకోకుండా చేస్తున్నాయి. మనదేశంలో ఎక్కడలేని విధంగా దాదాపు 1500 రకాలకుపైగా మామిడితోటలు సాగవుతున్నాయి. ప్రపంచంలో మామిడి ఉత్పత్తిలో భారతదేశం ప్రథమస్థానంలో ఉంది. భారత్‌లో తెలుగు రాష్ట్రాలతోసహా ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం పండే పంటల్లో ఇరవైశాతంపైగా ఈ మూడు రాష్ట్రాల నుండే దిగుబడులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మామిడి దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపుఉంది. గత రెండుమూడేళ్లగా కరోనా ప్రభావంతో లాక్‌డౌన్‌ప్రకటించడం లాంటి చర్యలతో దిగుబడులు బాగానే వచ్చినా అమ్ముకోలేక రోడ్లపై పారబోయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ యేడాది రెట్టింపుఉత్సాహంతో పెట్టుబడిపెట్టి సిద్ధం చేస్తే ఒకపక్క చీడపీడలు, మరోపక్క ఈ అకాల వర్షాలు కోలుకోకుండా చేస్తున్నాయి. మామిడి రైతులకు బీమాసౌకర్యం కూడా అంతంత మాత్రంగానే ఉంది. మామిడి రైతులే కాదు మిగిలినపంటల రైతుల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. అకాల వర్షాలతో పంటలను కోల్పోయిన అన్నదాతలను ఆదుకోవాల్సిన తరుణమిది.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప, ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

విషాదంలో విశాల విశ్వం ఇరుకుగా ఉంటుంది. ఆనందంలో అదే విశ్వం విశాలంగా ఉంటుంది.



దాశరథి

## ప్రజావాక్కు



### ఆర్థిక క్రమశిక్షణ అవసరం

రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో అధికార వైసిపి ఘోర పరాజయం ఆ పార్టీకి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ఈ ప్రత్యక్ష ఎన్నికలలో ఎలాగైనా సమైక్యంగా పోటీ చేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటను చీలకుండా చేయాలని విపక్షాలు మొదటి నుండి దృఢ సంకల్పంతో ప్రణాళికలు రచిస్తూపోగా,అధికారపార్టీ నేతలు మాత్రం నిర్లక్ష్య భావనతో ప్రవర్తించారు.అన్నిరోగాలకూ ఒకటేమందులా ఎన్నికలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమను గట్టెక్కిస్తాయనుకోవడం ఉత్త భ్రమ అని అధికారపక్ష నేతలు తెలుసుకోవాలి. రాబోయే ఎన్నికలలో టిడిపి, జనసేన, కమ్యూనిస్టులు కలిసి పోటీ చేస్తారన్న బలమైన సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో అధికార పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు డేంజర్ బెల్స్ వంటివి. ప్రజలలో ప్రభుత్వ విధానాలపట్ల పెరుగుతున్న వ్యతిరేకతను ఈ ఎన్నికలు స్పష్టంచేస్తున్నాయి.ఇప్పటికైనా అధికార పక్షం ప్రజాప్రతినిధులు తమ నిర్లక్ష్యధోరణిని విడనాడి ప్రజలతో మమేకం అయ్యి వారి ఆదరాభిమానాలను పొందేందుకు కృషి చేయాలి. ప్రజాసంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా అమలయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వృథ ప్రేలాపనలు కట్టిపెట్టండి!

ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అంటూ ముఖ్యమంత్రి అధికార వేదికలపైనుంచి సవాల్ విసరడం తగదు. శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం ఒంటరిగానే పోటీ చేసి విజయం సాధించింది. అధికార పక్షం దొంగ ఓటర్లను చేర్పించడం, డబ్బు పంచినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా బెదిరింపులతో విజయం పొందాలనుకొని చావుదెబ్బ తినడం చూశాం. ఇంకా ముఖ్యమంత్రి ప్రసంగాలు, సవాల్ విసరడం సిగ్గుచేటు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వయోపరిమితి పెంచాలి

ఆరు సంవత్సరాలు నిండిన వయసు గల పిల్లల్లో మెదడు పెరుగుదల మొదలు అవుతుందని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానంలో 1వ తరగతిలో ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకుమాత్రమే అర్హులుగా గుర్తించి ప్రవేశాలు కల్పించాలని నిర్దేశించింది.దానివలె ఇప్పుడు ఓటరు వయోపరిమితి విషయంలోను ప్రభుత్వం చొరవచూపాలి. ఓటు హక్కు వినియో గించుకునేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న 18 సంవత్సరాల వయోపరిమితిని 21కి పెంచాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అన్నదాతలను ఆదుకోవాలి

అకాల వర్షాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు,ఈదురుగాలులతో మొక్కజొన్న నేలకొరిగింది. మామిడి పూత,పిందెరాలిపోయింది. బొప్పాయి నేలమట్టమయింది. అరటి చెట్లుసగానికి విరిగిపడ్డాయి. పొగాకు, టామోటా, మిరప వంటి ఇతర పంటలకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. వరి నీటమునిగింది. కూరగాయల పంటలకు కూడా భారీ స్థాయిలో నష్టంవాటిల్లింది. సరైన గిట్టుబాటుధరలు లేక అంతంత మాత్ర ముంటున్న వ్యవసాయ ఆకాల వర్షం రైతుల కళ్లల్లో కడగండ్లే మిగిల్చింది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం వివరాలను అంచనావేసి వెంటనే ప్రభుత్వానికి అందచేయాలి. ప్రభుత్వాలు కూడా తక్షణమే స్పందించి సరైన ఆర్థిక తోడ్పాటు అందించి రైతులను ఆదుకోవాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పరిశోధకులకు ప్రోత్సాహం!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్ఠాత్మకమైన వివిధ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలోని ఉన్న వివిధ యూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసి పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకుసంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి. నిరుద్యోగ పరిశోధక పట్టభద్రులు సేవలను తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి వారి సేవలను వినియోగించుకోవాలి. పరిశోధనలకు గతంలో కేంద్రప్రభుత్వం ఇచ్చేఫెలోషిప్‌లను చాలా తగ్గించింది. కొన్నింటిని రద్దు చేయడం జరిగింది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధకుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. రాష్ట్రంలో పరిశోధనలకు పెద్దపీట వేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### విభజన హామీల అమలు ఏది?

ప్రత్యేకహోదాతో సహా విభజన హామీల అమలుకు గతనాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రికి విన్నవిస్తున్నా, కేంద్రంలో హామీల అమలుకు ఏమాత్రం స్పందనకనపడడం లేదు.మరోవైపు ముఖ్యమంత్రి పార్లమెంటులో బిల్లుల ఆమోదానికి బేషరతు మద్దతు ఇస్తున్నారు. కేంద్రమంత్రులు రాష్ట్రపర్యటనకు వచ్చిన సందర్భాల్లో ప్రధానిముఖ్యమంత్రి గారిని కన్నబిడ్డలా చూసుకుంటున్నారని చెబుతారు.విభజన హామీల అమలుకు నోచుకోకపోవడంతో ప్రజల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

-జి.ఆర్.కృష్ణా, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!

**నిరుద్యోగులకు భరోసా ఇచ్చేట్లు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు టిఎస్‌పిఎస్సీ పై నిరుద్యోగులు,విద్యార్థులు నమ్మకం కోల్పోయారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలి. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపి ఎవరిహస్తం ఉన్నా పారదర్శకంగా విచారణ జరిపి శిక్షించాలి. తెలంగాణలో విద్యార్థులు గందరగోళ పడకుండా తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెట్టి ప్రిపేర్ అయిన వారికి సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న కమిషన్‌ను రాజీనామా చేయించి కొత్త వారిని నియమించాలి. అప్పుడే విద్యార్థులలో నమ్మకం కలుగుతుంది.**

టి.నాగరాజు

కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు సాధించి, తమ కలలను సాకారం చేసుకోవాలనుకున్న నిరుద్యోగుల ఆశలు ఆవిరైపోయాయి. నాడు స్వరాష్ట్ర సాధన కోసం అగ్రభాగాన ఉండి పోరాడిన నిరుద్యోగులు, విద్యార్థులు నేడు సాధించిన తెలంగాణ రాష్ట్రంలో కూడా పోరాడుతున్నారు. తెలంగాణ సాకారమైతే మా నీళ్లు మాకే, మా నిధులు మాకే, మా నియామకాలు మాకే అంటూ కేంద్రంతో ఆత్మహత్యల యుద్ధం చేసిన యువత నేడు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేస్తారో లేదో అనే ఆందోళనలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఎజెండాలో నియామకాలు అనే నినాదాన్ని ప్రధాన ఎజెండాగా చర్చ జరిగేలా చేసింది విద్యార్థులే. ఎంతలా అంటే ఉమ్మడి రాష్ట్రంలో నాటి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్ విడుదల చేస్తే మా తెలంగాణ వచ్చినంకా రాసి మా రాష్ట్రంలో మేమే ఉద్యోగాలు చేస్తామని వాటిని బహిష్కరించేంతగా విద్యార్థులు నియామకాలను ఉద్యమ ఎజెండా చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించినాక ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు స్వరాష్ట్రంలో కనీసం ఉద్యోగాలు ఎలా భర్తీ చేయాలో ప్రణాళికలు లేకుండా తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ పనిచేసింది. జాబ్ క్యాలెండర్ లేదు. గ్రూప్స్‌స్థాయి పోస్టుల భర్తీ లేదు. ఘంటా చక్రపాణి చైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన గ్రూప్-2 కూడా అనేక వివాదాల నడుమ కోర్టు మెట్టు ఎక్కింది. గత ఎనిమిదేళ్ల నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు 165 ఇస్తే టిఎస్‌పిఎస్సీ ద్వారా 145 నోటిఫికేషన్లు ఇచ్చారు. వాటిలో 109 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్స్, 46 డిపార్ట్‌మెంటల్ రిక్రూట్‌మెంట్స్ నోటిఫికేషన్లు. వీటిలో భర్తీ చేసింది కేవలం సుమారుగా 79వేల పోస్టులు మాత్రమే. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. చేసిన ఒక్క నోటిఫికేషన్ కూడా పేపర్ లీకేజీల పేరుతో రద్దయింది. మనతోపాటు విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంలో రెండుసార్లు గ్రూప్స్ పరీక్షలు నిర్వహిస్తే మనరాష్ట్రంలో ఒక్కటి నిర్వహించలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి సర్వీస్ కమిషన్‌ని దేశంలో ఎక్కడలేని విధంగా తీర్చిదిద్దుతామనీ, యూపిఎస్‌సి మాదిరి క్యాలెండర్ ఇయర్ అమలు చేస్తామని పలికిన ప్రగల్భాలు నీటి మూటలే అయ్యాయి. కనీసం ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేని స్థితిలో సర్వీస్ కమిషన్ ఉంది. అసెంబ్లీ సాక్షాత్తూ ముఖ్యమంత్రి శుభవార్త చెబుతున్న అని చేసిన ప్రకటన కూడా నెరవేర్చకుండానే రద్దయిపోయాయి. ఇలాంటి స్థితి తెలంగాణలో కొనసాగుతుంది. పరీక్షల నిర్వహణలో అతి ముఖ్యమైనది పేపర్ల తయారీ, ప్రింటింగ్, భద్రపర్చడం సాధారణంగా పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షలు, ఎంట్రన్స్ పరీక్షలకే అత్యంత పకడ్బందీగా పరీక్షల నిర్వహణ ఉంటుంది. కానీ రాష్ట్రస్థాయిలో అత్యంత ముఖ్యమైన పరీక్ష నిర్వహణలో చాలా నిర్లక్ష్యంగా కమిషన్ చైర్మన్ ఉన్నారు. ఎవరికి తెలియపర్చకూడని కాన్ఫిడెన్షియల్ విభాగం పనులు సాధారణ సెక్షన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చూసే వ్యక్తికి పేపర్లు యేపోల్డర్‌లో ఉంటాయో కూడా తెలిసి దొంగలించేత నిర్లక్ష్యంతో కమిషన్ ఉందంటే వారికి ఈ రాష్ట్ర నిరుద్యోగుల పట్ల, ఉద్యోగాల భర్తీపట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. పరీక్ష ఆన్‌లైన్ కాకుండా భౌతికంగా జరిగితే కమిషన్ చైర్మన్‌కు పేపర్ ఇతర రాష్ట్రాల నుండి ఎంచుకునే పేపర్ సెట్టర్స్ 3 పేపర్లను సీల్డ్ కవర్‌లో పంపితే వాటిలో రెండింటిని కమిషన్ చైర్మన్ పేపర్ చూడకుండా ఎంచుకొని కేంద్ర ప్రభుత్వ ఆథరైజిడ్ ప్రింటింగ్ కేంద్రాలకు పంపి అక్కడ పేపర్ ఓపెన్‌చేసి పరీక్ష ముందు డైరెక్ట్‌గా జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు పేపర్ పంపాలి. అదే కంప్యూటర్ టెస్టు అయితే ఇతర రాష్ట్ర పేపర్ సెట్టర్స్‌ను ప్రత్యేక అధికారిగా నియమించుకొని చైర్మన్ తన ఆధీనంలో ఉంటే



ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్లోకి పాస్‌వర్డ్ పెట్టుకుని తన దగ్గరే భద్రంగా ఉంచుకొని పరీక్ష రోజు మాత్రమే ఓపెన్ చేయాలి. ఇన్ని పద్ధతులు పాటించాల్సిన దగ్గర తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పనిచేస్తున్న చిన్నస్థాయి ఉద్యోగికి ఎలా పాస్‌వర్డ్ తెలిసింది. అతను కంప్యూటర్‌లో నుండి పేపర్ ఎత్తుకెళ్లినా గమనించలేని స్థితిలో కమిషన్ ఉందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదేకాదు. ఎంసెట్ లాంటి పేపర్లను సెట్ చేసేవారి కుటుంబ సభ్యులు ఎవరైనా ఎంసెట్ రాస్తుంటేనే వారిని పేపర్ తయారీకి అనుమతి ఇవ్వరు. కానీ తెలంగాణ పబ్లిక్ సర్వీసులో పనిచేస్తున్న ఉద్యోగి పరీక్ష రాయడానికి ఎవరు అనుమతి ఇచ్చారు. ఇస్తేనో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఎవరు ఇచ్చారు. కోచింగ్ కోసం ఎన్ని నెలలు సెలవు పెట్టాడు. ఎక్కడ కోచింగ్ తీసుకున్నాడు.ఆయా వివరాలు చెప్పరు. అసలు ప్రవీణ్ అనే వ్యక్తి సెలవులు పెట్టకుండా, కోచింగ్ తీసుకోకుండా డ్యూటీ చేస్తూనే 103 మార్కులు ఎలా సాధించాడు. అసలు కమిషన్ ఎందుకు ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయే తెలుపలేదు. ఎందుకు కేవలం రిజిస్ట్రేషన్ నెంబర్‌తోనే క్వాలిఫై ఆర్ నాట్ క్వాలిఫై అని ప్రకటించారు అనే ప్రశ్నలకు సమాధానాలు లేవు. గ్రూప్-1 పేపర్ లీక్ కాకపోతే హ్యాకింగ్ చేసిన రాజశేఖర్ విదేశాల్లో ఉన్న తన బంధువులను పిలిపించి ఎలా పరీక్ష రాయించాడు. రాసిన వాళ్లు ఎలా క్వాలిఫై అయ్యారు. ఇక్కడ గత ఐదు నుండి పది సంవత్సరాలు చదివిన వారు కానీ క్వాలిఫై వీరెలాఅవుతారు. దీనిపై మంత్రి స్పందించలేదు. ప్రభుత్వం స్పందించదు. ఎవరు వీరికి సమాధానం చెబుతారు. కనీసం ఈఅంశాలపై స్పందనలేదు.ఇది మాకు సంబంధం లేదు అనే ధోరణిలో ఉన్నారు.నేడు తెలంగాణలో ఉన్న పబ్లిక్‌సర్వీస్ కమిషన్ కాస్త పర్సనల్ సర్వీస్ కమిషన్‌గా మారింది.ఉద్యోగాలు భర్తీచేస్తాం అని ప్రకటించిన ప్రభుత్వం అసలు ఉద్యోగాలు భర్తీ చేసే కమిషన్‌లో ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు.టిఎస్‌పిఎస్సీలో 450శాంక్షన్డ్ పోస్టులు ఉండే దగ్గర కేవలం 125 పోస్టులు ఉన్నాయి. అందులో 82 మంది రెగ్యులర్ ఉద్యోగులు. 20 మంది మాత్రమే ఆఫీసర్ స్థాయి ఉద్యోగులు ఉన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వం తెలంగాణ వచ్చినంకనే మొదటిసారి 23వేల ఉద్యోగాలకు భారీ నోటిఫికేషన్లు ఇచ్చింది. ఇక్కడ ఉన్న ఉద్యోగులు న్యాయం,ఇతర పనులు చూసుకోవడానికి సమయం సరిపోతుంటే పరీక్షలు పారదర్శకంగా జరగడానికి అవకాశం ఎలా ఉంటుంది. ఇక్కడ ఉద్యోగులు లేకుండా ఎలా భర్తీ చేసే ప్రక్రియ అమలు అవుతుంది. దేశంలోనే నెం.1 సర్వీస్ కమిషన్ అయితే మరీ దీనిపై దృష్టి ఏది? వీటి గురించి ఏనాడూ మాట్లాడరు. ఎవరు స్పందించరు. కిందిస్థాయి ఉద్యోగులే పైస్థాయి అధికారిపనిచేస్తుంటే అనేకతప్పులు దొర్లుతున్నాప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదు. తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీల సంఘటనలు ఇది మొదటిది కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి టిఎస్‌పిఎస్సీ వివాదాలు ఎదుర్కొంటుంది. 2015లో సింగరేణి 450 జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 పోస్టుల భర్తీలో గందరగోళం వచ్చిందని ఆరోపణలు వచ్చాయి. పైరవీలు చేసిన వారికి పోస్టులు వచ్చాయని, ఆఫీసర్లు లీడర్లు కుమ్మక్కై 10 లక్షలకు పోస్టు అమ్మారని ప్రచారం జరిగింది. గత యేడాది నిర్వహించిన సింగరేణి ఉద్యోగాలలో సైతం ఇదే వాదనలు ఉన్నాయి. పరీక్ష జరిగిన రోజే క్వశ్చన్ పేపర్ లీకైందని ఆరోపణలున్నాయి. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్‌లోనూ 20పైగా తప్పుడు ప్రశ్నలు ఇచ్చారని హైకోర్టును ఆశ్రయించారు. జూనియర్ లైన్‌మెన్ పరీక్షలోనూ అవకతవకలు జరిగాయి. ఇంటర్ విద్యార్థుల రిజల్ట్స్ తప్పుల తడకలు జరిగిన కారణంగా 23మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఏడుపేపర్లు లీక్ అయ్యాయి. లక్షలాది మంది నిరుద్యోగులు ఏళ్ల తరబడి తమ గ్రామాలను వదిలి హైదరాబాద్‌కు వచ్చి ఎన్నో ఇబ్బందులు పడుతు కోచింగ్ సెంటర్లలో కష్టపడి చదివిన చదువులు, లక్షలాది రూపాయలు ఆగం అయ్యాయి. నిరుద్యోగులకు భరోసా ఇచ్చేట్లు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యంచేసింది. ఇప్పుడు టిఎస్‌పిఎస్సీ పై నిరుద్యోగులు,విద్యార్థులు నమ్మకం కోల్పోయారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలి. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపి ఎవరి హస్తం ఉన్నా పారదర్శకంగా విచారణ జరిపి శిక్షించాలి. తెలంగాణలో విద్యార్థులు గందరగోళ పడకుండా తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెట్టి ప్రిపేర్ అయిన వారికి సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న కమిషన్ రాజీనామా చేయించి కొత్త వారిని నియమించాలి. అప్పుడే విద్యార్థులలో నమ్మకం కలుగుతుంది. ●

# కొన్నివర్గాలకే పవన్ పార్టీ పరిమితమా?



అన్నవరపు బ్రహ్మయ్య

మచిలీ పట్నంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగంలో తనకు తెలియకుండానే ఆయన కాపుల గురించి ఎక్కువగా మాట్లాడారు. పట్టణకాపులు,గ్రామ కాపులు అంటూ గాజువాక, భీమవరంలో కాపులు ఓటు వేస్తే నేను ఎందుకు ఓడిపోతాను అని ప్రశ్నించారు. ఇదే విధంగా ఆవిర్భావ సభ కంటే ముందు జనసేన పార్టీ కార్యాలయంలో కాపునేతలతో జరిగిన సమావేశంలోకూడా ఆయన మాట్లాడిన తీరు చూస్తే రాజకీయంగా ఇంకా తగినంత పరిణితి రాలేదనిపిస్తోంది. కాపు నేతల సమావేశంలో మాట్లాడుతూ కాపులలో ఐక్యత వుంటే నేనెందుకు ఓడిపోతాను అనే వ్యాఖ్యనం జనసేన అంటే కాపుల పార్టీ అనే నానుడిని ప్రజలలో నిజం చేసినట్టు అనిపిస్తుంది. అయినా రాష్ట్రంలో కమ్మ వారి పార్టీగా పేరుపడిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బహిరంగంగా కమ్మనేతలతో సమావేశం నిర్వహించలేదు. అదే విధంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ రెడ్డి సామాజికవర్గం పార్టీగా ప్రజలలో ఉంది. కానీ ఈ పార్టీ కూడా ఏనాడు ప్రత్యేకంగా రెడ్డి సామాజికవర్గ నేతలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించ లేదు. కుల సంఘాలు నిర్వహించే వనభోజనాలు, గెట్ టు గెదర్‌లకు హాజరు కావడం వేరు, నేరుగా పార్టీ నేతృత్వంలోనే కులనాయకుల సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలలో వేరే భావం చోటు చేసుకొంటుంది. ఆవిర్భావ సభలో సుదీర్ఘంగా కొనసాగిన ప్రసంగంలో ఎంతో మంది రాజకీయ నాయకులు, సాహితీవేత్తల, మత గ్రంథాలలోని కొటేషన్లు వినియోగించడం చాలా అద్భుతంగా అనిపించినా సభలో ఎక్కువగా కాపుల ప్రస్తావన చేయడం వల్ల సభకు హాజరైన వారిలోనే కాకుండా టెలివిజన్ల ముందు కూర్చొన్న వారిలో జనసేన కాపు సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే భావన కలిగించింది. ఈ వ్యాసం చదివే వారిలో కొంతమందికి ఇది రంధ్రాన్వేషణ అనిపించవచ్చు. కానీ ప్రజానేతగా ఎదగాలనుకొనే రాజకీయవేత్త మాట్లాడే ప్రతి మాట ఖచ్చితంగా జాగ్రత్త పాటించాల్సిందే. ఆరుశాతం, ఎనిమిది శాతం కూడా లేని కులాల వారు ముఖ్యమంత్రులు అవుతుంటే కాపులు 24 శాతం ఉన్నా ఎందుకు ముఖ్యమంత్రి కావడం లేదు? అని ప్రశ్నిస్తూనే కాపులు సిఎం కావాలంటే ఎలా ఉండాలో వివరించారు. కాపులలో ఐక్యత లేకపోవడమే కదా? అంటూ కాపులు ఒక మెట్టు దిగి బిసిలతో ఒద్దికగా వ్యవహరించాలని, ఇతర కులాల వారితో మమేకం కావాలంటూ బోధ చేశారు. ఈ బోధ ఇతర బిసికులాల కంటే కాపులు ఒక మెట్టు ఎక్కువగా ఉన్నారని, కాపులు వేరు, ఇతరులు వేరు అనే భావన కలిగిస్తుంది. సాధారణంగా బిసి కులాలు, కాపు కులాల మధ్య తెలియని అంతరాలు ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తిం చడం గొప్పవిషయం. బిసి-కాపుల మధ్య అంతరాలను తొలగించకుండా జనసేన అధికారంలోకి రావడం అసాధ్యమే. ఈ నేపథ్యంలో మీరు ఒక మెట్టు దిగండి, కాపులు అధికారంలోకి వస్తే ఇబ్బంది అని ఇతర కులాలో ఏర్పడిన భావన తొలగించండి అంటూ చేసిన హితబోధ వ్యక్తిత్వ వికాస నిపుణుల ప్రసంగాన్ని గుర్తుచేసింది. ఈ బోధ చేయడం అవసరమే అయినా అది కేవలం కాపులు మాత్రమే హాజరయ్యే సభలలో మాట్లాడితే బాగుంటుంది. వివిధ కులాలకు చెందిన లక్షల మంది హాజరైన సభలో కేవలం కాపులు గురించిన ప్రస్తావన చేయడం ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు తప్పుగా అర్థం చేసుకొనే అవకాశం ఏర్పడింది. రోజుకి రూ.500లు , బిరియాని, సాయంత్రం క్వార్టర్ బాటిల్ వుంటే మినహా జన సమీకరణ చేయలేని ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఎవరికివారే అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం గొప్ప విషయం. సభలో రాజకీయాలకే పరిమితమై అంటే ప్రధానంగా రాజకీయ పార్టీల పొత్తులు, అవినీతికి సంబంధించిన అంశాలపై మాట్లాడి వుంటే బాగుంటుంది. పార్టీల పొత్తులపై మాట్లాడిన తీరు, ప్యాకేజీ నేత అని వ్యాఖ్యానించే వారిని చెప్పుతో బుద్ధి చెబుతానడడం బాగుంది. బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రశాంతంగా, తగినంత ఆవేశంతో మాట్లాడిన తీరు బాగుంది. ఇదే సమయంలో ఆయన ఏటో చూస్తూ కాకుండా ప్రజలవైపు చూస్తూ మాట్లాడితే ఇంకా బాగుంటుంది. అయితే పార్టీ పెట్టిన కొత్తలో మాట్లాడిన తీరు కంటే పరిస్థితి చాలా మెరుగైందనుకుంటున్నారు. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# అడవి తల్లికి అండగా నిలుద్దాం



అంకం నరేష్

వైవిధ్యభరితమైన వృక్ష జాతులు, జీవజాలానికి అడవులు ఆలవాలం. ఉపాధి, వాణిజ్య అవకాశాల సృష్టి ద్వారా ఆర్థిక రంగానికి అడవులు ఊతం ఇస్తున్నాయి. అలాంటి సహజ వనరులను విచక్షణ లేకుండా నరకడం వల్ల మానవ మనుగడ ప్రమాదంలో పడుతున్నది. జనాభా పెరుగుదల అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణీకరణ, కార్చిచ్చులు మొదలైన కారణాల వల్ల అడవులు అంతరించిపోతున్నాయని పలు అధ్యయనాలు చాటుతున్నాయి. అటవీ వనరుల పరిరక్షణపై 2013 మార్చి 21 నుండి ప్రతి యేటా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవశ్యకతపై సమితి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ దఫా అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భం 'ఆరోగ్యకరమైన ప్రజల కోసం ఆరోగ్యకరమైన అడవులు 'అనే ఇతివృత్తంపై సమితి పిలుపునిచ్చింది. అటవీ పరిరక్షణ చట్టం 1980 ప్రకారం భౌగోళిక విస్తీర్ణంలో 33 శాతం అడవులు ఉండాలి. కానీ భారత అటవీ విస్తీర్ణం 22శాతం మించకపోవడం గమనార్హం. దట్టమైన వనాలు రెండు శాతానికి మించి లేకపోవడం, పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. ముంచుకొస్తున్న ముప్పును గుర్తించిన ప్రభుత్వాలు ఇప్పుడిప్పుడే కళ్లు తెరుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు కూడా అడవుల పరిరక్షణకు క్రియాశీలకంగా కదులుతున్నాయి. పర్యావరణ మంత్రిత్వశాఖ పరిధిలోని జాతీయ అటవీ సర్వే సంస్థ 2019-21కు సంబంధించిన అటవీ విస్తీర్ణం అంచనాలను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం గడిచిన రెండేళ్లలో దేశంలో 2261 చదరపు కిలోమీటర్ల మేర అటవీ విస్తీర్ణం పెరిగింది. 2019 అటవీ లెక్కల ప్రకారం దేశంలో 712249 చదరపు కిలో మీటర్లు ఉండగా అది 2021 నాటికి 713789 చదరపు కిలోమీటర్లు పెరిగింది. ప్రస్తుత 17వ అటవీ నివేదిక ప్రకారం దేశంలో దట్టమైన అడవులు, బహిరంగ అటవీ ప్రాంతాలు మాత్రమే పెరుగుదల చూపాయి. ఇంకోపక్క దేశంలో అత్యంత దట్టమైన అడవి ప్రాంతాలు గత ఈశాన్య రాష్ట్రాల్లో అడవుల శాతం గణనీయంగా తగ్గింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక ప్రకారం 632 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పెరిగింది. కానీ గడచిన



నేడు అంతర్జాతీయ అటవీ దినోత్సవం

రెండేళ్లలో 57 అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం తెలంగాణలో 3315.02 హెక్టార్లలో అటవీ భూమిని బదలాయించారు. అలాగే ప్రత్యామ్నాయ వనీకరణ నిర్వహణ ప్రణాళిక సంస్థ (కంపా) నిధులు ఖర్చు చేయడంలో చాలా రాష్ట్రాలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అడవులు సంరక్షించాల్సిన అటవీ శాఖ పలు సమస్యలతో సతమతమవుతోంది. సరైన బిట్, సెక్షన్, రేంజ్ అధికారులు లేక అడవుల రక్షణ అరణ్యరోదన అవుతున్నది. ఒక బీట్ పరిధిలోని ఒక బీట్ అధికారి గరిష్టంగా 70-75 చదరపు కిలోమీటర్ల వరకు పర్యవేక్షిస్తున్నారు. ఇదితలకు మించిన భారం అవుతున్నది. నిర్లక్ష్యం నిప్పవుతోంది. అడవులను దహించి వేస్తుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం గడచిన రెండేళ్లలో దేశంలో 345989 కార్చిచ్చులు రగిలి అగ్ని ప్రమాదాలు తలెత్తాయి. అలాగే తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్లలో 33846 అటవీ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ముఖ్యంగా నాగర్ కర్నూల్, కొత్త గూడెం, కొమరం భీమ్, భూపాలపల్లిజిల్లాల్లో ఎక్కువగా అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి జూన్ మధ్య కాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అడవిలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే ఉపగ్రహ సాయంతో సంబంధిత ప్రాంతంలోని సిబ్బందిని మొబైల్ సంక్షిప్త సందేశాల ద్వారా అప్రమత్తం చేసే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా కూడా సరైన అడవి యంత్రాంగం లేక ఆర్థిక రవాణా వనరులు అందుబాటులో లేక అడవుల్లోకి చేరుకునేలోపే భారీగా నష్టం నమోదు అవుతున్నది. కనుమరుగవుతున్న అడవుల కారణంగా వాతావరణంపై దుష్ప్రభావాలను నియంత్రించేందుకు అడవులు, జల వనరులు పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అడుగులు వేయాలి. అనుభవాలను పాఠాలుగా మలచుకుని మొక్కల పెంపకంతోపాటు ఇప్పటికే ఉన్న వనాలు, జాతీయ పార్కులు, వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలపై అధిక దృష్టి కేంద్రీకరించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా సామాజిక పెంపు చేపట్టాలి. అడవుల పరిరక్షణకు సిబ్బంది సంఖ్యను పెంచాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక గిరిజన, ఆదివాసులకు అటవీ హక్కులు కల్పించి అటవీ పరిరక్షణ పెంపకంలో వారి భాగస్వామ్యం పెంచే విధంగా చర్యలు చేపట్టాలి. గృహ నిర్మాణంలో కర్రకు ప్రత్యామ్నాయంగా ఇనుము స్టీల్ ఇతర లోహాల వాడకాన్ని ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రం అడవుల పరిరక్షణకు చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుపరచాలి. మానవాళికి కోటలుగా ఉన్న అడవుల పరిరక్షణలో అందరూ చేయి చేయి కలిపి ముందుకు సాగితేనే భవిష్యత్తుకు భరోసా. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అమృత్‌పాల్ కోసం కొనసాగుతున్న గాలింపు

**చండీగఢ్,మార్చి 20:** ఖలిస్తాన్ సానుభూతిపరుడు, 'వారిస్ పంజాబ్‌దే' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్‌ను పట్టుకునేందుకు పంజాబ్ పోలీసులు మూడోరోజు(సోమవారం) గాలింపు కొనసాగించారు. ఆ రాష్ట్రంలోని రహదారులపై భారీగా తనిఖీలు నిర్వహించారు. అనుమానమున్న ప్రతి వాహనాన్నీ సోదా చేశారు. అమృత్‌పాల్‌ను పరారీలో ఉన్న నేరస్తుడిగా పంజాబ్ పోలీసులు ప్రకటించిన విషయం తెలిసిందే. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు శనివారం నుంచి పోలీసులు గాలిస్తున్నారు. అతణ్ని పట్టుకునేందుకు పంజాబ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఆపరేషన్ ప్రారంభమైన మొదటిరోజు అమృత్‌పాల్ చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. ఆ సమయంలో అమృత్‌పాల్ తన అనుచరులతో కలిసి మెర్సిడెజ్‌లో పారిపోయినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు అమృత్‌పాల్‌కు చెందిన 112మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అతని మామ హర్జీత్‌సింగ్, డ్రైవర్ హర్‌ప్రీత్‌సింగ్, ఆర్థిక వ్యవహారాలు చూసే దల్జీత్‌సింగ్ ఉన్నారు. దల్జీత్‌సింగ్‌ను హర్యానాలోని గురుగ్రామ్‌లో పట్టుకొని.. హర్జీత్‌సింగ్, హర్‌ప్రీత్‌సింగ్ జలంధర్ రూరల్‌లో పోలీసులకు లొంగిపోయారు. అమృత్‌పాల్‌కు అంగరక్షకులుగా పని చేస్తున్న ఏడుగురిని కూడా పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. మరోవైపు వదంతులు వ్యాప్తి చెందకుండా పంజాబ్‌లో ఇంటర్నెట్, మొబైల్‌లో ఎస్ఎంఎస్‌లపై ఆంక్షలు విధించారు. మంగళవారం మధ్యాహ్నం వరకు ఆంక్షలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

### అతని మామ, డ్రైవర్ సహా 112మంది అరెస్ట్





**యుకెలో జాతీయ జెండాను అవమానించే యత్నం**

అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు భారత్‌లో పోలీసులు గాలింపు చేపట్టగా..యుకెలోని ఖలిస్థానీ అనుకూలురు నిరసనలకు దిగారు. లండన్‌లోని భారత హైకమిషన్ భవనాన్ని ముట్టడించారు. ఆ భవనంపై ఎగురవేసిన జాతీయ జెండాను కిందకు దించేసి అగౌరవపరిచారు. ఆదివారం జరిగిన ఈ ఘటనపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిరసనకారులను అదుపు చేయడంలో యుకె ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించింది. భారత దౌత్య కార్యాలయంతోపాటు అక్కడ పని చేసే సిబ్బంది భద్రత పట్ల నిర్లక్ష్యం తగదంటూ మండిపడింది. ఈ ఘటన అనంతరం భారత హైకమిషన్ సిబ్బంది భారీ త్రివర్ణ పతాకాన్ని దౌత్య కార్యాలయంపై ఎగురవేసింది.

**హైకమిషన్ సిబ్బందికి భద్రత కల్పిస్తాం: యుకె ప్రభుత్వం**

లండన్‌లో జరిగిన ఘటనపై యుకె ప్రభుత్వం స్పందించింది. భారత హైకమిషన్ సిబ్బందికి భద్రత కల్పిస్తామని యుకె విదేశాంగమంత్రి తారిక్ అహ్మద్ హామీ ఇచ్చారు. ఖలిస్థానీయుల దుశ్చర్యను లండన్ మేయర్ సాదిక్ ఖాన్ ఖండించారు. ఈ తరహా విధ్వంసాన్ని తమ నగరంలో సహించబోమని హెచ్చరించారు. భారత్‌లోని బ్రిటీష్ హైకమిషనర్ అలెక్స్ఎల్లిస్ కూడా దీనిపై స్పందించారు. ఖలిస్థానీయుల చర్య ఆమోదయోగ్యమైనది కాదని విమర్శించారు.



## ఉక్రెయిన్ వివాదమే అధినేతల చర్చల్లో కీలకం

### మాస్కో చేరిన చైనా అధినేత జిన్‌పింగ్

**మాస్కో, మార్చి 20:** ఉక్రెయిన్ యుద్ధంప్రారంభించిన తర్వాత మొట్టమొదటి సారిగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మాస్కోలో మూడురోజుల పర్యటన ప్రారంభించారు. రెండు దేశాలమధ్య నెలకొన్న సంబంధాలను మరింత పటిష్టపరిచేను కోవడంతోపాటు ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలిపివేసేందుకు అనువైన మార్గాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చించేందుకు నిర్ణయించినట్లు దౌత్య వర్గాలు తెలిపాయి. ఉక్రెయిన్‌యుద్ధంపై ఇప్పటివరకూ చైనా తటస్థ వైఖరినే అవలంబిస్తూ వచ్చింది. ఇపుడు జిన్‌పింగ్ రష్యా పర్యటన ప్రపంచదేశాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యా ప్రపంచంలో ఏకాకిగా మారింది. యూరోప్, అమెరికా వంటి అగ్రరాజ్యాలు ఇప్పటికే పలు ఆంక్షలను ప్రకటించినా పుతిన్ వెనక్కి తగ్గకుండా తన దండయాత్రను కొనసాగిస్తూనే ఉన్నారు. తన మూడురోజుల ట్రిప్‌కోసం జిన్‌పింగ్ మాస్కోలోని వ్నుకోవో ఎయిర్‌పోర్టుకు రాగానే రష్యా డిప్యూటీ ప్రధానమంత్రి దిమిత్రి చెర్నిషెంకో ఆయన్ను రెడ్‌కార్పెట్‌పై మిలిటరీ బ్యాండ్ సంగీత వాద్యంతో స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. తన పర్యటనతో రష్యా చైనా సంబంధాలు మరింత పటిష్టం అవుతాయన్న భావన వ్యక్తం అవుతున్నదని జిన్‌పింగ్ వెల్లడించారు. ఉక్రెయిన్ వివాదంపై 12 సూత్రాల నిబంధనావళిపైనే ఇరువురునేతలు చర్చించనున్నట్లు తెలిపారు. పుతిన్ జిన్‌పింగ్‌లు ముఖాముఖి సమావేశం తర్వాత మంగళవారం ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని విదేశీ సలహాదారు యూరి ఉషాకోవ్ వెల్లడించారు. చైనా అనుసరించే శాంతిప్రణాళికపైనే ఇపుడు ఇరువురు అగ్రనేతల చర్చల్లో కీలకంగా ఉండనున్నాయని అంచనా. ఈలోపు అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు పుతిన్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీచేసిన అంశంపైనా చర్చల్లో ప్రస్తావనకు అవకాశం. ఐసిసి ఇలాంటి రాజకీయంగానూ, ద్వంద్వప్రమాణాలు అనుసరించే వర్గంకు పాల్పడకూడదని ప్రభుత్వఅధినేతకు ఉన్న గౌరవాన్ని కించపరిచే లక్ష్యంతో పనిచేయకూడదని బీజింగ్ విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది. రష్యా దినపత్రికల్లో జిన్‌పింగ్‌రాసిన గౌరవ సంపాదకీయంలో ప్రపంచాన్ని ఏ ఒక్క దేశమో శాసించలేదని వ్యాఖ్యలు చేసారు.

## ఢిల్లీ వర్సిటీలో ఇద్దరు విద్యార్థుల డిబార్

### బిబిసి డాక్యుమెంటరీ ప్రదర్శనకు సహకరించారని అభియోగం

### ఖండించిన ఎన్ఎస్‌యుఐ

**న్యూఢిల్లీ, మార్చి 20 :** బిబిసి డాక్యుమెంటరీని క్యాంపస్‌లో ప్రదర్శించేందుకు సహకరించిన 8మంది విద్యార్థులపైన ఢిల్లీ యూనివర్శిటీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. వారిలో ఇద్దరిని ఏడాదిపాటు ఎలాంటి పరీక్షల్లో పాల్గొనకుండా నిషేధం విధించగా, మిగతా ఆరుగురిపై తక్కువపాటి శిక్ష విధిస్తున్నట్లు ఓ అధికారిక ప్రకటనలో తెలిపారు. అయితే, ఆ శిక్ష ఏమిటన్నది స్పష్టం చేయలేదు. డిబార్‌కు గురైనవారిలో కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి లోకేశ్‌చుగ్, లా ఫ్యాకల్టీ విద్యార్థి రవీందర్ ఉన్నారు. చుగ్.. ఆంత్రోపాలజీలో డాక్టరేట్ విద్యార్థి. ఇండియా: ది మోదీ క్వశ్చన్ పేరుతో బీబీసీ డాక్యుమెంటరీని రూపొందించింది. గుజరాత్‌కు ప్రస్తుత ప్రధాని మోదీ సిఎంగా ఉన్నప్పుడు(2002లో) జరిగిన మతకలహాల గురించి ఇందులో ప్రస్తావించారు. ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది(బ్లాక్ చేసింది).. ఆ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 27న డియు క్యాంపస్‌లో దానిని ప్రదర్శించారు. అందుకు సహకరించారనడంతో ఈ 8మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నట్లు డియు రిజిస్ట్రార్ తన మెమోరాండంలో పేర్కొన్నారు. డాక్యుమెంటరీ ప్రదర్శనపై దర్యాప్తుకు ఏడుగురు సభ్యులతో కమిటీని యూనివర్శిటీ ఏర్పాటు చేసింది. కమిటీ సిఫారసుమేరకే ఆ 8మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.అయితే, డియు రిజిస్ట్రార్ చర్యను ఎన్ఎస్‌యుఐ ఖండించింది. పరీక్షలకు హాజరు కాకుండా విద్యార్థులపై ఆంక్షలు విధించడం అనైతికమని ట్వీట్‌చేసింది. మరోవైపు ప్రదర్శన జరిగినరోజు తాను అక్కడ లేనని,తాను టివిచర్చల్లో మాత్రమే పాల్గొన్నానని చుగ్ తెలిపారు. అంతేగాక డాక్యుమెంటరీపై నిషేధం కూడా లేదని, బ్లాక్ మాత్రమే చేశారని కూడా ఆయన పేర్కొన్నారు.

## కుటుంబ పెద్దదిక్కుగా ఉన్న మహిళలకు నెలకు వెయ్యి పథకం

### తమిళనాడు బడ్జెట్‌లో మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం

**చెన్నై, మార్చి 20:** తమిళనాడు ప్రభుత్వం రెండేళ్లక్రితం ఎన్నికల హామీగా ప్రకటించిన విధంగా కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళలకు నెలకు వెయ్యి రూపాయలు సాయం అందించనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది సెప్టెంబరునుంచి మహిళలకు వెయ్యిరూపాయలు పథకం ప్రారంభించనున్నట్లు తెలిపింది. ద్రవిడియన్ నేత సిఎన్ అన్నాదురై జయంతి సందర్భంగా సెప్టెంబరు 15వ తేదీనుంచి ఈ కీలక పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ ప్రభుత్వం ప్రకటించింది. అలాగే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా తమ పార్టీకి లబ్ధిచేకూరుతుందని, తమిళనాడు, పుదుచ్చేరిల్లో మొత్తం 40 స్థానాలను ఈసారి కైవసం చేసుకునేందుకు వీలుగా ముందునుంచే కసరత్తులు సంధిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పళని వేల్ త్యాగరాజన్ మాట్లాడుతూ 2023:24 బడ్జెట్‌లో ప్రభుత్వం నెలవారీ సాయం పథకాన్ని ప్రకటించిందని, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఈపథకం ప్రారంభిస్తారన్నారు. ఇందుకోసం ఏడువేల కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈపథకంద్వారా రాష్ట్రమహిళల్లో సామాజిక ఆర్థిక సంక్షేమప్రగతి కనిపిస్తుందని అన్నారు. డిఎంకె వ్యవస్థాకుడు సిఎన్ అన్నాదురై జయంతి వచ్చే సెప్టెంబరు 15వ తేదీ కావడంతో ఆరోజునుంచే ఈ పథకం ప్రారంభిస్తామని తెలిపారు. అన్నాదురై తమిళనాడుకు 1967నుంచి 1969 వరకూ ముఖ్యమంత్రిగా పనిచేసారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత తమిళనాడులో మొట్టమొదటి కాంగ్రెస్సేతర ప్రభుత్వం కొనసాగించిన ప్రముఖునిగా పేరువచ్చింది. అలాగే వార్షిక రెవెన్యూ లోటును 62 వేల



కోట్లనుంచి 30వేల కోట్లకు తగ్గించామని తెలిపారు. ప్రభుత్వ రవాణా బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత ఉపాహార పథకం వంటివి అమలుకు తెస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌ప్రసంగం ప్రారంభించిన వెంటనే ప్రధాన విపక్షం ఎఐఎడిఎంకె నిరసన నినాదాలు చేసింది. పార్టీ ఎమ్మెల్యేలు తర్వాత వాకౌట్ చేసారు. అనూహ్యంగా ఎదురవుతున్న ద్రవ్యోల్బణం, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కొనసాగింపు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి వంటివి రానున్న సవాళ్లుగా మంత్రి వివరించారు. జాతీయ సగటు కంటే గత ఏడాది అత్యుత్తమంగా పని చేసామని, రెవెన్యూలోటు, ఆర్థికలోటును కేంద్ర ప్రభుత్వంతో పోలిస్తే గణనీయంగా తగ్గించినట్లు తెలిపారు. చెన్నైలో జవహర్‌లాల్ నెహ్రూ ఔట్‌డోర్‌స్టేడియంను 25కోట్లతో ఆధునీకరించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వల్ల ప్రభుత్వ స్కూళ్లలో హాజరు పదినుంచి 30శాతానికి పెరిగిందన్నారు. రానున్న ఆర్థికసంవత్సరంలో తరగతి గదులు, ప్రయోగశాలలను మరుగుదొడ్లను 1500 కోట్లతో నిర్మించే ప్రణాళికలు అమలుకు వస్తాయన్నారు.

## కర్ణాటకలో 40శాతం కమీషన్ల ప్రభుత్వం

### బెలగావి ర్యాలీలో రాహుల్ ధ్వజం

**బెలగావి, మార్చి 20:** కర్ణాటకలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ఎఐసిసి మాజీ అధ్యక్షుడుఎంపి రాహుల్‌గాంధీ శ్రీకారంచుట్టారు. కర్ణాటకలోప్రస్తుతం 40శాతం కమిషన్ల ప్రభుత్వం నడుస్తోందని ధ్వజమెత్తారు. బిజెపిని రాష్ట్రంలో ఓడించేందుకు నేతలందరూ సమిష్టిగాపనిచేయాలని, కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మెజార్టీ సాధిస్తుందన్న నమ్మకం తకు ఉందన్నారు. యువతకు నిరుద్యోగ భృతిని అధికారంలోకి వచ్చీరాగానే అమలుచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మూడు ఎన్నికల హామీలు కురపించింది. అన్ని కుటుంబాలకు 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్ గృహజ్యోతికింద అందిస్తామని, రెండువేల రూపాయలు నెలవారీ అలవెన్సును ప్రతి కుటుంబంలోని మహిళకు గృహలక్ష్మిరూపంలో అందచేస్తామని ప్రకటించింది. అలాగే నిరుపేద కుటుంబాలకు అన్నభాగ్య పథకం కింద ప్రతి కుటుంబానికి పదికిలోల బియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఉత్తర కర్ణాటకలోని బెలగావిలో ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ ఈదేశం ప్రతి ఒక్కపౌరునికి సంబంధించినదని, కేవలం ఏ ఇద్దరు ముగ్గురికో చెందినది కాదని, ఆదాని వంటి వారికి చెందినది కాదని అన్నారు. ఎంపికచేసిన ప్రముఖులు ప్రస్తుతం బిజెపి స్నేహితులే అన్ని ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. ఇదొక భారీ అవినీతి కుంభకోణంగా ఆయన చెప్పారు. రాహుల్‌తోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మాట్లాడుతూ పట్టభద్రులకు నెలవారీగా మూడువలే భృతి అందిస్తామని, డిప్లొమా హోల్డర్లకు రెండేళ్లపాటు నెలకు 1500 చెల్లిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని బసవరాజ్‌బొమ్మై ప్రభుత్వంపై రాహుల్‌ధ్వజమెత్తారు. అత్యంత అవినీతి ప్రభుత్వమని, 40శాతం కమీషన్ల ప్రభుత్వమని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చినవెంటనే అన్ని ప్రభుత్వరంగ ఖాళీలను భర్తీచేస్తామన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్‌నాయకులందరూ సమిష్టిగా ఐకమత్యంతో పనిచేస్తున్నారని, కాంగ్రెస్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఖాయం అన్నారు. వచ్చే మేనెలలోనే కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

## తొమ్మిదినెలల్లో ప్రభుత్వ బ్యాంకులకు రూ. 70,167 కోట్ల లాభాలు

### లోక్‌సభలో ఆర్థికమంత్రి భగవత్ కరద్



**న్యూఢిల్లీ, మార్చి 20:** ప్రభుత్వరంగ బ్యాంకులు ఏప్రిల్ డిసెంబరుకాలాల్లో నికరలాభాల్లో 40శాతం వృద్ధిని నమోదుచేసినట్లు ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కెకరద్ వెల్లడించారు. బ్యాంకుల నిరర్థక ఆస్తుల నిష్పత్తి కూడా మెరుగుపడిందని, 14.6 శాతంనుంచి 5.53శాతానికి తగ్గిందని బ్యాంకుల పనితీరుక్రమేపీ మెరుగుపడిందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సంస్కరణలు బ్యాంకింగ్ రంగంలో మంచి ఫలితాలిచ్చాయన్నారు. బ్యాంకుల స్థిరాస్థి ప్రమాణాలు మరింత పటిష్టం అయ్యాయని, అదేవిధంగా ఎన్‌పిఎలు కూడా తగ్గినట్లు తెలిపారు. 2021:22 కాలంలో అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాలు 66,543 కోట్లు కాగా క్రమేపీ పెరుగుతూ ప్రస్తుతం 70,167 కోట్లరూపాయలు నికరలాభాలు మొదటి తొమ్మిదినెలల్లో ఆర్జించినట్లు తెలిపారు. అలాగే కేటాయింపులపరంగా నిష్పత్తి శాతం కూడా పెంచుకోగలిగాయన్నారు. 46 నుంచి 89.9శాతానికి కేటాయింపులు పెంచినట్లు తెలిపారు. ఇక మూలధన నిష్పత్తి ఆధారంగాచూస్తే 11.5 శాతంనుంచి 14.5శాతానికి చేరిందని అన్నారు. ఐడిబిఐ బ్యాంకును మినహాయించి ఇతర అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల మార్కెట్ విలువలు 2018లో 4.52 లక్షలకోట్లు ఉంటే 2022 డిసెంబరునాటికి 10.63 లక్షలకోట్లకు పెరిగినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. బ్యాంకులు గతంలో తక్షణ సవరణ కార్యాచయరణలో ఉండేవని ఆర్‌బిఐ ప్రవేశపెట్టిన ఈ పిసిఎ కార్యాచరణతో బ్యాంకులు మరింతగా మెరుగుపడినట్లు తెలిపారు. సమగ్ర వ్యూహాత్మక కార్యాచరణతోనే బ్యాంకులు మెరుగయ్యాయని, ఎన్‌పిఎలను పారదర్శ కంగా గుర్తించడం, పరిష్కారం, రికవరీ, పునఃమూలధనీకరణ, ఆర్థిక వాతావరణపరిస్థితుల్లో సంస్కరణలు తీసుకురావడంవల్లనే ప్రభుత్వరంగ బ్యాంకులు నేడు మెరుగ్గాపనిచేస్తున్నాయన్నారు. బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం గడచిన ఎనిమిదేళ్లుగా సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. రుణ క్రమశిక్షణ, బాధ్యాతాయుతమైన రుణమంజూరు, సుపరిపా లన మెరుగుపరచడం ద్వారా ఒక ఎత్తు అయితే టెక్నాలజీ, బ్యాంకుల విలీనం, బ్యాంకర్లలో విశ్వాసంతోపాటు కస్టమర్లలో కూడా విశ్వాసం పెంచడం వంటివిచేపట్టినట్లు తెలిపారు. కేంద్ర రవాణా హైవేశాఖల సమాచారం ప్రకారం మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, లక్షద్వీప్‌లను మినహాయిస్తే మొత్తం 30.48కోట్ల వాహనాలు నడుస్తుంటే వాటిలో 16.54 కోట్ల వాహనాలకు బీమా లేదని తెలిపారు. మొత్తం 36 ప్రభుత్వరంగ సంస్థలు లేదా అనుబంధ సంస్థలు, యూనిట్లు, జాయిం ట్‌వెంచర్లు, బ్యాంకుల్లో పెట్టుబడుల ఉపసంహారణకు ఆమోదం తెలిపింద న్నారు. మొత్తం 36 కేసుల్లో 33 కేసులను దీపమ్ పర్యవేక్షిస్తోందని, మూడు కేసులను సంబంధిత మంత్రిత్వశాఖలు చూస్తున్నట్లు తెలిపారు. దీపమ్ నిర్వహిస్తున్న 33 కేసుల్లో పది కేసులు పూర్తి అయ్యాయని, ఐదు ప్రభుత్వరంగసంస్థలు మూసివేతకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఒక కేసు ప్రస్తుతం లిటిగే షన్‌లో నిలిచిపోయింది. మరోకేసు కార్పొరేట్ దివాలా పరిష్కారప్రక్రియలో ఉంది. ఎన్సీ ఎల్టీలో కొనసాగుతున్నదన్నారు. మరో రెండు లావాదేవీలు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి వివరిం చారు. మరో 14 సంస్థల్లో లావాదేవీలు వివిధ దశల్లో ఉన్నాయని భగవత్‌కరద్ తెలిపారు. ఇతర ప్రభుత్వరంగ సంస్థలపై ప్రభుత్వం తన నియంత్రణలోనే ఉంచుకున్నదని పెట్టుబడుల ఉపసంహరణ మైనార్టీ వాటా విక్రయం మాత్రమే ఉంటుందని, సెబీ ఆమో దించిన పద్ధతులే అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఐపిఒ, ఆఫర్‌ఫర్‌సేల్, బైబాక్ షేర్లు వంటివి కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.



## అణుదాడికి సిద్ధంగా ఉండండి: కిమ్ జోంగ్ ఉన్

**ప్యాంగ్యాంగ్, మార్చి 20:** ఏ క్షణమైనా అణు ప్రతిదాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన సైనిక దళాలను ఆదేశించారు. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థ సోమవారం ధ్రువీకరించింది. ఉత్తరకొరియా సరిహద్దుల్లో అమెరికా-దక్షిణ కొరియా వ్యూహాత్మక దళాలు సంయుక్తంగా సైనిక విస్తరణ చేయడాన్ని తప్పుబట్టారు. ఇరు దేశాలు సంయుక్తంగా ఉత్తరకొరియా అణుదాడులను తిప్పికొట్టేలా సైనిక విన్యాసాలు నిర్వహించాక కిమ్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. మరోవైపు డమ్మీ అణువార్‌హెడ్‌తో ఉత్తరకొరియా ఆదివారం ఓ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. ఇది సుమారు 800 కిలోమీటర్ల దూరం ప్రయాణించి 800 మీటర్ల ఎత్తులో లక్ష్యాన్ని తాకింది. అణుదాడి ఎలా చేయాలనే అంశాన్ని పరీక్షించే క్రమంలో ఈ ప్రయోగం చేశారు. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితుల్లో అయిని కచ్చితంగా దాడి చేసేలా దళాల సంసిద్ధతకు ఇది ఉపయోగపడనుందని ఉత్తరకొరియా చెబుతోంది. అమెరికా దళాలు ఫ్రీడమ్ షీల్డ్ పేరిట చేపట్టిన సంయుక్త సైనిక విన్యాసాల్లో స్ట్రాటజిక్ బాంబర్లను వినియోగించడంతో ఉత్తరకొరియా అణుప్రతిదాడులపై దృష్టిసారించింది. ఇటీవల కాంలో అమెరికా-దక్షిణ కొరియాలు నిర్వహించిన అతిపెద్ద సైనిక విన్యాసాలు ఇవే. వీటిల్లో బి-1బి, ఎఫ్-3ఎ యుద్ధ వినామాలు పాల్గొన్నాయి. తాజాగా జరిగిన క్షిపణి పరీక్షకు కిమ్ తన కుమార్తె కిమ్ జుఏతో కలిసి హాజరయ్యారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ భయాందోళనలు

### 68.25 కోట్లకుపెరిగిన కేసులు: 68.19 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, మార్చి 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజాలతో సతమతం అవుతున్న ప్రపంచంలో ఇపుడు కొత్తకేసులు మరింత కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.19 లక్షలమంది చనిపోయారు. మరో 40,168 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.54 కోట్లవరకూ ఉన్నాయి. మరో 2.02 కోట్ల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.87 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్కోల మొత్తం 12.53 కోట్లకు బాధితులు పెరిగారు. 16.18 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 7413 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 12.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,515 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,187 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,65,226 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,623 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,66,911 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,498 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ ఉనానయి. మరో 1,26,656 మందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.


## ఒక్కరోజులో కరోనా కేసులు 917, మృతి ముగ్గురు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,96,338

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 917 కేసులు నమోదయ్యాయి.మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,96,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,59,182 మంది కోలుకోగా 6350మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,806కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,39,737కి చేరగా,79,90,001 మంది వరకు కోలుకున్నారు.1,48,428మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,422కి చేరింది.అందులో 67,59,031మంది కోలుకున్నారు.71,595మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,453కి చేరింది.అందులో 40,34,519 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,601కి చేరింది.అందులో 35,57,188 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## సహజీవన బంధాలను రిజిస్టర్ చేయాలంటూ పిటిషన్, సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 20:** సహజీవనంపై దాఖలైన ఓ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఆ సంబంధాలను రిజిస్టర్ చేసేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనలు రూపొందించాలంటూ చేసిన అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. అది తెలివి తక్కువ ఆలోచన అని పిటిషన్‌దారుపై మండిపడింది. కాల్ సెంటల్ ఉద్యోగి శ్రద్ధా వాకర్‌ను తన సహజీవన భాగస్వామి ఆఫ్తాబ్ పూనావాలా అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే రాణి అనే మహిళ సుప్రీంకోర్టులో ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన సిజెఐ జస్టిస్ డిజవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, పిటిషన్‌దారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌తో సహజీవనం చేసేవారికి భద్రత కల్పించాలని చూస్తున్నారా? లేదా అలాంటి బంధంలోకి ఎవరూ వెళ్లొద్దని కోరుకుంటున్నారా? అని కోర్టు ప్రశ్నించింది. సహజీవన బంధాలను నమోదు చేసుకుని కేంద్రం ఏం చేసుకుంటుంది? ఇది ఎంతటి తెలివితక్కువ ఆలోచన? ఇలాంటి ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసి కోర్టు సమయాన్ని వృథా చేస్తే జరిమానా విధించాల్సి ఉంటుంది. ఈ పిటిషన్‌ను మేం కొట్టేస్తున్నాం అని ధర్మాసనం స్పష్టం చేసింది.



**ఇక సీల్డ్ కవర్లు ఆపేద్దాం: ఒఆర్‌ఒపి కేసులో ఘాటుగా స్పందించిన సుప్రీం**

**న్యూఢిల్లీ, మార్చి 20:** అర్హులైన మాజీ సైనికులకు వన్ ర్యాంకు-వన్ పెన్షన్ (ఒఆర్‌ఒపి) బకాయిల గురించిన అభిప్రాయాలను సీల్డ్ కవర్‌లో సమర్పించడంపై సోమవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ సంప్రదాయానికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. 'మేం ఎటువంటి రహస్య పత్రాలు, సీల్డ్ కవర్లు, తీసుకోం. వ్యక్తిగతంగా నేను వాటికి వ్యతిరేకిని. న్యాయస్థానాల్లో పారదర్శకత ఉండాలి. ఈ కేసులో రహస్యం ఏముంది. మేమిచ్చిన ఆదేశాలు అమలు చేస్తున్నారు అంతేకదా. నేను ఈ సీల్డ్ కవర్ సంప్రదాయానికి ముగింపు పలుకుదామనుకుంటున్నాను.దీనిని సుప్రీంకోర్టు అనుసరిస్తే, హైకోర్టులు అదే బాటలో పయనిస్తాయి' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అటార్నీ జనరల్‌తో వ్యాఖ్యానించారు. ఎవరి జీవితానికైనా ప్రమాదం కలుగుతుందంటే, విశ్వసనీయ సమాచార మూలాల గురించి చెప్పేటప్పుడు ఈ పద్ధతిని అనుసరించవచ్చని సూచించారు. ఈ కేసుపై స్పందిస్తూ, బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వ ఇబ్బందిని కోర్టు గమనిస్తోందన్నారు. ఏప్రిల్ 30లోగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, అవార్డులు గెలుచుకున్న వారికి ఒకే ఇన్‌స్టాల్‌మెంట్‌లో బకాయిలు చెల్లించాలి. జూన్ 30 నాటికి 70యేళ్లపైబడిన పెన్షనర్లకు, అలాగే మిగతా అర్హులైన పెన్షనర్లకు మూడు వాయిదాల్లో ఫిబ్రవరి28,2024నాటికి ఆమొత్తాన్నిచెల్లించాలి అని వెల్లడించింది.

## కోచి రియల్‌ఎస్టేట్ కింగ్‌పై ఐటిశాఖ దాడులు


### తమిళనాడు,కేరళ,మహారాష్ట్ర, కర్ణాటకల్లో సోదాలు

**కోచి, మార్చి 20:** రియల్ ఎస్టేట్‌వ్యాపారి, ప్రముఖ వ్యాపారవేత్తపై పన్నుల ఎగవేత, నల్లధనం లావాదేవీలనిర్వహణ కింద ఆదాయపు పన్ను అధికారులు ఏకకాలంలో పలురాష్ట్రాల్లో ఆయన ఇల్లు ఆఫీసులపై దాడులు నిర్వహించారు. ఫారిస్ అబూబాకర్ రియల్‌ఎస్టేట్ వ్యాపారి. రియల్‌ఎస్టేట్ డీల్స్ మాటున ఆయన నల్లధనాన్ని చట్టబద్ధంచేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అలాగే లావాదేవీలద్వారా పన్ను ఎగవేతకు పాల్పడుతున్నట్లు ఐటిశాఖ అధికారులు చెపుతున్నారు. దీనితో ఏకకాలంలో కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటకల్లోని ఆయన ఆఫీసులపై దాడులు నిర్వహించారు. ఈ దాడులు ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభం అయ్యాయి. ఫారిస్ వ్యాపార లావాదేవీలను ముందు గుర్తించేందుకు ఈ సోదాలు ప్రారంభించాయి. ఫారిస్‌కు 92 కంపెనీల్లో వాటాలున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈ కంపెనీలున్నాయి. ఫారిస్‌కు కోచి, చెన్నైలలో కార్యాలయాలున్నాయి. కోయిలాండిలోని ఫారిస్ నివాసంపైనా ఐటి ప్రత్యేకబృందం దాడులునిర్వహించింది. కోచి, చెన్నై సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ వింగ్ ఫారిస్ కార్యాలయాలకు వెళ్లింది. కోచి, కోజికోడ్‌లలో ఈ తనిఖీలు ముమ్మరంచేసింది. శోభా డెవలసర్స్ త్రిసూర్‌లోను, చెన్నై ఫారిస్ ఆఫీసులోను, బెంగళూరు, ముంబయిలలో ఉన్న కార్యాలయాల్లో కూడా దాడులుజరిగినట్లు తెలిసింది. ఆఫీసుల్లో ఎలక్ట్రానిక్‌పరికరాలు, వివిధ కీలక పత్రాలను స్వాధీనంచేసుకున్నట్లు తేలింది. విభిన్న రాష్ట్రాల్లోని ఐటిశాఖ సమన్వయంతో ఈ దాడులునిర్వహించింది. ఎన్ఆర్ఐల పేరిట వివధ ప్రాంతాల్లో భూమిని కొనుగోలుచేసి రిజిష్టరుచేసాడు. పన్నుల ఎగవేతకే ఈ విధంగా చేసినట్లు తెలుస్తోంది. ఈ డీల్స్ అన్నీ కూడా విదేశాల్లో జరిగాయి. డాక్యుమెంట్లలో రిజిస్ట్రేషన్ సమయంలో భూముల విలువలు అత్యంత తక్కువగా చూపించాడు. దీనివల్ల భారీ మొత్తంలో పన్నులు ఎగవేసినట్లు తేలింది. ఎక్కువభూములు ఫారిస్ బినామీలకు విక్రయించినట్లు కూడా ఐటిశాఖ గుర్తించింది. త్రిసూర్ కేంద్రంగా ఉన్న రియాల్టీ కంపెనీకి కూడా ఈభూ ములు విక్రయించారు. దాడుల అనంతరం ఫారిస్‌ను విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అనేకసార్లు ప్రయత్నించినా ఆయన అందుబాటులోకి రాలేదని, ఆతని బంధువులను సంప్రదిస్తే ఆతడు చెన్నైలో ఉంటున్నట్లు తేలిందనిఐటి శాఖ తెలిపింది. ఆయన ఆఫీసు సిబ్బంది మాత్రం ఆయన లండన్‌లో ఉంటున్నట్లు తెలిపారు. ఇమెయిల్‌ద్వారా ఇంటరాగేషన్‌కు రావాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎంతమొత్తం భూములు దేశంలో కొనుగోలుచేసారన్న అంశంపై ఆయన్ను విచారించాలని చెపుతున్నారు. ఫారిస్‌కు కేరళ సిపిఎంనేతలతో మంచి సంబంధాలున్నాయి. ప్రతిపక్షాలు కూడా ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఆయనతో సన్నిహిత సంబం ధాలున్నాయని ఈ వివాదాస్పద బిజినెస్‌మ్యాన్‌పై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేసారు.

## ప్రధాని ఆవాస్‌యోజన పథకంలో భారీ కుంభకోణం

### మహారాష్ట్రలో ఔరంగాబాద్, పూణె, అకోలాల్లో ఇడి దాడులు

**న్యూఢిల్లీ, మార్చి 20:** మహారాష్ట్రలో అమలవుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో వెల్లువెత్తిన అవకతవకల్లో మనీలాండరింగ్‌జరిగిందన్న అభియోగాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తుచేపట్టారు. ఔరంగాబాద్‌లోజరిగిన ఈ అవకతవకలపై ఇడి నిఘా పెంచింది. పిఎంఎవై పథకం టెండర్ కేటాయింపుల్లోనే భారీ అవినీతిజరిగిందని,పలితంగా కోట్లాదిరూపాయలు దారిమళ్లిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇడి అధికారులు ఔరంగాబాద్, పూణె, అకోలాల్లో దాడులు నిర్వహించారు. ఔరంగాబాద్ మున్సిపల్‌కార్పొరేషన్ నమోదుచేసిన కేసుల ఆధారంగా ఇడి దర్యాప్తుచేపట్టింది. సమర్థ్ కన్‌స్ట్రక్షన్, అండ్ జెవి, ఎన్‌డో గ్లోబల్ ఇన్‌ఫ్రా సర్వీసెస్, జాగ్వార్ గ్లోబల్ సర్వీసెస్ వంటివాటిపై ఈ దాడులు జరిగాయి. బ్యాంక్ గారంటీగా 46.24 కోట్ల మొత్తానికిగాను వారు కేవలం 88.60 లక్షలు మాత్రమే జమచేసినట్లు తేలింది. సమర్థ్ కన్‌స్ట్రక్షన్‌కంపెనీ 19.22 హెక్టార్లకు టెండర్‌పొంది 120 హెక్టార్లకు విస్తరించిందని, ఎలాంటి కొత్త టెండర్‌ప్రక్రియలేకుండానే ఈ మొత్తంజరిగిందని తేలింది. ఇందుకు




సంబంధించి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కూడా సుమారు వెయ్యికోట్లవరకూ ఉందని ఈ మొత్తం దారిమళ్లిందన్న అభియోగాలపై ఇడి దర్యాప్తులుచేపట్టింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇందుకు సంబంధించిన ఆధారాలు సాధించినట్లు తెలిపింది. ఔరంగాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఉన్న టెండర్‌ఫైల్‌ను పరిశీలించినట్లు తేలింది. దరఖాస్తుదారునుంచే ఈ ఫైలును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా ఔరంగాబాద మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ కంపెనీలకు పూర్తి సహకారం అందిస్తున్నారని, టెండర్‌ప్రక్రియకు సంబంధించి అన్న కీలకపత్రాలను చేరవేసారని ఇడి నిర్ధారించింది.

# దేశానికి ఐకాన్‌గా టిటిడి మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్టు

## - పిహెచ్‌డిలు చేసేస్థాయికి తేవాలి టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న మానుస్క్రిప్ట్ ప్రాజెక్టు దేశానికే ఐకాన్‌గా తయారుకావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. ఇక్కడ స్కాన్‌చేసి భద్రపరిచిన మానుస్క్రిప్ట్‌పై పిహెచ్‌డిలు చేసే స్థాయికి



తీసుకుని రావాలని సూచించారు. పురావస్తుశాఖ నుంచి తెచ్చిన సుమారు 5,500 తాళపత్ర గ్రంధాల్లో ఇప్పటివరకు 3,370 తాళపత్ర గ్రంధాలు స్కాన్‌చేయడం జరిగిందన్నారు. ఇందులో 2,11,313 తాళపత్రాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. రెండునెలల్లో మిగిలిన గ్రంధాలను కూడా స్కాన్‌చేయడానికి అవసరమైన సాంకేతిక సహకారం, సిబ్బందిని ఇస్తామని ఇఒ వివరించారు. మానుస్క్రిప్ట్ ప్రాజెక్టు ప్రగతిపై సోమవారం ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో సమీక్షనిర్వహించారు. ప్రాజెక్టు ప్రగతిపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇక్కడ ప్రస్తుతం రోజుకు ఎన్ని తాళపత్రాలు స్కాన్ చేస్తున్నారు,తాళపత్రాలు శుభ్రపరచడం నుంచి తైలశోధన,స్కానింగ్ వరకు జరిగే వివిధ ప్రక్రియల గురించి ఇఒ తెలుసుకున్నారు. వేదాంతం, పురాణాలు,కావ్యాలు ,జ్యోతిష్యం తదితర అంశాలకు సంబంధించిన తాళపత్ర గ్రంధాలు ఉన్నాయని అధికారులు వివరించారు. ఇవి జాతిసంపద అని, జాగ్రత్తగా స్కాన్‌చేసి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా తెలుగులో తర్జుమాచేయాలని ఇఒ ధర్మారెడ్డి సూచించారు. ఈ పుస్తకాల ఆధారంగా పిహెచ్‌డి చేయడానికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించి.పిహెచ్‌డిలు ప్రదానం చేసే ఏర్పాటుచేయాలన్నారు. దేశంలో ఇంకా ఎక్కడ మానుస్క్రిప్ట్స్ ఉన్నాయో తెలుసుకుని వాటిని సేకరించి స్కాన్‌చేసి భద్రపరచ గలిగితే పరిశోధకులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సనాతన జవన్ ట్రస్ట్ సహకారంతో టిటిడి ఆధ్వర్యంలో వేదవిశ్వవిద్యాలయంలో పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రాజెక్టుకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తేవాలని ఇఒ ధర్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ సమీక్షలో టిటిడి జెఇఒ సదాభార్గవి, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, మానుస్క్రిప్ట్ ప్రాజెక్టు డిప్యూటీ ఇఒ విజయలక్ష్మి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్ పాల్గొన్నారు.



# సభలో ఇది దుర్దినం

## తాను గౌతమ బుద్ధుడిని కాదని సిఎం వ్యాఖ్య

## సభలో గీత దాటితే ఆటోమేటిక్ సస్పెన్షన్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో సోమవారం అవాంఛనీయ,అనుచిత పరిస్థితులు నెలకున్నాయి.అసెంబ్లీలో నేడు చోటు చేసుకున్న పరిణామాల నడుమ పార్లమెంటరూల్ 374ఎ,2001 ప్రకాశం సభ్యులు స్పీకరు పోడియం ఎక్కి నిరసన వ్యవక్తం చేస్తే ఆ సభ్యులకు మూడు సెషన్ల సస్పెన్షన్ వర్తిస్తుందని తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.టీడీపీ శాసనసభ్యులను బడ్జెట్ సమావేశాలు ముగిసెంత వరకు శాసనసభనుంచి సస్పెండ్ చేసారు.ఇక కొత్త రూలింగ్‌కు ముందు ఏకంగా శాసనసభపతిపైనే దురుసుగా,ప్లకార్డులు అడ్డుపెట్టి నివ్వెరపోయే పరిస్థితికి తెలుగుదేశం పార్టీ సభ్యులు తీసారు.ఈ క్రమంలో ఆయనకు మద్దతుగా వైకాంగ్రెస్ సభ్యులు చేరుకోవడంతో సభలో గందరగోళం నెలకుంది.సభలో జీవో నెంబరు1 రద్దు చేయాలని,ఆ అంశంపై వాయిదా తీర్మానం కోరుతూ టీడీపీ సభ్యులు బాలవీరాంజనేయస్వామి,గోరంట్ల బుచ్చయ్య స్పీకరుపోడియంపైకి ఎక్కారు ప్లకార్డులు ప్రదర్శించారు.మరి కొంత మంది టీడీపీ సభ్యులు స్పీకరు పోడియం వద్ద నున్న కాగితాలను చించి ఆయనపై వేసారు.స్పీకరు ముఖానికి అడ్డుగా ప్లకార్డు వున్న దశలో వైకాంగ్రెస్ సభ్యులు ఎలీజా,టీజెఆర్ సుధార్‌బాబు, వెల్లంపల్లి శ్రీనివాస్ స్పీకరు దగ్గరకు చేరుకున్నారు.ఆయనకు అడ్డుగా వున్న ప్లకార్డును పక్కకు నేడుతున్న ఈ క్రమంలో తెలుగుదేశం,అధికార సభ్యుల నడుమ మధ్య వాగ్వాదం,తోపులాట ఘర్షణ చోటు చేసుకుంది.ఈ పరిస్థితుల నడుమ స్పీకరు తమ్మినేని వారిస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ,తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు.అధికార పార్టీ సభ్యులు తోసివేయడం వలన తాము కింద పడ్డామని ఏకంగా స్పీకరే తమపై దాడి చేసారంటూ ఆయనపైకి తొలుత తోసుకుని వెళ్ళిన బాలవీరాంజనేయస్వామి,గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు.ఓ దళిత ఎంఎల్ఎ అవమానిస్తారా అంటూ బిగ్గరగా కేకలు వేసారు.ఇదే సందర్భంలో వైకాంగ్రెస్ సభ్యులు ఎలీజా.సుధాకర్‌బాబులపై టీడీపీ సభ్యులు మూకుమ్మడిగా దాడి చేసారని ఆ పార్టీ మంత్రులు ఆరోపించారు. దళిత సభ్యులను అవమానపరిచింది టీడీపీ సభ్యులేనన్నారు.ఈ దాడిలో తన ముంజేతికి దెబ్బతగిలినట్లు సుధాకర్‌బాబు తెలిపారు.ఆయన చేతిపై నెత్తురుతో కూడిన పచ్చి గాటు కన్పించింది.ఈ పరిస్థితుల నడుమ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు ఆదిమూలపు సరేష్,అంబటిరాంబాబు,ఆర్కె రోజా,విడదల రజనీలు ఘటనతో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.అత్యంత దుర్మార్గంగా టీడీపీ సభ్యులు సభాలోకి రానని బింకాలు పలికిన తమ పార్టీ ఎంఎల్ఎలతో అల్లరి చేయిస్తున్నాడని మండిపడ్డారు,ఆఖరికి సిగ్గులేకుండా,రాక్షసత్వంగా స్పీకరుపై తెలుగుదేశం సభ్యులతో దాడి చేయించేందుకు ప్రయత్నించారని అభియోగించారు.వారు సభలో ఉండటానికి వీలులేదని ఈ సమావేశాలు ముగిసే వరకు సభలోనికి రానివ్వద్దొని స్పీకరును కొరారు.ఆదిమూలపు సురేష్ వారిని దురాగాతాలకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని కోరారు.సభలో జరిగింది ప్రజలకు తెలియాలని,కేమేరాలో వున్న వాస్తవాలను బయటపెడితే టీడీపీ నేతల బండారం బయట పడుతుందని వైకాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు.ఈ సందర్భంలో స్పీకరు తమ్మినేని ఉద్వేగ భరింతగా మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే అయ్యదేవర కాళేశ్వరరావు వంటి పెద్దలు స్పీకరుగా నిర్వహించిన శాసనసభలో తనపై టీడీపీ సభ్యులు ప్రవర్తించినంత అనుచితంగా ఎవ్వరు ప్రవర్తించలేదన్నారు. సభా స్పీకరుగా తాను బాధ్యతలను స్వీకరించిన దగ్గర



నుంచి చంద్రబాబు ఆయన అనుచరగణం ఎలా వ్యవహరిస్తున్నారో గమనిస్తే,వారి ఎటువంటి ఆలోచనా విధానంలో ఉన్నారో అర్థమవుతుందన్నారు.పార్లమెంటు నుంచి వచ్చిన సభా సంప్రదాయాలనే ఏపీ శాసనసభలోను అనుసరిస్తున్నామన్నారు.ఎమ్మెల్యేల దాడి ఘటనపై మాట్లాడుతూ తన స్పీకరుగా అనే దృష్టితో కాకుండా బలహీనవర్గాలకు చెందిన వ్యక్తిగానే టీడీపీ వాళ్ళు చూస్తున్నా రన్నా రు. అయిన ప్పటికి తాను పట్టించుకోలేదని ఎంతో సహనంతో ఉన్నా రన్నారు. వాళ్ళ ప్ల కార్డులు చించి., నా టెబు ల్‌పై కాగితాలే ముక్కలు చేసి మీద వేస్తే పువ్వులుగా భావించానన్నారు. వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు ప్రశ్నించినందుకు రోజమ్మను స ంవత్సరం సభనుంచి బహిష్కరించారన్నారు,అప్పుడు అది ప్రజా స్వామ్యా అని ప్రశ్నించారు..తాను టీడీపీ సభ్యుల ప్రవర్తనావళిని భరిస్తున్నా అన్నారు.తనలో గౌతమబుద్ధుడు లేదని ఎప్పుడు సహనంతో ఉండలేనన్నారు.సీనియర్లు అంటూ అనుచితంగా ప్రవర్తిస్తారా! శాసనసభలో ఎప్పుడు లేదు ఎస్సీ అనేపదం ఆరోపణల కోసం వాడతారా ? ఇదేమి పరిస్థితి. టీడీపీ సభ్యులు సభలో ఆందోళన చేస్తే ఎవ్వరికి అభ్యంతరం లేదు,స్పీకరును అవమాన పరుస్తారా,పోడియంపై వచ్చి గందరగోళం సృష్టిస్తారా ? అని ప్రశ్నించారు.సభలో రాముడి లాంటి నేత జగన్ ఉన్నారని, రావణాసురులను ఎలా సంహరించాలో తనకు తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తన కూర్చొని కుడా లాగి వేయాలనుకోవడం,వెనుక నుంచి వేళ్ళలో,ముంచేతులతో గుద్దడం ఏమిటన్నారు.

ఇదేనా మీ సంస్కారం సీనియార్టీని అని ప్రశ్నించారు.తప్పిదాలు చేసి జనానికి కట్టుకథలు విన్పిస్తారా! అని ప్రశ్నించారు.ఆయన మాట్లాడుతున్న సందర్భంలోనే పూలపై కూర్చుని ఆందోళన చేస్తున్న టీడీపీ సభ్యులను సస్పెండ్ చేసినందున మార్షల్స్ బయటకు పంపించేసారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే అధికారుల బదలీలు

## - గుంతకల్లు డిసిఎంగా జి.సోమశేఖర్‌నాయుడు

## - గుంటూరు డిసిఎంగా కమలాకర్‌బాబు

**గుంతకల్లు రైల్వే, మార్చి 20 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దక్షిణ మధ్య రైల్వే వాణిజ్య రవాణా శాఖల్లో పని చేస్తున్న పలువురు సహాయ అధికారులకు సీనియర్ స్కేల్ పదోన్నతి కల్పించి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు పోస్టింగ్ చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. గుంతకల్లు డిసిఎంగా పని చేస్తున్న కెరాజేంద్ర ప్రసాద్ అమరావతిలోని రైల్వే క్లైమ్స్ ట్రిబ్యూనల్ సహాయ రిజిస్ట్రార్‌గా డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఆయన స్థానంలో ఖాళీగా ఉన్న గుంతకల్లు డిసిఎంగా, విజయవాడ డివజన్‌లో డిసిఎంగా పని చేస్తున్న జి.సోమవేఖర్‌నాయుడు, గుంతకల్లు డివిజన్‌కు డిసిఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో విజయవాడలో ఎసిహెచ్-1గా నపిచేస్తున్న మహ్మద్ అలీఖాన్‌కు సీనియర్ స్కేల్‌పదోన్నతి కల్పించి విజయవాడ డిసిఎంగా నియమించారు. అలాగే గుంటూరు డివిజన్‌లో ఎసిఎంగా పని చేస్తున్న కె.కమలాకర్‌బాబుకు డిఎంగా పదోన్నతి కల్పించి గుంటూరులోనే సర్దుబాటు చేశారు. జోనల్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యాలయంలో ప్రన్సిపాల్ సిసిఎం కార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్‌బిబి రామారావును సికింద్రాబాద్ డివిజన్‌లో డిసిఎం-1గా, సికింద్రాబాద్ డివిజన్‌లో ఎటంగా పని చేస్తున్న శుభం జైన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌లోనే డిఓఎం (గూడ్స్)గా పోస్టింగ్ ఇచ్చారు.

# వేడుకగా కోదండరాముని ధ్వజారోహణం

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ప్రసిద్ద కోదండరామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా మొదలయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం 9.20గంటల నుంచి 9.32గంటల మధ్య మేషలగ్నంలో ధ్వజారోహణఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో ఉన్న ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు, భక్తులగోవిందనామస్మరణ, రామనామ జపముల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపజేశారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోబాటు సమాజ శ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహద పడుతుందని అర్చకులు తెలిపారు.



కంకణభట్టార్ ఆనందకుమారదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ధ్వజారోహణంతో మొదలైన కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు 28వతేదీ వరకు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ మోహన్ ,ఆలయ అర్చకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం వేడుకగా సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు.

# గుంటూరు రైల్వే పనులకు రూ.125 కోట్లు విడుదల

## ఎంపి గల్లా జయదేవ్

**గుంటూరు, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పథకంలో గుంటూరు రైల్వే పనులకు రూ.125కోట్లు విడుదలపై గుంటూరుఎంపి గల్లా జయదేవ్ హర్షం వ్యక్తంచేశ్వారు.. సికింద్రాబాద్, నంద్యాల, విజయవాడ,తెనాలి నాలుగు వైపుల నుంచి గుంటూరు జంక్షన్ ద్వారా ట్రాఫిక్‌ను ఎదుర్కోవటానికి ప్రస్తుతం ఉన్న అడ్డంకులను నివారించటానికి గుంటూరు రైల్వేస్టేషన్ పునర్నిర్మించటానికి రూ.125 కోట్లు మంజూరు చేసినందుకు గుంటూరు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రకటనలోపేర్కొనానరు.. 2022-23 సంవత్సరానికి కేంద్రం మంజూరు చేసిన నిధులకు గానుకేంద్ర ఆర్థికమంత్రికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ప్యాసింజర్ రైళ్లకు, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు, మరియు గూడ్స్, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా 24 గటలు మెరుగుపరచటానికి రైల్వే ఫ్లాట్‌ఫామ్స్ కోసం ఈనిధులు అవసరమవుతాయని పేర్కొనానరు.. రైల్వే గుంటూరు స్టేషన్‌తోపాటు మంగళగిరి స్టేషన్‌ను అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాన్ని లక్ష్మీ నరసింహస్వామి భక్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గుంటూరు, దాని పరిసర ప్రాంతాల ప్రజలకు సౌకర్యాలు వినియోగించుకునేలా నిర్ణీత కాలవ్యవధిలో పై పనులను పూర్తిచేయాలని తాను రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

# అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సిఎం జగన్ వైద్య సహాయం

**జగ్గయ్యపేట, మార్చి 20, ప్రభాతవార్త :** అంతుచిక్కని వ్యాధితో వైద్యసహాయం కోసం నిరీక్షిస్తున్న ఇరువురు చిన్నారులకు సిఎం జగన్మోహనరెడ్డి అభయం మిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన రంగుల పనిచేసుకుంటే జీవించే గాదే సురేష్-గాయత్రి దంపతుల ఇరువురు చిన్నారులు వేదశ్రీ దుర్గ (12), లాస్య ప్రియ (8) పుట్టుకతోనే అంతుచిక్కని (కంజెనిటికల్ మైస్తేనియా సింద్రోమ్) వ్యాధితో బాధపడుతున్నారు. వెయ్యిమందిలో ఎక్కడో ఒకరికి సంభవించే ఈవ్యాధి నిర్మూలన సాధ్యం కాదని, మెడిసిన్స్ ద్వారా వ్యాధని నియంత్రించవచ్చునని మల్టీస్పెషాల్టీ హాస్పటల్స్ వైద్య నిపుణులు చెప్పటంతో నెలకు దాదాపు రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు వ్యయంచేస్తున్న ఈచిన్న కుటుంబం ఆర్థిక సమస్యలతో అల్లాడుతోంది. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను బాధిత కుటుంబంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆదివారం కలుసుకుని వారి నిస్సహాయత, ఆర్థిక దుస్థితి గురించి విన్నవించారు. ఇందుకు సిఎం స్పందించి తక్షణ



వైద్య సహాయం అందిస్తామని హామీ ఇవ్వటంతో ఉదయభానుతోపాటు బాలికల తలిదండ్రులు సంతోషపడ్డారు. బాధల్లో, కష్టాల్లోవున్న వారిని ఆదుకునేందుకు సిఎం జగన్మోహనరెడ్డి మానవత్వంతో స్పందిస్తున్నారన్నారు.

# జూన్‌నెల శ్రీవాణి టిక్కెట్లు -23న ఆర్జితసేవా టిక్కెట్లు -24న అంగప్రదక్షణ, వృద్ధులుదివ్యాంగుల టోకెన్లు

**తిరుమల,మార్చి 20పభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న 2023జూన్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధా నంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్‌లైన్‌విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. మంగళవారం సాయంత్రం 3గంటలకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు, 23న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేస్తున్నారు. ఆర్జితసేవాటిక్కెట్లు కల్యాణో త్సవం, డోలో త్సవం, ఆర్జితబ్రహ్మోత్సవాలు ఉంటాయన్నారు.



# విఐటిలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు

**చెన్నై, మార్చి 20 ప్రభాతవార్త :** వీఐటీ ఏపిలో స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఎస్ఈఎన్ఎస్ఈ) మరియు ఐట్రిపుల్‌ఈ (ఐఈఈఈ) సంయుక్త నిర్వహణలో మూడవ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సిగ్నల్ ప్రాసెసింగ్ (ఏఐఎస్‌పి 23) మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు ఈ సదస్సు మార్చ 18,19,20 తేదీల్లో విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో జరిగింది. వివిధ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, అధునాతన సాంకేతికత, సిగ్నల్ ప్రాసెసింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాల పాత్రలపై ఈ సదస్సులో చర్చించారు ఆధునిక సమకాలీన ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సిగ్నల్ ప్రాసెసింగ్ వినియోగం ఎలక్ట్రానిక్స్ మరియు రోబోటిక్స్ రంగాలలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా 200 మంది ఔత్సాహిక పరిశోధకులు, రీసెర్చ్ స్కాలర్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్‌పి జనరల్ చైర్‌పర్సన్ డాక్టర్ బప్పదిత్య రాయ్ స్వాగతం పలికారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, డీన్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఐఐఈ చైర్‌పర్సన్ డాక్టర్ అతుల్ నేగి, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు సిగ్నల్ ప్రాసెసింగ్ ప్రాముఖ్యతను తెలియజేశారు.

# ఉగాది పర్వదినాన దాస్‌కా ధమ్కీ చిత్రం విడుదల

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగుప్రజల నూతన సంవత్సరాది ఉగాది పర్వదినం 22న(రేపు)బుధవారం తాను నిర్మాతగా,దర్శకత్వం,నటుడుపాత్ర పోషించిన "దాస్ కా ధమ్కీ"చిత్రం విడుదల అవుతుందని నటుడు విశ్వక్‌సేన్ తెలిపారు. చిత్రం విడుదలకు ముందు, విడుదలైన తరువాత తిరుమలకు వచ్చి దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడం పరిపాటిగా వస్తుందన్నారు. ఇదే ఆనవాయితీని పాటిస్తూ సోమవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# జీరో స్పాడ్ పై రైల్వే మజ్దూరు యూనియన్ సమరశంఖం

## - కుటుంబాలతో హాజరైన రన్నింగ్ సిబ్బంది

**గుంతకల్లు రైల్వే, మార్చి 20 ప్రభాతవార్త** రైల్వే యాజమాన్యం ఇటీవల కాలంలో కఠినంగా అమలు చేస్తున్న జీరో స్పాడ్ విధానంపై దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ సమరశంఖం పూరించి ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 03, 04 తేదీల్లో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగిన అఃల భారతరైల్వే కార్మిక సమాఖ్య వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా, కోశాధికారి శంకర్రావులు ఇచ్చిన పిలుపు మేరకు, అధిక సంఖ్యలో రైల్వే రన్నింగ్ సిబ్బంది తమ తమ కుటుంబాలతో గుంతకల్లు రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని గుంతకల్లు, రేణిగుంట, తిరుపతి, నందలూరు, గుత్తి తదితర ప్రాంతాల్లో జరిగిన నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డివిజనల్ కార్యదర్శి విజయకుమార్, అదనపు డివిజనల్ కార్యదర్శిలు మస్తాన్ వలీ, కెఎండి గౌస్‌లు మాట్లాడుతూ.. రైల్వే రన్నింగ్ సిబ్బందిపట్ల యాజమాన్యం అవలంభిస్తున్న కక్ష సాధింపు చర్యలకు వీడనాడని పక్షంలోరాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రాణాంతక కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో ప్రపంచమంతా లాక్‌డౌన్‌లో ఉన్న సమయంలోరన్నింగ్ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నిర్విరామంగా కృషి చేసిన సేవలను యాజమాన్యం విస్మరించడం శోచనీయమన్నారు.

లాక్‌డౌన్‌లో దేశ ప్రజలంతా ఇళ్లకే పరిమితం అయిన సమయంలో రన్నింగ్ సిబ్బంది శ్రామిక రైళ్లను, ప్రత్యేక రైళ్లను, సరుకు రవాణా రైళ్లను, దూద్ దురంతో ప్రత్యేక రైళ్లు నిర్వహించి, ఇటు ప్రజలకు, రైల్వే ఆర్థికాభివృద్ధికి అందించినసేవలను దేశ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. రన్నింగ్ సిబ్బందే లక్ష్యంగా క్యాబ్‌లలో కెమెరాలను అమర్చడం, తగినంతగా విశ్రాంతి కల్పించకుండా పని గంటలు పెంచడం, తగదన్నారు.

# గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి దంపతులకు డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కారం

**పరమానంద్ జా గ్గయ్యపేట, మార్చి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులకు కలకత్తాకు చెందిన డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కారానికి (2022) ఎంపికయ్యారు. ఈనెల 22వ తేదీన నేపాల్ తొలి ఉపాధ్యక్షులు పరమానంద్ జా బలుసుపాడు శ్రీగురుధామ్‌కు స్వయంగా విచ్చేసి అవార్డును ప్రధానం చేయనున్నారు. శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18వ తేదీన కలకత్తాలో జరుగాల్సిన అంతర్జాతీయ అవార్డు ప్రధానోత్సవానికి వెంకటరమణ దంపతులు హాజరుకాలేకపోవటంతో అవార్డు ప్రదాతలు స్వయంగా పరమానంద్ జాతో కలిసి బలుసుపాడు శ్రీగురుధామ్‌కు విచ్చేసి అవార్డును బహూకరించనున్నారు. ఫౌండేషన్ ప్రతినిధి ప్రదీప్ కన్నల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో విశిష్ట వ్యక్తులుగావున్న మందేష్ భగవత్, శ్రీకల్కిభగవాన్, శ్రీవికాస్ డి పాండ్‌లతోపాటు పలువురు మాతాజీలు కూడా ఈవేడుకకు హాజరుకానున్నారు. రెండున్నర దశాబ్దాలకు పైగా శ్రీగురుధామ్ ధర్మక్షేత్రం వేదికగా శ్రీశివానందగురు ట్రస్టు ఆధ్వర్యంలో విశేషమైన ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక సేవలు అందిస్తున్న వెంకటరమణ-వసంతలక్ష్మి దంపతుల ఔన్నత్యాన్ని గుర్తించిన సంస్థ అవార్డును ప్రకటించటంతోపాటు వ్యయప్రయాసలకోడ్చి విశిష్ట అతిథులతో కలిసి వారే స్వయంగా బలుసుపాడు విచ్చేసి అవార్డు అందజేయటంపట్ల ఆ సంస్థ ఉన్నత భావాలకు పరవశిస్తూ ఈప్రాంత ప్రజల తరపున పరమానంద్ జాకు మన దేశం తరపున విశేష స్వాగతం పలికేందుకు శ్రీశివానందగురు ట్రస్టు నిర్ణయించింది. ఈనెల 22వ తేదీ ఉగాది పర్వదినాన ఉదయం గం.9లకు బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలోగల కైలాసగిర మండపంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీశివానందగురు ట్రస్టు ప్రతినిధులు వెల్లడించారు. కుల, మత, ప్రాంతాలతో నిమిత్తం లేకుండా ఔత్సాహికులందరూ ఈకార్యక్రమానికి అతిధులుగా విచ్చేసి, అవార్డు ప్రధానోత్సవంలో భాగస్వాములు కావచ్చునని ట్రస్టు ప్రతినిధులు పేర్కొన్నారు.



# వెంకన్న సేవలో తెలంగాణా పోలీస్‌కార్పొరేషన్ చైర్మన్ దామోదారం

**తిరుమల,మార్చి20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం తెలంగాణా పోలీసుకార్పొరేషన్ చైర్మన్ దామోదరం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికి చేరుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇంద్రకీలాద్రిపై శోభకృత్ నామ సంవత్సర ఉత్సవాలు

## - దుర్గమ్మకు డైమండ్ బొట్టు, నత్తు మరియు బులాకీలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 20, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానములో బుధవారం శ్రీ శోభకృతు నామ సంవత్సరే ఎఉగాది" పర్వదినము పురస్కరించుకొని 22 నుండి 31వరకు వసంత నవరాత్రోత్సవాల్లో 22న మల్లెపూలు మరియు మరువం, 23న కనకాంబరాలు మరియు ఎర్ర గులాబీలు, 24న తెల్ల చామంతి మరియు ఇతర పువ్వులు, 25న మందార పూలు మరియు ఎర్ర కలువ పూలు, 26న తెల్లజిల్లేడు, మారేడు, తులసి, మరువం, దవళం, 27న కాగడా మల్లెలు, జాజులు మరియు మరువం, 28న ఎర్ర తామరలు, ఎర్ర గన్నేరు, సన్నజాజులు, 29న పసుపు చామంతి మరియు సంపెంగలు, 30న కనకాంబరాలు మరియు ఎర్రగులాబిలతో ప్రత్యేక పుష్పార్చనలు' నిర్వహించుటకు నిర్ణయించడమైనది. ఈ ఆర్జిత సేవలో పాల్గొనుటకు దంపతులకు రూ.2,500/-లు చెల్లించి ఉదయం 9 గంటలకు సేవలో పాల్గొనాలని, దంపతులకు శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి శ్రీచక్రపీఠం, పెద్ద లడ్డు-1 అందచేయబడుతుంది.22న తెల్లవారురఝాము 3గంటలకు అమ్మవారికి సుప్రబాత సేవ, ఉపాయాలలోని దేవతామూర్తులకు"స్నపనాభిషేకం' అనంతరం అలంకారం, అర్చన, నివేదన హారతి తదుపరి ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభం, ఉదయం 9.30 గం॥లకు వసంత నవరాత్రుల కలశ స్థాపన, తదుపరి చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మి గణపతి మందిరము వద్ద ప్రత్యేక పుష్పార్చనలు ప్రారంభం, మధ్యాహ్నం 3 గంటలకు ధర్మపదం వేదికపై పంచాంగ శ్రవణం, సాయంత్రం 4 గంటలకు రుద్రహోమ యాగశాలలో మండప పూజ, అగ్ని ప్రతిష్టాపన, సాయంత్రం 6 గంటలకు శ్రీ మల్లిఖార్జున మహా మండపం నుండి వెండి రథోత్సవం, 23 నుండి 30వరకు ప్రత్యేక పుష్పార్చనలు, 29న ఉదయం 9 గంటలకు క్షేత్రపాలక ఆంజనేయ స్వామివారికి అభిషేకం మరియు ఆకు పూజ, 30న ధర్మపదం కళావేదికపై ఉదయం 10.30 గంటలకు శ్రీరామ నవమి, 31 ఉదయం 11 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం, ఉగాది పర్వదినం రోజున సాయంత్రం 5.30 గంటలకు శ్రీ మల్లిఖార్జున మహామండపం నుండి ప్రారంభమైన వెండి రథోత్సవం కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి, కోమలవిలాస్, రమణయ్య కూల్‌డ్రింక్స్, రథంసెంటర్ మీదుగా శ్రీ మల్లిఖార్జున మహామండపానికి చేరుకుంటుందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, వారితోపాటు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆలయానికి రాగా వారికి చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతించగా, మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అమ్మవారికి 18 గ్రాముల డైమండ్ బొట్టు, నత్తు మరియు బులాకీలను బహుకరించారు. వీరికి అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్ అమ్మవారి ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.



# 28, 29 తేదీల్లో జంతర్‌మంతర్ వద్ద బిసిల ఆందోళన - ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన

**గుంటూరు, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా జరిగే జనగణలో ఓబిసి కులగణన చేపట్టాలని , చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 28న మహాధర్నా , 29న బిసిల జనగణన దీక్షను చేపట్టాలని నిర్ణయించినట్టు ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు.. బిసి కులగణన చేపడతామని మాట ఇచ్చిన భాజపా ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించినందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలు భాజపా పాలనలో బిసిల సంక్షేమం కోసం కేంద్రం చేసింది శూన్యం అన్నారు. కేంద్రంలో కనీసం ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖపెట్ట లేదని అన్నారు.

అన్ని వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచినా బిసిలకుమాత్రం పెంచటం లేదని అన్నారు. చట్టసభల్లో బిసిలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

# గడీల పాలన పోవాలి.. ప్రజారాజ్యం రావాలి



పిప్రి ప్రాంతంలో ఐదో రోజు కొనసాగుతున్న భట్టి పాదయాత్ర

- 40 యేళ్లుగా ప్రాతినిధ్యంలేని పిప్రి ప్రాంతం నుండి భట్టి పాదయాత్ర
- హడావిడి, ఆర్భాటాలు లేకుండా జనంలో ఒకడిలా నడక

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర 5వ రోజుకు చేరింది. ఆదిలాబాద్ జిల్లా పాదయాత్ర ముగించుకుని సోమవారం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం జామ్గాం, జైనూర్ పవర్ గూడ, ఉసేగాం, పోచంలొద్ధి, జామ్నీ గ్రామాల్లో పాదయాత్ర కొనసాగింది. భట్టి విక్రమార్క గిరిజనులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. వారసత్వంగా వస్తున్న భూములను పేరు మార్చు కోవడం కోసం 4000 లంచం అడుగుతున్నారని, అడవి బిడ్డలమైన మమ్మల్ని అడువుల్లోకి పోనివ్వడం లేదని పెళ్లిళ్లకు ఇతర శుభాకార్యాలకు చిన్న పందిరి కూడా వేసుకోనివ్వడం లేదని, వేస్తే జరిమానాలు విధిస్తున్నారని వారు గోడు వెళ్లబోసుకున్నారు. మిషన్ భగీరథ ట్యాంకులు కట్టి బిల్లులుతీసుకుని పోయారని, నల్లాలు మాత్రం బిగించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు ఆరు నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదంటూ ఖానాపూర్ నియోజకవర్గం బోయ గూడ ప్రజలు కన్నీళ్లతో, తమ కష్టాలను భట్టి విక్రమార్క ముందు ఏకరవు పెట్టారు. దానికి స్పందించిన భట్టి అడవి మన హక్కు మన సంస్కృతి మన సాంప్రదాయం, వీటిని ఆపేదెవడు వచ్చేది కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజాప్రభుత్వమే అప్పుడు మీకు భూములు వస్తాయి, నీళ్ల వస్తాయని గ్రామస్థులకు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.

**హుషారుగా, హడావిడి....ఆర్భాటాలు లేకుండా...**

ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్తూ...ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ...ప్రతి గుండెను తడుతూ... అందరికీ భరోసా ఇస్తూ, సామాన్యులకు చేరువుగా, ప్రతి గడపను తాకుతూ, ప్రతి ఒక్కరి గోడు వింటూ... మీ కోసమే వచ్చాను, మీకు అండగా ఉంటా.. అని ధైర్యం కల్పిస్తూ. మరోసారి నాటి వైఎస్ఆర్ పాదయాత్రను గుర్తు తెచ్చేలా కాంగ్రెస్ పార్టీ క్యాడర్లో ఉత్సాహాన్ని నింపుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న పాదయాత్ర ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, అమాయక ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని ప్రజలకు నేరుగా వచ్చిన ఈ అవకాశం వారు చెపుతున్న సమస్యలను వింటూ వారికి రేపటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలను తీరుస్తాము అని భరోసా ఇస్తూ..మీకు నేను అండగా ఉంటా, మీ సమస్యలను తీర్చే వరకు నేను పోరాటం చేస్తా అని వారికి ధైర్యం కలిపిస్తూ భట్టి యాత్ర కొనసాగిస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేక నలభై ఏళ్లు, అలాంటి ప్రాంతం నుండి యాత్రను మొదలు పెట్టడం అనేది నిజంగా రాజకీయంగా సాహసమే అని చెప్పాలి, కానీ భట్టి విక్రమార్క గురించి తెలిసిన వారు చెప్పే మాటలు వింటే ఆయన రాజకీయ ప్రస్థానం మొత్తం సాహసమే అంటారు. నాడు మండు వేసవిలో వైఎస్సార్ పాదయాత్ర మొదలు పెట్టి దేవేళ్లలో ప్రారంభమైన రోజు వరుణుడు కరుణించాడు అలాగే భట్టి విక్రమార్క పాదయాత్ర మొదలు పెట్టిన పిప్రిలో కూడా వరుణుడు ఆశీర్వదించడంతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్నది అని యావత్ తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పదునైన కవిత్వ చిరునామా డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్

**- ఉగాది జాతీయ పురస్కారంతో సత్కరించిన సిబిఐ పూర్వ జెడి వివి లక్ష్మీనారాయణ**



ఉద్దండం చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ తదితరులు

**అనంతపురం, మార్చి 20 ప్రభాతవార్త బ్యూరో :** సమాజాన్ని ప్రభావితం చేసే రచనలు చేస్తున్న యువ కవి డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ పదునైన కవిత్వానికి చిరునామా అని సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ ప్రశంసించారు. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో బెంగుళూరులోని కళ్యాణ్ నగర్ ఇండో ఏషియన్ విద్యా సంస్థల సెమినార్ హాలులో శోభకతు నామ ఉగాది జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ సంభ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం నాగారెడ్డిపల్లికి చెందిన యువ కవి తెలుగు పరిశోధకుడు డా.ఉద్దండం చంద్రశేఖర్‌ను ఉగాది జాతీయ పురస్కారం- 2023 ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ జెడి మాట్లాడుతూ.. వెన్నెల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో 100 సాహితీ సభలు నిర్వహించి

## ప్రేమ పేరుతో వేధింపులు.. యువతి ఆత్మహత్య

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసిన కారణంగా మరో యువతి ఆత్మహత్య, సోమవారం చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మృతి వివరాల్లోకి వెళితె మార్చి 18వ తేదిన సాయంత్రం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎంబడి సాయిష్మా అనే అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నలిమెల వినయ్ కుమార్ కొంతకాలంగా ప్రేమ పేరుతో, పెళ్లి చేసుకోవాలని పదేపదే తనను వేధింపులకు గురి చేశాడని, తనకి ఇప్పటికే వేరే ఆయనతో నిశ్చితార్థం అయిందని నన్ను హించవద్దని సాయిష్మా కోరిన వినయ్ వినలేదని, నన్ను ప్రేమించకపోయినా పెళ్లి చేసుకోకపోయినా నీ తల్లి,తండ్రిని చంపేస్తానని నీ సంగతి చూస్తానని అమ్మాయిని వేధింపులకు గురి చేశాడని చాలాసార్లు ఫోన్లు చేసి టార్చర్ పెడుతూ నువ్వు చచ్చిపో అని బెదించాడని అతని వేదింపులు తట్టుకోలేక మనస్థాపానికి గురై సాయిష్మా గత శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన అమ్మాయిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించడం జరిగింది. సాయిష్మా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 20 సోమవారం రోజున మృతి చెందింది. వినయ్ కుమార్ వల్లే తన కూతురు చనిపోయిందని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వినయ్ పై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దండేపల్లి పోలీసులు తెలిపారు.

## కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన డిజిపి, సైబరాబాద్ సిపి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో కొత్తగా ఏర్పాటు కానున్న తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిఎస్‌సిఎస్ బి) కార్యాలయ పనులను డిజిపి అంజనీ కుమార్ సోమవారం పరిశీలించారు. డిజిపి వెంట టిఎస్‌సిఎస్‌బి డైరక్టర్‌గా వున్న సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, నగర పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా హన్నా నూతన్, సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, నిఘా విభాగం ఎస్‌పిలు విజయ్ కుమార్, విశ్వజిత్, టి ఎస్‌సిఎస్‌బి ఎస్‌పి రఘువీర్ తదితరులు వున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న టిఎస్‌సిఎస్‌బి వల్ల అనేక ప్రయోజనాలు వున్నాయని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు, నేరగాళ్ల భరతం పట్టేందుకు ఈ విభాగం ఎంతగానో ఉపయోగపడుతుందని డిజిపి తెలిపారు. కమాం డ్ కంట్రోల్‌లోని రెండు అంతస్తుల్లో టిఎస్‌సిఎస్‌బి నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో అదనపు పోలీసు బలగం కోసం సర్కారు నాలుగు వేల కొత్త పోస్టులను మంజూరు చేసిందని, ఇందులో 500 పోస్టులు కేవలం టిఎస్‌సిఎస్‌బి కోసం ఉద్దేశించినవని డిజిపి తెలిపారు. ఏప్రిల్ నెలాఖరుకు టిఎస్‌సిఎస్‌బి ప్రారంభం కానుందని ఆయన వెల్లడించారు.



కమాండ్ కంట్రోల్‌లో కొత్తగా ఏర్పాటుకానున్న టిఎస్‌సిఎస్‌బి కార్యాలయ పనులను పరిశీలిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర తదితరులున్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలిస్తే అసెంబ్లీలో దాడులు చేస్తారా?

**టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు**

**మంగళగిరి, మార్చి 20, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు పై సంబరాలు చేసుకోవాలి అనుకుంటుంటే ఇలా అసెంబ్లీలో దాడులుచేస్తారా? అని టిడిపి అధినేత నారా చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు.సోమవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన ముగ్గురు అభ్యర్థులు వేపాడ చిరంజీవిరావు,కంచర్లశ్రీకాంత్,రామగోపాల్‌రెడ్డి లు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని కలిశారు.ఈ సందర్భంగా గెలుపొందిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.ఎమ్మెల్సీలుగా గెలిచిన అభ్యర్థుల్ని వారి గెలుపుకోసం పనిచేసిన ప్రతిఒక్కరిని పేరుపేరునా చంద్రబాబు అభినందించారు.గెలుపు ప్రకటించిన తర్వాత బుద్ధిలేకుండా రీకౌంటింగ్ అడిగారు.వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డి టిడిపి వారికి కంగ్రాట్స్ చెప్పి వెళ్ళిపోతే జగన్ వెనక్కు రప్పించాడని ఎద్దేవ చేశారు.అధికారులపై ఒత్తిడి తెచ్చి డిక్లరేషన్ ఇవ్వకుండా చేశారని విమర్శించారు.డిక్లరేషన్ ఇచ్చేవరకు తగ్గేది లేదని పట్టుబట్టి మరీ సర్టిఫికేట్ తీసుకున్నామని చెప్పారు.ఎన్నికల కమీషన్ నియామకంపై సుప్రీంకోర్టు చెప్పిన కొత్త విధానం అమల్లోకి రావాలని డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామన్నారు.ఎమ్మెల్యేపై అసెంబ్లీలో దాడిజరుగుతుంటే ఇక లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉన్నట్లని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రజలకోసం రాష్ట్రం కోసం టిడిపి పనిచేస్తుందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించిన పిడిఎఫ్,సిపిఎం,సిపిఐ,జనసేన వారిని,గ్రాడ్యుయేట్ ఓటర్లను పేరుపేరునా అభినందించారు.ఈ ఎమ్మెల్సీల పోరాటాన్ని,పార్టీ ఎమ్మెల్యేలు,ఇన్‌చార్జ్లు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీమంత్రులు,సీనియర్ నేతలు,నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పించాలి

లీకేజీపై సిట్టింగ్‌జడ్జితో విచారణ చేయించాలి

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని, టిఎస్‌పిఎస్సీలో క్వాలిఫై అయిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయలు అందజేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంతో మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ పేపర్ల లీకేజితో లక్షలాది మంది నిరుద్యోగ యువత క్షోభ పడుతోందని,చైర్మన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేయకుండా ఇంకా కుర్చీ పట్టుకొని వేలాడడం సిగ్గుచేటు అన్నారు.

పేపర్ లీకేజికి బాధ్యత వహించాల్సిన చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోనే విచారణ చేపడితే వాస్తవాలు ఎలా వెలుగులోకి వస్తాయని ఆయన ప్రశ్నించారు. సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలన్నారు. ప్రసార సాధనాలపై ఆంక్షలు,చర్యలు సరికాదన్నారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు,వెన్నంటి ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం,పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,కౌన్సిలర్ నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

- ఎకరాకు రూ. 20వేలు ఇచ్చి ఆదుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత నాలుగు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు 5 లక్షల ఎకరాల్లో ధాన్యం, మామిడి, మొక్కజొన్న, జొన్న, పసుపు, పొద్దుతిరుగుడు, కూరగయాలు తదితర పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పిడుగులు పడటంతో ప్రాణనష్టం, ఆస్థినష్టం జరిగిందన్నారు. గొర్రెలు, మేకలు, కోళ్ల చనిపోయాయన్నారు. తక్షణమే నష్టాల గణాంకాల పూర్తి వివరాలను సేకరించి, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2018 నుంచి నేటి వరకు 1500 కోట్ల పంటల నష్టం వాటిల్లింది. 2020 నుంచి 2023 వరకు రూ. 1787 కోట్లు 15వ ఫైనాన్స్ కమిషన్‌లో ప్రకటించినా నేటికీ నష్టపరిహారం అందింది నామమాత్రమేనని అన్నారు. 2022 వానాకాలంలో అధిక వర్షాల వల్ల 11 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని.. 6 మంది మరణించారని గుర్తు చేశారు. ఈ ఏడాదిలోనే రూ. 3500 కోట్ల నష్టం వాటిల్లిందని దానికితోడు ప్రస్తుతం వానలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జరిగిన నష్టంపై వెంటనే కేంద్రానికి లేఖ రాసి పరిశీలనకు ప్రత్యేక టీమ్‌ను పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరాలన్నారు. నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేల చొప్పున పరిహారం చెల్లించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఇళ్ల దెబ్బతిన్న వారికి, జీవాలు ఇతరత్రా నష్టం జరిగిన వారికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 3వేల కోట్లను కేటాయించాలని తమ్మినేని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కొత్తగా 1,700 పిఎసిఎస్‌లు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పీఏసీఎస్) భారీగా పెంచాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 906 సహకార సంఘాల ఉండగా, వాటిని ఏకంగా 2,600 వరకూ పెంచాలని ఆలోచన చేస్తోంది. కేంద్ర ప్రతిపాదనలకు అనుగుణంగా రాష్ట్రంలో సహకార వ్యవస్థను విస్తరిచడంతో పాటు, దాన్ని పటిష్టం చేయాలని నిర్ణయించినట్లు సహకార శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా దేశంలో సహకార వ్యవస్థ బలోపేతానికి ఇటీవల కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రతీ గ్రామ పంచాయతీలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ తెలిపింది. వీటికి సంబంధించి దాదాపు ఏడాది కాలంగా ఈ నూతన సహకార విధానానికి అవసరమైన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. దేశ వ్యాప్తంగా మొత్తం 8 లక్షల 6 వేల సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో 63 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు క్రియాశీలకంగా పని చేస్తున్నాయి. వాటిని 2026 సంవత్సరానికి కల్లా 3 లక్షలకు పెంచాలని కేంద్రం నిర్ణయించింది. నేటికీ సహకార సంఘాలు లేని గ్రామాల్లో బహుళార్ధ సాధక, పాడి రైతుల కోపరటివ్‌లు, మత్స్యకార సహకార సంఘాలను నెలకొల్పాలని ప్రతిపాదించింది. 2024 మార్చి 31 తేదీకి ముందే ప్రారంభించే కొత్త సహకార సంఘాలకు నూతన పరిశ్రమల మాదిరిగా 15 శాతం పన్ను రాయితీ ఇవ్వనుంది. ఈ నేపథ్యంలోనే 2023-24 వార్షిక బడ్జెట్‌లో 1,149 కోట్ల రూపాయలను కేటాయించింది. వీటిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు చేరువలో ఉండేలా సహకార సంఘాలను ఏర్పాటుకు ఉపక్రమిస్తున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

## పెంచిన ఒయు పిహెచ్‌డి అడ్మిషన్ ఫీజు తగ్గించాలి

**ఎఐవైఎఫ్ డిమాండ్**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్ పొందిన విద్యార్థుల కోర్సు ఫీజును రూ. 2 వేల నుంచి రూ. 25వేలకు పెంచడం దారుణమని అఃల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. వెంటనే పెంచిన ఫీజును తగ్గించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె దర్మేంద్ర డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ అడ్మిషన్ ఫీజును పెంచడం అంటే పేద, బడుగు, బలహీన వార్గల వారికి ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలో భాగమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వానిదా? లేకపోతే ప్రైవేటుదా? అని ప్రశ్నించారు. స్వయంప్రత్తి కలిగిన ఓయూ ప్రస్తుత వీసీ అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యార్థులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పీహెచ్‌డీ అడ్మిషన్ ఫీజు రూ. 2000 ఉండగా.. అదికాస్త ఇప్పుడు రూ. 25000 పెంచారని మండిపడ్డారు. ఈ నెల 16న ఫలితాలు ప్రకటించారని .. వాటిలో అర్హత పొందిన వారు ఈ నెల 18 నుంచి 21 వరకు ఉత్తీర్ణత పొందిన వారు రూ. 25,000 ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎన్నో ఆకాంక్షలతో ఉన్నత విద్య అభ్యసించాలనే పీహెచ్‌డీ ఉత్తీర్ణత సొందిన విద్యార్థులు పెంచిన ఫీజును కట్టలేక తమ అడ్మిషన్లను కోల్పోయే ప్రమాదమున్నదని వారు ధ్వజమెత్తారు.

## సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీ జాప్యం

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీ ప్రక్రియ మరింత జాప్యం కానుంది. ఈ గురుకులాల్లో 9,096 పోస్టుల భర్తీకి సంబంధించి జూన్ నెలలోనే ఆర్థిక శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వీటిలో బిసి గురుకులాలకు సంబంధించి 3,870 పోస్టులు, సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లో 2,267 పోస్టులు, గిరిజన గురుకులాల్లో 1,514 పోస్టులు, మైనార్టీ గురుకులాల్లో 1,445 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీ నిమిత్తం తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ నోటిఫికేషన్ ఇవ్వకుండా తాత్సారం చేస్తూ వస్తోంది. అయితే జనవరి చివర్లో 1,900 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చినట్లు ఆర్థిక శాఖ ప్రకటించింది. అయినా గురుకుల విద్యాలయాల సంస్థ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇప్పటి వరకూ ఇవ్వ లేదు. ఇక ఇప్పుడు పబ్లిక్ సర్వీసు కమిషన్ పోస్టుల భర్తీ నియామక వ్యవహారంతో ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ మరింత జాప్యం కానుంది.

## టిఎస్ ఆర్‌జెసి సెట్‌కు 31 వరకు దరఖాస్తుల స్వీకరణ.. మే 6న పరీక్ష

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్‌ఆర్‌జేసీ సెట్-2023 పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31 వరకు అవకాశం కల్పించినట్లు సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నారు. ఏప్రిల్ నెలలో 10వ తరగతి పరీక్షలకు హాజరుకాబోయే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పరీక్షలను మే 6న నిర్వహించనున్నట్లు రమణ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంచిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్‌రెడ్డిని తక్షణమే తొలగించాలి

### లీకేజీ కేసును సిబిఐకి అప్పగించాలి : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 20, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని వెంటనే తొలగించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇదే అంశంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిశామని, త్వరలో రాష్ట్రపతిని కలుస్తామని, అవసరమైతే సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని వేస్తామన్నారు. మచ్చలేని ఐఎఎస్ అధికారిగా ఉన్న జనార్దన్‌రెడ్డి 35 ఏళ్ల సర్వీస్ ఒకెత్తు అయితే 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు ఒకెత్తని అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగుల భరోసా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నపత్రాల ప్రింటింగ్, అప్రూవల్ అధికారం టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌కు మాత్రమే ఉంటుందని, అలాంటప్పుడు పేపర్లు ఎలా లీకయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో జనార్దన్‌రెడ్డిని నిందితుడిగాచేర్చి విచారించాలని డిమాండ్ చేశారు. పేపర్ల లీకేజీని మంత్రి కెటిఆర్ చిన్న విషయంగా చూస్తున్నారని, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌కు వెళితే కెటిఆర్‌కు నిరుద్యోగుల బాధలు తెలుస్తాయని అన్నారు. కెటిఆర్ పరోక్షంగా 'సిట్'కు దిశానిర్దేశం చేస్తున్నారని, ఆయన ఏ హోదాలో టిఎస్‌పిఎస్‌సి తరపున మాట్లాడుతున్నారని నిలదీశారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, ఉద్యమకారుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని, టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగుల ఫోన్‌లు ఎందుకు ట్యాప్ చేయరని ప్రశ్నించారు. అంతేకాకుండా బిజెపిలో పనిచేసే ఐటి కార్యకర్తలను టిఎస్‌పిఎస్‌లో ఎలా నియామకం చేస్తారని అన్నారు. ప్రశ్నపత్రాలు మోండా మార్కెట్ కంటే దారుణంగా తయారయ్యాయని, 15రకాల ప్రశ్నపత్రాలు లీకయ్యాయని అన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో బిఆర్ఎస్ నేత, సిఎం కార్యాలయంలో పనిచేసే అధికారి బంధువు కూడా కమిషన్ సభ్యుడిగా ఉండడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు. ప్రస్తుతం లీకైన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలన్నిటిని రద్దు చేయాలని, భవిష్యత్తులో జరగబోయే ఉద్యోగాలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కూడా రద్దుచేసి తిరిగి కొత్తగా తయారు చేయాలని డిమాండ్ చేశారు. లీకేజీ వ్యవహారాన్ని నిగ్గు తేల్చాలంటే ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని చేయాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నియామకాలు, నిధులు(ఎన్ఎన్ఎన్) పేరుతో వచ్చిన తెలంగాణ నేడు లిక్కర్, లిఫ్ట్, లీక్(ఎల్ఎల్ఎల్) స్కీంగా మారిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులంతా అధైర్యపడకుండా కష్టపడి చదావాలని, మీ వెనుక ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఉన్నారన్న విషయాన్ని మరువకూడదని అన్నారు. ఈ సభలో బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానంద్‌రావు, మహిళా కన్వీనర్ అనితారెడ్డి, అధికార ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్ చౌహాన్, సాంబశివగౌడ్, అరుణ క్వీన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

## పండుగలా ఉన్న వ్యవసాయాన్ని దండుగలా చేశారు

కెసిఆర్ పాలనలో 8 వేల మంది రైతులు బలవన్మరణం

వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**వికారాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** పండుగలా ఉన్న వ్యవసాయాన్ని దండుగలా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం అమ్రాది ఖుర్ధు గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను ఆమె పరిశీలించారు. పొలాల్లో పర్యటించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ షర్మిల మాట్లాడుతూ, ఇటీవలి అకాల వర్షం కారణంగా జిల్లాలో 6 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, రూ.1,250 కోట్ల మేర రైతులకు నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత భారీ నష్టం జరిగినా రైతులకు భరోసా ఇచ్చిన నాయకుడే కరువయ్యారని మండిపడ్డారు. మంత్రులు గాలి మోటారులో వచ్చి గాలి మాటలు చెప్పి మొహం చాటేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో 8 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ కో ఆర్డినేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్‌కు బర్త్‌డే విషెస్



స్టార్‌భామ అనుష్కశెట్టి.. తాజాగా యంగ్ డైరెక్టర్ పి.మహేష్ దర్శకత్వంలో నవీన్ పోటిశెట్టి హీరోగా రూపొందుతున్న మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి మూవీలో నటిస్తోంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది.. ఇదిలా ఉండగా మరోవైపూఉ తన సోషల్ మీడియాలో ఆమె సినీ, వ్యక్తిగత విషయాలను షేర్ చేసే సంగతి తెలిసిందే. అందులో భాగంగా సోమవారం తన సోదరుడు గుణరంజన్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా సోషల్‌మీడియా ద్వారా బర్త్‌డే విషెస్ తెలిపిం ది.. తను ఎల్లపుడూ ఆనందం, ఆరోగ్యంతో ఉండాలని పేర్కొంటూ అనుష్క పెట్టినపోస్ట్ వైరల్ అవుతోంది.

# నేను ప్రేమలో లేని రోజంటూ లేదు



బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ తాజాగా ప్రేమ గురించి ట్విట్టర్ సిఇఒ ఎలాన్‌మస్క్ పెట్టిన పోస్ట్‌పై స్పందించింది.. నా జీవితంలో ఉన్న మలుపులు ఎవరికీ ఉండవు. ప్రేమ వ్యవహారంలో మొత్తం సినిమా మాఫియా నన్నుజైలుకి పంపించ టానికి ప్రయత్నించింది.. అయితే దానికంటే మస్క్ పెట్టి ట్వీట్ మాత్రం ఇంకా ఆసక్తికరంగా ఉంది.. అంటూ కంగనా ట్వీట్ చేసింది. గతంలో కంగనా హృతిక్ ప్రేమ వ్యవహారం అందరికీ తెలిసిందే.. కంగనా తాజా కామెంట్స్ హృతిక్ ప్రేమ గురించే కావటంతో ఈ కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్‌గామారాయి.. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలోకూడ తన వ్యక్తిగత విషయం గురించి మీడియాతో పంచుకుంది.. . నా జీవితంలో ప్రేమ విషయంలోఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొన్నా.. కానీ వాటి నుంచి వెటనే బయటపడిపోయాను. ఇపుడు నాజీవితంలో ఒక వ్యక్తి ఉన్నాడంటూ పేర్కొంది.

# బాలకృష్ణ మూవీలో జాయిన్

గాడ్ ఆఫ్ మాసివ్ నటసింహ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీ ప్రాజెక్టు ఎన్‌బికె 108 . షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ స్టార్ శ్రీలీల చాలా కీలక పాత్రను పోషిస్తోంది.. ఈనెల ప్రారంభంలోనే సినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యింది.. కాజల్ అగర్వాల్ మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది మేకర్స్ తెలిపారు.. సోమవారం ఆమె హైదరాబాద్‌లో షూటింగ్‌లోజాయిన్



అయ్యింది.. బాలకృష్ణతో కాజల్ నటిస్తున్న తొలి చిత్రం కావటం విశేషం.. బాలకృష్ణ, కాజల్ ఒకరిని నొకరు పిడికిలితోషేక్ హ్యాండ్స్ ఇస్తున్నట్టుగా కన్పిస్తున్న ఫోటోను షేర్‌ఏశారు. బాలకృష్ణ మును పెన్నడూ చూడని పాత్రలో నటిస్తున్నారు.. సినిమాలో డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్నారు.. ఈచిత్రంలో బాలకృష్ణ మార్క్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్ అనిల్‌రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి...థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం చరిత్ర సృష్టించటానికి సిద్ధంగా ఉందని మేకర్స్ తెలిపారు.

# ‘అధర్వ’ టీజర్ రిలీజ్

నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమ్పణలోపెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హీరో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐనా నటీ, నటలుగా తెరకెక్కుతున్న చిత్రం అధర్వ... డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్‌చేస్తూ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా రూపొందుతోంది.. ఈసినిమాకు మహేష్‌రెడిడ దర్శకత్వం వహిస్తుండగా, సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. ప్రస్తుతంపోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరిదశలోఉన్నాయి.. అతి త్వరలో తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ



మూవీని ఎంతో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. హీరో ఆకాష్ పూరి క్లూస్‌హెడ్ వెంకన్న, నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి, స్పైడైరెక్టర్, ఎడిటర్ గ్యారీ, డైరెక్టర్లు సుశాంత్‌రెడ్డి, కనక మామిడి తదితరులు పాల్గొన్నారు. థ్రిల్లింగ్స్ ఎలిమెంట్స్ క్యూరియాసిటీని పెంచేశాయి... వరుస హత్యలకు సంబంధించిన మిస్టరీ ఛేదించేందుకు సైబరాబాద్ క్లూస్ టీంలో జాయిన్ అయిన హీరో, హంతకులను పట్టుకోవటానికి ఎలాంటి పన్నాగాలు వేశారు? అనే సీన్స్ ఆసక్తికరంగా చూపిస్తూ యాక్షన్‌సీన్స్ కలగలిపి ప్రేక్షకుల దృష్టిని లాగేశారు.. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన హీరో ఆకాష్ పూరి మాట్లాడుతూ, టీజర్ చూస్తుటే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. హీరో కార్తీక్ రాజుచాలా బాగా నటించారని అన్నారు. యూనిట్‌కు అల్‌దిబెస్ట్ అని అన్నారు.. నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, మంచి కథతో వస్తున్న సినిమా అన్నారు. కంటెంట్ ఉన్న కథలను ప్రేక్షకులకు తప్పకుండా ఆశీర్వదిస్తారని అన్నారు. కార్యక్రమంలో క్లూస్ టీ హెడ్ వెంకన్న, కూచిపూడి వెంకట్, గ్యారీ, దర్శకుడు సుశాంత్, చక్రి, అంజిరామ్, గంగాధర్, చిత్ర దర్శకుడు మహేష్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, నటుడు గగన్, చిత్ర హీరో కార్తీక్ రాజు, చిత్ర హీరోయిన్ సిమ్రన్ చౌదరి, నటుడు కిరణ్ తదితరులు మాట్లాడారు.

**మాస్‌మహారాజా రవితేజ, మోస్ట్ ఎవైటెడ్ మూవీ రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రంయాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం రిలీజ్‌కాబోతోంది.. ఈనేపథ్యంలోచిత్రంలోని హీరోయిన్స్‌లో ఒకరైన దక్షా నగర్కర్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

## నా పాత్ర సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది:



**ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
రావరణాసుర కోసం నిర్మాత అప్రోచ్ అయ్యారు. మొదట ఇందులో పాత్ర లుక్ గురించి చెప్పారు. చాలా ఎక్స యిటింగ్‌గా అన్పిం చింది.. దర్శకుడు సుధీర్‌వర్మ వర్క్ అంటే నాకు చాలా ఇష్టం.. రవితేజగారి సినిమాలో భాగం అవ్వటం చాలా ఆనందాన్నిఇచ్చింది.

**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది? నటనకు ఆస్కార్ ఉండే పాత్రేనా?**
రావణాసురలో నా పాత్ర గురించి ఇపుడే చెప్పకూడదు.. ప్రస్తుతానికి అది సస్పెన్స్.. నటన విషయానికొస్తే.. పెర్ఫామెన్స్‌కు చాలా స్కోప్ ఉన్న పాత్ర చేశాను.

**క్రైమ్‌థ్రిల్లర్ చేయటం మీకు కొత్త కదా..? ఎలా అన్పించింది?**
నేను ఎపుడూ కొత్తగానే చేయాలని ప్రయత్నిస్తాను.. హోరాహోరిలో మెంటల్ డిస్టర బ్గా ఉండేఅమ్మాయిగా చేశాను. హుషారులో దిల్ చహతహ్ తరహా పాత్ర అలాగే జాంబిరెడ్డిలో మొదటి జాంబి ఫిల్మ్. రావణాసురలో కూడ చాలా డిఫరెంట్ మూవీ. ఇందులో నా పాత్ర చూసి సర్‌ప్రైజ్ అవుతారు.

**దర్శకుడు సుధీర్‌వర్మ ఈ కథను చెప్పినపుడు ఎలా ఫీలయ్యారు?**
సుధీర్ వర్మ గారి గత చిత్రాలు చూశాను.. చాలా డిఫరెంట్‌గా ఉంటాయి.. రావణాసుర కథను కలర్‌పేలెట్‌తో సహా ఎలా ఉంటుందో చెప్పారు.. ఆయన చెబుతున్నపుడే ఒక సినిమా చూసిన అనుభూతి కలిగింది.. ఆయన డైరెక్షన్‌లో పనిచేయటం ఆనందాన్ని ఇచ్చింది

**ఇందులోచాలా మంది హీరోయిన్స్ ఉన్నారు కదా.. మీ పాత్రకు ఎంత ప్రాధాన్య ఉంటుందో అనే సందేహం రాలేదా?**
నాకు అలా ఏం అన్పించలేదు.. నాకు ఒక పాత్ర ఇచ్చారు. ఆపాత్రని ఎంత న్యాయం చేయగలనో అనే దానిపైనే దృష్టిపెట్టాను.. నా పాత్రతోనే ఇన్వాల్వ్ అయ్యాను.

**రవితేజ లాంటి పెద్దస్టార్‌తో పనిచేయటంపై మీ ఫీలింగ్?**
రవితేజగారు బిగ్‌స్టార్.. మాస్ మహారాజా , ఆయన వ్యక్తిత్వం చాలా గొప్పది. చాలా హంబుల్‌గా ఉంటారు.. సెట్స్‌లో చాలా సరదాగా ఉంటారు. అయనతో వర్క్‌చేయటం మంచి అనుభవం.

**ఈచిత్రానికి బలాబలాలు ఏంటి?**
రవితేజగారు, దర్శకుడు సుధీర్‌వర్మ, సుశాంత్, డివోపి, మా టెక్నికల్‌టీం ఇలా అందరం కష్టపడి ది బెస్ట్ ఇచ్చాం.

**సుశాంత్‌గారితో పనిచేయటం ఎలా అన్పించింది?**
సుశాంత్‌గారు చాలా సరదా మనిషి... ఈసినిమాలో ఆయన్ని చాలా కొత్తగా చూస్తారు

**ఎలాంటి పాత్రల్లో కన్పించాలని ఉంది?**
ఒక నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చాను.. ఇంకా చాలా దూరం ం ప్రయాణించాలి.. చాలా నేర్చుకోవాలి.. ఇటీవలే ఒక యాక్టింగ్ కోర్స్ చేశాను. అందరి హీరోలతో కలిసి పనిచేయాలని ఉంది.

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**
రెండు సినిమాలకు సైన్‌చేశాను. వివరాలు మేకర్స్ అనౌన్స్‌చేస్తారు.

## వరుస ఆఫర్లు



అందాల భామ శ్రీలీల.. ధమాకా చిత్రంతో కమర్షియల్ హిట్‌ను ఖాతాలోవేసుకుంది.. అంతకుముందు పెళ్లి సంద-డి సినిమాలో నటించింది.. కాగా ఈ భామకు అవకాశాలు క్యూ కట్టాయి. ఒకవైపుఅందం అభినయంతో ఆకట్టుకుం టోంది.. ధమాకా సక్సెస్‌తో తన పారితోషికం కూడ పెంచేసిందని తెలిసింది.. కాగా సోషల్ మీడియా ఫాలోయింగ్ కూడ ఉంది.. ఇదిలా ఉండగా,, మాస్ డైరెక్టర్ బోయపాటి దర్శకత్వంలో రామ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. అంతేకాకుండా నటసింహ నందమూరి బాలకృష్ణ 108వ చిత్రంలో కూడ నటిస్తోంది.. ఇందులో ఆమె బాలయ్యకు సోదరి పాత్రలో కన్పించనుంది.. అంతేకాకుండా పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలోకూడ ఎంపికైంది..

**డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తొలిపాన్‌ఇండియా మూవీ దాస్ కా ధమ్కీ... విశ్వక్‌సేన్ ఈచిత్రానికి హీరో.. దర్శకుడు, నిర్మాత కూడా.. ఈచిత్రంలోవిశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల చేసిన పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి..ఇటీవలే విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ 2.0సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పింది... దాస్ కా ధమ్కీ ఈనెల 22న ఉగాది కానుకగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ నివేదా పేతురాజ్ మీడియాతో మాట్లాడారు.**



## దర్శకత్వం ఇపుడే కాదు

**పాగల్ తర్వాత మళ్లీ విశ్వక్‌సేన్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
పాగల్ చేస్తున్నపుడు ఓరి దేవుడా కి కాల్ వచ్చింది..కానీ ఆపాత్ర నాకు సరిపోదని భావించాను.. తర్వాత ధమ్కీ స్క్రిప్టు విన్నాను. చాలా నచ్చింది.. చాలా యూనిక్ కథ.. విశ్వక్‌సేన్ డైరెక్షన్ చేయటం మరింత స్పెషల్‌గా మారింది.

**ఇలాంటి పాత్రలోగతంలో కన్పించలేదు కదా?**
అవును. కెరీర్‌లోమొదటిసారి ఇలాంటి పాత్ర చేశాను.. డ్యాన్సులు చేయటం కొత్తగా అని ్పంచింది.. చాలా గ్లామరస్ రోల్. ఇలాంటి పాత్రలోకన్పించటం ఇదే తొలిసారి

**పాగల్‌లో విశ్వక్‌సేన్ హీరోగా చేశారు..కానీ ఇందులో హీరోతోపాటు దర్శకుడు నిర్మాత కూడ చేశారు.. ఎలా అన్పించింది?**
హీరో నిర్మాతగా చేయటం వేరు. కానీ దర్శకత్వం ఒక ప్రధాన బాధ్యత.. హీరో, నిర్మాత దర్శకత్వం ఇలా మూడు బాధ్యతలను తీసుకున్నారు.. విశ్వక్ నిర్మాతగా పూర్తిన్యాయంచేశారు.. ఎపుడు ఏం కావాలన్నా సమకూర్చారు.. ఇక దర్శకుడిగా అయితే విశ్వక్ ఎనర్జీ చాలా గొప్పగా అన్పించింది..నేను పనిచేసిన దర్శకుల్లో త్రివిక్రమ్ శ్రీనివాస్‌గారి తర్వాత అంత ఎనర్జీ ఉన్న దర్శకుడిని విశ్వక్‌సేన్‌లో చూశాను.

**ఎన్టీఆర్, విశ్వక్‌ను దర్శకత్వం ఆపేయాలని అన్నారు కదా?**
విశ్వక్ గొప్ప ఎనర్జీ ఉన్న దర్శకుడు.. తన వద్ద చాలా అద్భుతమైన పాయింట్స్ ఉన్నాయి. అయితే తానే నటుడిగా కాకుండా వేరే హీరోలని డైరెక్టు చేయాలని నా అభిప్రాయం.. విశ్వక్‌లో చాలామాస్ ఉంది.. లోకేష్‌కనకరాజ్ లాంటి టచ్ ఉంది.. బాలకృష్ణగారు లాంటి పెద్ద స్టార్లను డైరెక్టు చేసే సత్తా ఆయనలోఉంది. తనకి గ్యాంగ్‌స్టర్ సినిమాలంటే పిచ్చి... తను చాలా మంచి గ్యాంగ్‌స్టర్ అవుతారు.. తన వద్ద చాలా మంచికథలు ఉన్నాయి.

**ఈచిత్రంపై మీ అంచనలు ఏంటి?**
దాస్ కా ధమ్కీ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్.. విశ్వక్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ వచ్చే సినిమా అవుతుందని భావిస్తున్నాను.. అలాగే ఈచిత్రం ఆయన కెరీర్‌లో మైల్‌స్టోన్ మూవీగా నిలుస్తుంది.

**దర్శకత్వం చేయాలనే ఆలోచన ఉందా?**
ఉంది కానీ ఇపుడు కాదు. నిర్మాణం, మాత్రం చేసే ఆలోచన లేదు (నవ్వుతూ).. నటనతో పాటు బిజినెస్‌పై కూడ దృష్టి పెడుతున్నా.. చెన్నైయ్‌లో రెస్టారెంట్ ఒకటి ప్రారంభించా..

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలు?**
సుస్మితగారి నిర్మాణంలో ఒకసినిమాచేస్తున్నా.. హిందీ వెబ్‌సిరీస్‌లోఒక సినిమాచేస్తున్నా.

# ‘అన్వేషి’ మంచి హిట్‌గా నిలుస్తుంది



విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం అన్వేషి... అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలోటి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సోమవారం ఈసినిమా నుంచి ఏదోఏదో కలవరం.. అనే పాటను భీమ్స్ సిసిరోలియో చేతుల మీదుగా రిలీజ్ చేశారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. సినిమాలోని పాటను చైతన్యవర్మ రాశారు.. అనురాగ్‌కులకర్ణి, దీప్తి ప్రశాంతి ఆలపించారు. నిర్మాత గణపతిరెడ్డి మాట్లాడుతూ, మల్లిక్‌గారుచాలా హెల్ ్పచేశార న్నారు. ఆయన వల్లే ఈ ప్రోగ్రామ్ ఇంత బాగా జరుగుతోందనానరు. నిర్మాతగా అన్వేషి నా తొలి చిత్రమన్నారు. మా డైరెక్టర్ మంచి కథ, స్క్రీన్‌ప్లేతో మంచి సినిమా చేశారన్నారు. షూటింగ్ పూర్తయిందని, మే రెండో వారంలో రిలీజ్‌కు ప్లాన్‌చేస్తున్నామన్నారు. హీరో విజయ్, హీరోయిన్ సిమ్రాన్ అద్భుతంగా నటించారన్నారు.. మా బ్యానర్‌లో ఈచిత్రం మంచి హిట్ అయ్యి మైల్‌స్టోన్‌గా మూవీగా నిలుస్తుందన్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్, దర్శకుడు విజె ఖన్నా, హీరో విజయ్ ధరణ్ దాట్ల, నాగి మాట్లాడారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల

బ్లాక్‌ఏంట్ పిక్చర్స్, శ్రీనాధ కథలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ప్రభుత్వ జూనియర్‌కళాశాల.. ప్రణవ్ సింగంపల్లి పగ్న శ్రీ వేణున్ జంటగా శ్రీనాధ్ పులకురం దర్శకత్వంలో భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఆన్‌లైన్‌లో విడుదలచేశారు.. అనంతరం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో బుల్లితెర, వెండితెర



హీరోసాగర్ చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. సాగర్ మాట్లాడుతూ, ఈసినిమా గ్లింప్స్ చూస్తుటే ఒకఫీల్‌గుడ్ మూవీలా అని ్పస్తోందన్నారు. మా మధు అన్న అబ్బాయి ప్రణవ్‌కు ఈసినిమా మంచి లాంచింగ్ ప్రాజెక్టు అవ్వాలనికోరుకుంటున్నానని అన్నారు.. దర్శకుడు శ్రీనాధ్‌గారు నాకు మంచి మిత్రుడు అన్నారు. ఈచిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నటుడు మధు సింగంపల్లి, సంగీత దర్శకుడు కార్తీక్, హీరోయిన్లు పగ్న శ్రీవేణున్, హీరో ప్రణవ్, నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి,. దర్శకుడు శ్రీనాధ్, తదితరులుమాట్లాడారు.

# ‘దయ్యం మంచిది’

ప్రముఖ సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వం పర్యవేక్షణలో ‘సంస్కృతి రత్న’ డాక్టర్ ధర్మారావు కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే,నిర్మాతగా దయ్యం మంచి లఘుచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. సోమవారం మేడ్లే హర్ ఆర్ట్ గ్యాలరీలో ప్రముఖ నటీనటులతో క్లైమాక్స్ ఘట్టాలను చిత్రీకరించినట్టు నిర్మాణ, నిర్వాహకుడు కెవిఆర్‌ఆర్ వర్మ తెలిపారు. గౌతమ్ కెమెరా అందిస్తున్నారు. మధు స్రవంతి సంగీతం అందిస్తున్నారు. ఈలఘుచిత్రం నిర్మాణ దశలోఉంది.. జి.సత్యం, సౌమ్య, గౌతమ్‌రాజు, మాణిక్, టి.రామసత్యనారాయణ, వంశీ రామరాజు, లయన్ ఏ. విజయకుమార్, ఎస్‌హెచ్‌ఆర్ ప్రసాద ,ఎస్ రాజు, భుజంగరావు తదితరులు నటిస్తున్నారు.



# వేసవి సమస్యలను దూరం చేసే డైట్!



పగటి పూట ఉష్ణోగ్రతలు నిదానంగా పెరుగుతున్నాయి. ఇతర సీజన్లతో పోల్చితే వేసవిలో ఆరోగ్యం విషయంలో కొంచెం జాగ్రత్తగా ఉండాలి. వాతావరణంలోని విపరీతమైన వేడి శరీరంలోని నీటినంతటినీ చెమట రూపంలో పీల్చేస్తుంది. ఫలితంగా డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. ఇక చెమట అధికంగా పట్టడం వల్ల శరీరం లోని ఎలక్ట్రోలైట్స్ స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. అదేవిధంగా కొన్ని రకాల సీజనల్ వ్యాధులు, చర్మం జిడ్డుగా మారిపోవడం, కంది పోవడం, స్కిన్ అలర్జీలు, ట్యానింగ్ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన ఆహారమే మన ఆరోగ్యాన్ని కాపాడుతుందంటున్నారు పోషకాహార నిపుణులు.



**డైట్‌ను మార్చుకోండిలా !....** సీజన్‌ను బట్టి మన ఆహారంలోనూ, జీవనశైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోక తప్పదు. ప్రత్యేకించి వేసవిలో శరీరానికి చలువనిచ్చే తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే. దీంతోపాటు మన జీవనశైలి లోనూ కొద్దిపాటి మార్పులు చేసుకుంటే వేసవి సమస్యలను సులభంగా అధిగమించ వచ్చంటున్నారు పోషకాహార నిపుణులు.

**ఇమ్యూనిటీని పెంచుతాయి!...** వేసవిలో ఫ్లూ లాంటి బ్యాక్టీరియల్ అండ్ వైరల్ ఇన్ఫెక్షన్లు, కొన్ని రకాల సీజనల్ వ్యాధులు తరచుగా వేధిస్తుంటాయి. ఆహారంలో విటమిన్-సిని చేర్చుకోవడం వల్ల నీటి నుంచి రక్షణ పొందవచ్చు. ప్రత్యేకించి నిమ్మ, బెర్రీస్, ద్రాక్ష, జామ లాంటి సిట్రస్ పండ్లతో పాటు బాదం పప్పు, పొద్దు తిరుగుడు విత్తనాలు, బచ్చలి లాంటి కూరలకు డైట్‌లో చోటివ్వాలి. వీటితో శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి ఎలాంటి ఇన్ఫెక్షన్లు దరిచేరవు.



**కెరోటినాయిడ్స్.........** యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనమైన కెరోటినాయిడ్స్ ఎరుపు, పసుపు, ఆకుపచ్చ పండ్లు, కూరగాయల్లో అధికంగా లభ్యమవుతుంది. ఇందులో ఉండే లైకోపిన్, లూటిన్ అనే వర్ణ ద్రవ్యాలు సూర్యరశ్మి ప్రభావం నుంచి శరీరానికి, చర్మానికి రక్షణ కలిగిస్తాయి. బొప్పాయి, పుచ్చకాయ, ద్రాక్ష, క్యారట్లు, బ్రకలి లాంటి పండ్లు కూరగాయలను ఎక్కువగా తీసుకుంటే కెరోటినాయిడ్స్ పుష్కలంగా శరీరానికి అందుతాయి. ఇక నిత్యం ఎండల్లో పనిచేసేవారు ఒక గ్లాసు టొమాటో జ్యూస్ తీసుకున్నా ఆరోగ్యానికి ఎంతో మంచిది.






**విటమిన్-డి.......** సాధారణంగా శీతాకాలంలో ఆస్తమా సమస్య వస్తుంటుంది. అయితే వాతావరణంలోని అధిక వేడి, తేమ కారణంగా కూడా కొంతమంది ఇలాంటి లక్షణాలతో బాధపడుతుంటారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలంలో ఊపిరితిత్తుల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో విటమిన్-డి సమృద్ధిగా ఉన్న డైట్‌ను తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. అలాగే ఎండ తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో ఆటూ ఇటూ ఇరగడం మంచిది. అదేవిధంగా చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు, పాలు, పాల పదార్థాలు బాగా తినాలి.



**యాంటీ ఆక్సిడెంట్లు.....** సాధారణంగా వేసవిలో చర్మ సంరక్షణకు సంబంధించిన సమస్యలు అధికంగా ఎదురవుతుంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న బ్లూ బెర్రీస్, నిమ్మజాతి పండ్లు, బాదం పప్పు, బచ్చలి, బీట్రూట్, గుమ్మడి, తర్బుజా, క్యాలీఫ్లవర్, క్యాబేజీ.. వంటి పదార్థాల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇందులో ఉండే వివిధ రకాల విటమిన్లు, ఖనిజ లవణాలు భానుడి ప్రభావం నుంచి చర్మానికి రక్షణ కలిగిస్తాయి. చర్మంపై దద్దుర్లు, స్కిన్ ట్యానింగ్ సమస్యలు రాకుండా కాపాడతాయి.



**నీటి స్థాయులు తగ్గకుండా ....**
ఇక వేసవిలో శరీరంలో నీటి స్థాయులు కోల్పోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తపడుతుండాలి. అందుకోసం పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, స్మూతీలు, ఫ్రూట్, వెజిటబుల్ జ్యూస్‌లను అధికంగా డైట్‌లో చేర్చుకోవాలి. తద్వారా డీహైడ్రేషన్‌తో పాటు వేసవిలో ఎదురయ్యే పలు సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ❑

# వైఫల్యాలను తట్టుకొని విజయం వైపు..

**నాన్న క్యాన్సర్ నుంచి బయటపడ్డారు. ప్రాణాంతక వ్యాధిని జయించారని ఆనందించేలోపే ఏదో సమస్య! అదేంటో తెలుసుకునేలోపే ఆయన చనిపోయారు. ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించే పరీక్షల్లో ఆలస్యం.. నాన్నని దూరం చేయడాన్ని పూజా గోస్వామి తట్టుకోలేకపోయారు. మరొకరికి అలాంటి పరిస్థితి రాకూడదన్న పట్టుదలతో దానికో పరిష్కారాన్ని కనిపెట్టారు. 'బయో ఏషియా' సదస్సులో ప్రదర్శించి, విజేతగానూ నిలిచిన 38 ఏళ్ల పూజ గూర్చి తెలుసుకుందాం.**




నాన్న రమేష్ బయాలజిస్ట్. అమ్మ రాజధాని గురుస్వామి.. సామాజిక సేవా సంస్థ ప్రారంభించి 40 ఏళ్లుగా పేద బాలికలకు ఉచిత విద్యను, హస్తకళల్లో శిక్షణిచ్చి మహిళలకు ఉపాధి అందిస్తోంది. మాది పంజాబ్‌లోని ఫతేగఢ్. నలుగురు పిల్లలం. నాకు చిన్నప్పట్నుంచీ పరిశోధనలంటే ఆసక్తి. అందుకే డిగ్రీ తర్వాత ఢిల్లీ - ఎయిమ్స్‌లోపిజి, పిహెచ్‌డి పూర్తిచేశా. ఎయిమ్స్‌లోనే కొన్నేళ్లు క్లినికల్ సైంటిస్ట్‌గా డ్రగ్ డెలివరీ సిస్టం, ట్యూబర్క్యులోసిస్, ఆటో ఇమ్యూన్ డిసిజెస్ వంటి అంశాలపై అధ్యయనం చేశా. అప్పుడే నాన్నకు పేగు క్యాన్సర్ అని తేలింది. నేను దగ్గరుండి చికిత్స చేయించా. రెండేళ్లలోనే దాన్నుంచి బయటపడ్డప్పుడు. మా ఆనందానికి అవధుల్లేవు. హమ్మయ్యా అని ఊపిరి పీల్చుకునేంతలో మళ్లీ అనారోగ్యం. సంబంధిత పరీక్షలు చేయించి, నివేదిక వచ్చేలోపే ఆయన 2014లో మాకు దూరమయ్యారు. నేనది భరించలేకపోయా. ఏదో ఇన్ఫెక్షన్.. దాన్ని గుర్తించడానికే దాదాపు 3 రోజులు పట్టింది. దీంతో చికిత్స ఆలస్యమై నాన్న దూరమయ్యారు. ఈ విషయం గ్రహించాక చాలా బాధేసింది. అప్పుడే ఇలాంటి పరిస్థితి మరొకరికి రానివ్వొద్దనుకున్నా.

**ఇబ్బందులెన్నో....** ఏ ఇన్ఫెక్షన్ అయినా త్వరగా గుర్తిస్తేనే.. చికిత్స వేగంగా మొదలవుతుంది. దాన్ని సాధ్యం చేయాలనే మెడ్‌టెక్ స్టార్టప్‌ని నాన్న పేరు, నాది కలిసేలా 'రామ్‌జా జీనోసెన్సార్ ప్రై.లి.' ప్రారంభించా. నాలుగేళ్ల కష్టానికి గుర్తింపు దక్కింది. మా సెన్సార్‌తో నిమిషాల వ్యవధిలోనే సమస్యను గుర్తించొచ్చు. కొన్ని వైరస్‌లు కొన్ని మందుల నుంచి నిరోధకత సాధిస్తాయి. దాన్నీ మా సెన్సార్‌తో గంటన్నరలోపే గుర్తించేయొచ్చు. దీంతో చికిత్స మరింత సులువు అవుతుంది. అయితే ఇదంతా సులువుగా సాగలేదు. ప్రారంభ పెట్టుబడి నాదే! క్లినికల్ రిసెర్చ్, తదనంతర పరిశోధనకు వచ్చేసరికి నిధుల సేకరణ కష్టమైంది. ఎన్నో ప్రయత్నాల తర్వాత బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రిసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బైరాక్) ముందుకొచ్చింది. ఎక్కడ స్టార్టప్ పోటీలు, గ్రాండ్ ఛాలెంజెస్ నిర్వహిస్తున్నా పాల్గొనేదాన్ని. ఎన్నిసార్లు విజేతగా నిలిచానో! దీంతో ఫైజర్, సిడ్బి నుంచి 'స్వాలంబన్ ఛాలెంజ్' 'ఫేస్‌బుక్ స్మాల్ బిజినెస్ గ్రాంట్'లందేకున్నా. (ఐఎస్‌జీ విన్ మెడికేర్', బెస్ట్ రిసెర్చ్ పేపర్‌గా 'ప్రొఫెసర్ కెసి బసుమల్లిక్' పురస్కారాలు దక్కాయి. 2022లో పేటెంట్ హక్కులనూ పొందాం. ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు దాదాపు రూ.2.5 కోట్ల వరకు నిధులందాయి. ఏడాదిపాటు క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి.. 84 శాతానికిపైగా సత్ఫలితాలు సాధించాం. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ గుర్తింపు సమయాన్ని మరింత కుదించే ప్రయత్నంలో ఉన్నా.




**భారత్‌లోనే తొలిసారి...** సెన్సర్‌నే కాదు.. 2020లో 'నానోషాట్' స్ప్రేనీన రూపొందించా. కొవిడ్‌లో శానిటైజర్ వాడకం తప్పనిసరైంది. ఇవీ పలు ఇన్ఫెక్షన్లకు దారితీయడం గుర్తించా. నానోషాట్ స్ప్రే దుష్ప్రభావాలను కలిగించకుండానే 30 సెకన్లలో సూక్ష్మజీవులను నాశనం చేయగలదు. నాలుగు రోజులవరకూ తిరిగి వ్యాపించదు కూడా. భారత్‌లోనే ఇది తొలి నానోటెక్నాలజీ ఆధారిత స్ప్రే. మార్కెట్‌లోకీ విడుదల చేశాం. మావారు డాక్టర్ రాఘవేంద్ర గిరి, అమ్మ ప్రోత్సాహంతోనే ఇవన్నీ సాధించగలుగుతున్నా. ఏదైనా సాధించే క్రమంలో వైఫల్యాలు ఎదురువడం సహజమే! పట్టుదలగా వాటన్నింటినీ తట్టుకొని వెళ్లినప్పుడే విజయం దక్కుతుందని నమ్ముతా, ఆచరిస్తా. ❑

## చెలి చిట్కా

గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి.



# ఈ స్నాక్ ఆరోగ్యానికి మంచిది

పాప్‌కార్న్.. అందరూ తినడానికి అమితంగా ఇష్ట పడే స్నాక్ ఐటమ్. ముఖ్యంగా థియేటర్‌లో సినిమా చూసేటప్పు చాలామందికి ఇది చేతిలో ఉండాల్సిదే. ఎక్కువా టైంపాస్ కోసం తిసుకునే ఈ స్నాక్ ద్వారా ఆరోగ్యానికి మంచి ప్రయోజనాలు సైతం కలుగుతాయంటున్నారు. నిపుణులు. జొన్నల నుంచి తయారయ్యే ఈ పాప్‌కార్న్‌లో ఉండే పీచు, పాలిఫినోలిక్ సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి కాంప్లెక్స్, మాంగనీస్, మెగ్నీషియం.. మొదలైనవన్నీ ఆరోగ్యానికి ఉపకరించేవేనట!

**కొవ్వు స్థాయులు తగ్గిస్తుంది ....** పాప్‌కార్న్‌లో ఉండేపీచు పదార్థాలు రక్తనాళాలు, ధమనుల గోడల్లో పేరుకు పోయిన కొవ్వును సమర్థంగా తగ్గిస్తాయి. తద్వారా శరీరంలోని కొవ్వు స్థాయుల్లో తగ్గుదల కనిపిస్తుంది. ఫలితంగా హృద్రోగ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశాలు చాల వరకు తగ్గిపోతాయి.

**చక్కెర స్థాయులను నియంత్రిస్తూ...** మన శరీరంలో తగినంత పీచు పదార్థాలు ఉన్నప్పుడు అవి రక్తంలో చక్కెర, ఇన్సులిన్ స్థాయులను క్రమబద్ధీకరిస్తూ ఉంటాయి. ఫలితంగా డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయి. అందుకే పాప్‌కార్న్ తినేవారిలో పోలిస్తే తినని వారిలో మధుమేహంతో బాధపడేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుందట.



**జీర్ణక్రియ సాఫీగా..** మన శరీరంలో జీర్ణక్రియ ప్రక్రియ సాఫీగా సాగాలన్నా మనం తీసుకునే ఆహారంలో తగినన్ని పీచు పదార్థాలు ఉండడం తప్పనిసరి. అప్పుడే జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసి, మలబద్ధకం వంటి సమస్యలను దరి చేరనీయకుండా చేస్తుంది. పాప్‌కార్న్‌లో అధికస్థాయిలో ఉండే పీచు పదార్థాలు పేగుల పనితీరుని మెరుగుపరిచి జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తాయి.

**బరువు తగ్గడానికి....** బరువు తగ్గాలనుకునే వారి ఏ స్నాక్స్ తీసుకోవాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచిస్తూ ఉంటారు. ఆయా పదార్థాలు ఆహారంగా తీసుకుంటే తిరిగి బరువు పెరిగిపోతామేమో అనే భయమే అందుకు కారణం! అయితే బరువు తగ్గాలనుకునేవారు పాప్‌కార్న్ నిస్సందేహంగా తినవచ్చు. ఇందులో ఎక్కువ మొత్తంలో ఉండే పీచుపదార్థాలు అధిక సమయం కడుపు నిండుగా అనిపించేలా చేయడం మాత్రమే కాకుండా ఆకలికి కారణమయ్యే గ్రెలిన్ అనే హార్మోన్‌ని ఉత్పత్తి కాకుండా ఆపుతాయి. తద్వారా ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. ఫలితంగా తర్వాత కూడా తక్కువ మొత్తంలో ఆహారం తీసుకుంటాం. అలాగే ఒక కప్పు పాప్‌కార్న్‌లో 30 కెలోరీలు మాత్రమే ఉంటాయి. కాబట్టి వీటిని ఎవరైనా ఆహారంగా తీసుకోవచ్చు. ❑

# పని చేసే ఉత్తమ పద్ధతులు

బృందంతో కలిసి పని చేసే ఉత్తమ పద్ధతుల్ని తెలుసుకుని ఆచరణలో పెట్టాలి. వాటిని పై వారికి సమర్థంగా వివరించాలి. ఇలాంటి పరిస్థితుల్లో చెప్పే సమాధానాలే కెరియర్‌లో అభివృద్ధిని నిర్దేసిస్తాయి అని నిపుణులు తెలుపుతున్నారు....



**సత్ఫలితాలకు...** ఉద్యోగంలో నెలకు 160 గంటలు సహోద్యోగులు, బృందంతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. అంటే ఏడాదికి దాదాపు 2000 గంటలకన్నా ఎక్కువసేపు కాలం అన్నమాట. ఈ సమయాన్ని సక్సెస్‌ఫుల్‌గా మార్చుకోవాలంటే ముందుగా చేసే ఉద్యోగాన్ని ప్రేమించాలి. అక్కడి వాతావరణానికి తగినట్లుగా మనల్ని మనం మార్చుకోవాలి. ఒత్తిడి లేకుండా సునాయసంగా విధులు నిర్వర్తించేలా బృందాన్ని తయారు చేసుకోగలిగితే చాలు. ఎప్పటిపని అప్పుడు పూర్తవుతుంది.

**గౌరవించి..** బృందాన్ని గౌరవించాలి. సమాన సామర్థ్యాలు, నైపుణ్యాలు లేకపోయినా అందరినీ ఒకేలా గుర్తిస్తూనే, వెనుకబడిన వారిని ముందుకు నడిపించడానికి కృషి చేస్తుండాలి. ఎవరి నైపుణ్యానికి తగినట్లుగా వారికి పనులు కేటాయిస్తే వేగంగా పూర్తి అవుతాయి. అయితే ప్రతి విభాగం గురించి బృందంలో ప్రతి ఉద్యోగికి కాస్తో కూస్తో అవగాహన ఉండాలి. అత్యవసరానికి ఏ బాధ్యతనిచ్చినా చక్కగా పూర్తి చేయగలిగేలా బృంద సభ్యులను సిద్ధం చేసుకోవాలి. అప్పుడే ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ప్రాజెక్టు వర్క్ వెనుకబడదు. ఇటువంటి ఆలోచనలను చెప్పడమే కాదు, వాటిని కార్యాచరణలో ఎలా పెడుతున్నారో, ఫలితాలేంటో కూడా వివరించగలగాలి.

**అనుసంధానంగా...** ఉద్యోగులకు మేనేజ్‌మెంట్‌కు అనుసంధానంగా టీమ్ లీడర్ ఉండాలి. చేపట్టాల్సిన బాధ్యతలకు సంబంధించి ప్రతి అంశాన్నీ ఉద్యోగికి తెలియజేయాలి. పని తీరుపై అభిప్రాయం నుంచి ప్రశంసల వరకు వారికి అందజేస్తుండాలి. అప్పుడే తామే స్థాయిలో ఉన్నారో ప్రతి ఒక్కరూ తెలుసుకుంటారు. వెనుకబడిన వారిలో ప్రోత్సాహన్ని నింపి అందరితోపాటు వారినీ నడిపించే సామర్థ్యం టీమ్‌లీడర్‌కు ఉండాలి. చిన్న విభాగం కూడా సంస్థ ఎదుగుదలలో భాగస్వామ్యం వహిస్తుందనే అవగాహన ఉద్యోగుల్లో కల్పించగలగాలి. ఈ తరహా ఆలోచనలు పై అధికారికీ చెప్పినప్పుడు మీపై భరోసా కలిగే అవకాశం ఉంది. ❑



# జై హనుమాన్

ముందుగా జై శ్రీరామ్, అనుకుని, తదుపరి జైహనుమాన్ అని మనసులో మననం చేసుకుంటే సర్వకార్యాలు పూర్తి అవుతాయి. హనుమాన్ శక్తి అతనికే తెలియదు. హనుమంతుడిని కీర్తిస్తే ఉప్పొంగిపోతాడూ జై శ్రీరామ్ అనే మాట హనుమంతునికి ఎంతో ప్రీతి. ఆ నామాన్ని పలికిన వారందరికి హనుమా అండగా ఉంటాడు. అందులో సందేహమే లేదు. ప్రతి రోజు కాని లేకపోతే ఎప్పుడు సమయం దొరికితే అప్పుడు హనుమాన్ కీర్తిస్తూ ఉంటే విజయం మన వెంటే సకల కార్యసిద్ధికి సంకల్పం హనుమానే. ఆయన ధైర్యం, సహనం, తెగువ అనన్యసామాన్యం. భయంతో ఉన్నవారికి, దుష్టపీడలు ఉన్న వారికి హనుమాన్ నామమే శరణ్యం. కాగల కార్యం సాధించుటకు హనుమాన్ నమ్మకస్తుడు. అది తెలుసుకునే సుగ్రీవుడు, సీతమ్మ జాడ తెలుసుకొనుటకు సమర్థుడైనా హనుమాన్‌ను ఎంపిక చేసుకున్నాడు. సుగ్రీవుని నమ్మకాన్ని వమ్ము చేయకుండా, లంక అంతా సీతమ్మ వారికోసం గాలించాడు. ఎక్కడా ఆ తల్లిజాడ కనపడక పోయే సరికి చింతాక్రాంతుడైనాడు. శ్రీరామున్ని స్మరిస్తూ ఇక చివరిగా అశోక వనం ఏతెంచాడు. ఎదకపోయిన తీగకాలికి తగిటినట్లు సీతమ్మ కనపడే సరికి ఆనందం పట్టలేక పోయాడు. ఆ స్థితిలో సీతమ్మను చూసి కళ్ల నీళ్ళు పెట్టుకున్నాడు. బాధపడ్డాడు. ఆమె చూట్టూ రాక్షస స్త్రీలు కాపలా ఉన్నారు. వారు ఆయుధాలు ధరించి భీకరంగా ఉన్నారు. పాపం వారి మధ్యలో సీతమ్మవారు నార బట్టలు ధరించి, తల వంచుకుని ఆ రామున్ని స్మరిస్తూ ఉంది. అంతలో ఓ రాక్షస స్త్రీ 'ఏయ్ రామున్ని కాదు స్మరించవలసింది లంకాధిపతి, నీకు కాగల రాజు అయిన ఆ రావణుని నీవు తెంచుకుంది. ఆ రాక్షస స్త్రీని అంతం చేయాలనే పిడికిలి బిగిచాడు. కాని అనువుగాని చోట తొందర పడకూడదని మిన్నకుండి పోయాడు. రాక్షస స్త్రీలు నిద్రించిన తరువాత, మెల్లగా అమ్మ దగ్గరకు చేరుకున్నాడు. ముందుగా సీతమ్మ అనమునించినా, తన గుండె చీల్చి చూపించి గానే సీతమ్మ వారు సంతోషించి, హనుమను అడిగింది. హనుమ అన్ని వివరించాడు. త్వరలో శ్రీరాముడు వచ్చి, రావణుని వధించి మిమ్ములను తీసుకువెళతాడు. ఇది సత్యం ఇక నాకు సెలవు ఇప్పించండి అని సంతోషంతో రివ్వున జైశ్రీరామ్ అనుకుంటూ ఆకాశంలోకి ఎగిరాడు కనుక హనుమాన్‌తోనే ఏ కార్యమైన జయం కలుగుతుంది. జై శ్రీరామ్, జై హనువాన్.

**- కనుమ ఎల్లారెడ్డి.**

ఆధ్యాత్మికం

# పిగ్మెంటేషన్‌కు ఇంటి చికిత్స!

**అమ్మాయిల నుండి నడి వయసు వాళ్ల వరకు పిగ్మెంటేషన్ పెద్ద సమస్యే. మెలనిన్ లోపం, ఎండలో ఎక్కువగా తిరగడం, ప్రసవం.. ఇలా దీనికి బోలెడు కారణాలు. దానికి ఇంట్లోనే చెక్ పెట్టేయొచ్చని తెలుసా?**



**ఉల్లి ...** యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్న దీని రసాన్ని ఈ మచ్చలపై రాసి పావు గంటసేపు ఆరనిచ్చి కడిగేయాలి. ఇలా రోజుకి రెండు సార్లు చేస్తే చర్మం పూర్వస్థితికి చేరుకుంటుంది.

**యాపిల్ సిడార్ వెనిగర్..** దీనికి సమపాళ్లలో నీటిని కలిపి మచ్చలున్న చోట రాయాలి. రెండు, మూడు నిమిషాల పాటు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరి. ఇలా కొన్ని రోజులు చేస్తే ఫలితం ఉంటుంది. గ్రీన్‌టీ ప్యాకెట్‌ను మచ్చలపై మృదువుగా రోజూ అయిదు నిమిషాలు రుద్దినా చాలు.

**పాలు, టోమాటో..** పచ్చిపాలల్లో ముంచిన దూదిని మచ్చలపై రుద్దండి. దీనిలోని లాక్టిక్ యాసిడ్ ఈ సమస్యకు మంచి మందు. టొమాటోలోని లైకోపిన్ కూడా చర్మంపై మచ్చలను పోగొట్టి మెరిసేలా చేస్తుంది రోజుకి రెండు సార్లు రాస్తే చాలు.

**ఎర్ర కందిపప్పు..** నాలుగు చెంచాల కంది పప్పును నీటిలో ఎనిమిది గంటలు నాన బెట్టి, పేస్టులా చేసి ముఖానికి లేపనంలా రాయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి చల్లని నీటితో కడిగేయాలి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు పిగ్మెంటేషన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయి.

**కలబంద..** నానోటాక్సిక్ హైపర్ పిగ్మెంటేషన్ చికిత్సలో కలబందను వినియోగిస్తారు. నిద్రపోయే ముందు కలబంద గుజ్జును సమస్య ఉన్న చోట రాయాలి. ఉదయం గోరు వెచ్చని నీటితో కడిగేస్తే సరి. ❑

# జుట్టు పరిమళం కోసం..

శరీరం రోజంతా తాజాగా, పరిమళభరతంగా ఉండేందుకు పర్‌ఫ్యూమ్ వాడుతాం. చెమట వల్ల శరీరమే కాదు మాడు భాగం దురద పుట్టి, జుట్టంతా చెడు వాసన వస్తుంది. ఇంటి వద్ద తయారు చేసుకున్న స్ప్రేతో కేశాలను సువాసనతో తాజాగా మార్చుకోండిలా...

**కావలసినవి:** సగం కప్పురోజ్ వాటర్, కొన్ని చుక్కల వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ 10- 15 చుక్కల జాస్మిన్ నూనె కొన్ని చుక్కట స్వీట్ ఆరెంజ్‌నూనె. **తయారీ :** ఒక గిన్నెలో రోజ్ వాటర్, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, జాస్మిన్ నూనె, స్వీట్ ఆరెంజ్‌నూనె తీసుకొని బాగా కలపాలి. ఈ ద్రావణాన్ని స్ప్రే బాటిల్‌లో పోయాలి. అంతే హెయిర్ పర్‌ఫ్యూమ్ రెడీ ఇప్పుడు స్ప్రే బాటల్‌ను షేక్ చేయాలి. తరువాత ఆ బాటిల్‌ను పొడిప్రదేశంలో ఉంచాలి. - ఈ పర్‌ఫ్యూమ్‌ను తలస్నాం చేసిన తరువాత లేదా తలంటు చేయకున్నా వెంట్రుకలపై స్ప్రే చేసుకో వచ్చు. జుట్టు తాజాదనం, మెరువు కోల్పోయినట్టు అనిపిస్తే ఈ హెయిర్ పర్‌ఫ్యూమ్ ఉపయోగించి చూడండి.❑

# మూడో వన్డేకు అదేజట్టుతో టీమిండియా



## ఎంతో కీలకం అయితే వాషింగ్టన్ సుందర్ రాక

**చెన్నై:** ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో చిత్తుగా ఓడిన టీమిండియా చివరిపోరుకు సిద్ధం అయింది. బుధవారం చెన్నైలోని చేపాక్‌స్టేడియం వేదికగా జరగనున్న మూడో వన్డేలో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు రెడీ అవుతోంది. మూడు వన్డేలసిరీస్‌లో ఇరుజట్లు చెరొకమ్యాచ్ గెలిచాయి. చెన్నై వన్డే ఇపుడు ఫైనల్ మ్యాచ్. ఈమ్యాచ్‌లో గెలిచిన జట్టునే సిరీస్ వరించనున్నది. ఇరుజట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. ముఖ్యంగా విశాఖ వన్డేలో పది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన టీమిండియా ఈ ఘోరపరాజయానికి బదులు తీర్చుకోవాలనే ప్రతీకారంతో రగిలిపోతోంది. మరోవైపు రెండో వన్డే విజయంతో ఉత్సాహంగా ఉన్న ఆసీస్ అదే జోరులో చివరి మ్యాచ్‌గెలిచి సిరీస్ కైవసంచేసుకోవాలనుకుంటున్నది. దాంతో చెన్నై వన్డేపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగాలని చూస్తోంది. చేపాక్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందన్న భావనతో లోకల్‌బాయ్ వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకోవచ్చని అంచనా. అతడిని ఆడించాలని భావిస్తే అక్షర్‌పటేల్‌పై వేటుపడుతుంది. ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటే తప్ప అంతకుమించి మ్యాచ్‌లో మార్పులుండకపోవచ్చని అంచనా. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలం అయినా ఆతడి స్థానాన్ని భర్తీచేసే ఆటగాడు జట్టులో లేడు. ఇషాన్‌కిషన్‌ను ఆడించాలనుకుంటే తప్ప సూర్యస్లేస్‌కు ఢోకాలేదు. విశాఖ మ్యాచ్ తర్వాత రోహిత్‌కూడా సూర్యకు అండగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్‌స్థానంలోనే సూర్యకుమార్‌ను ఆడిస్తున్నామని, వైట్‌బాల్‌క్రికెట్‌లో ఆతడి సత్తా నిరూపించుకున్నాడని, అలాంటివారికే ఎక్కువ ఛాన్స్‌లిస్తామన్నాడు.

మూడో వన్డేలో కూడా శుభమన్‌గిల్ రోహిత్‌తోకలిసి ఓపెనర్‌గా వస్తాడు. విశాఖలో కాస్త మెరుగుపడిన విరాట్ ఇన్‌స్వింగ్ డెలివరీకి ఔట్ అయ్యాడు. అతడు కూడా భారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. సూర్యకు ఇది చావోరేవో మ్యాచ్. తొలివన్డేలో జట్టును గెలిపించిన రాహుల్ మరోసారి సత్తా చూపాల్సి ఉంది. హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ సత్తాచూపించాలి. ఇక కుల్దీప్‌యాదవ్ స్పిన్నర్‌గా వస్తాడు. జడేజా అక్షర్‌పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఉంటారు. వాషింగ్టన్ సుందర్‌ను ఆడిస్తే అక్షర్ బెంచ్‌కే పరిమితం. పేసర్లు మహ్మద్‌షమీ, వమ్మద్‌సిరాజ్ బరిలోకి వస్తారు. షమీకి రెస్ట్ ఇస్తే జయదేవ్ ఉనద్కత్, ఉమ్రాన్‌మాలిక్‌లలో ఒకరు ఉంటారు. ఇక తుదిజట్టులో రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్; వాషింగ్టన్ సుందర్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ ఉమ్రాన్‌మాలిక్ మహ్మద్‌సిరాజ్‌లు ఉండవచ్చని ఫ్యాన్స్ అంచనాలుగా ఉన్నాయి.

# గుజరాత్‌పై యుపి వారియర్స్ గెలుపు



## ఐదు వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్ ఓటమి

**ముంబయి:** మహిళా ప్రీమియర్‌లీగ్ 2023లో ఉత్కంఠ భరితంగాసాగిన మ్యాచ్‌లో గుజరాత్‌జెయింట్స్‌పై యుపి వారియర్స్ ఘనవిజయం సాధించింది. ప్లే ఆఫ్ బెర్త్ ఖరారుచేసుకుంది. తద్వారా లీగ్‌నుంచి రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు విరమించాల్సివచ్చింది. పాయింట్లపట్టికలో తొలిరెండుస్థానాల్లో ఉన్న ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ గతంలోనే ప్లే ఆఫ్స్‌కు చేరుకోగా తాజా విజయంతో వారియర్స్ ప్లే ఆఫ్‌బెర్త్ కన్‌ఫర్మ్‌చేసుకుంది. మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన జెయింట్స్ దయాలన్ హేమలత 33 బంతుల్లో 57పరుగులుచేసింది. ఆరుఫోర్లు మూడు సిక్సులు సాధించింది. ఆష్లే గార్ట్‌నర్ 39 బంతుల్లో 60 పరుగులుచేసింది. ఆరుఫోర్లు, మూడు సిక్సులు సాధించింది. మెరుపు అర్ధశతకాలతో విరుచుకుపడటంతో నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 178 పరుగుల భారీ స్కోరుచేసింది. తహీల మెక్‌గ్రాత్ 38 బంతుల్లో 57 పరుగులుచేసి ఆకట్టుకుంది. ఆమె 11 ఫోర్లు చేయడంతో స్కోరు పరుగులుతీసింది. గ్రేస్ హ్యాఇస్ 41 బంతుల్లోనే 72 పరుగులుచేసింది. ఏడుఫోర్లు, నాలుగు సిక్సర్లు తన ఖాతాలో వేసుకుంది. విధ్వంసక ఇన్నింగ్స్‌తోమెరిసి జట్టును ప్లే ఆఫ్స్‌కు చేర్చారు.

చివరిలో సోఫీ ఎక్లెస్టోన్ 13 బంతుల్లో 19 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి మరో బంతి ఉండగానే వారియర్స్‌ను విజయంవైపు నడిపించింది. 19వ ఓవర్‌లో ఐదో బంతిని ఎక్లెస్టోన్ బౌండరీకి తరలించడంతో వారియర్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 39 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన వారియర్స్‌ను తహీల మెక్‌గ్రాత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తోగ్రేస్ హ్యారిస్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో గెలిపించారు. ఈ సీజన్లఓ జెయింట్స్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో అజేయమైన మెరుపు అర్ధసెంచరీతో 26 బంతుల్లో 59 పరుగులుచేసి వారియర్స్‌ను అవే వికెట్ల తేడాతో గెలిపించిన హ్యారిస్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది.

# జెమీసన్‌కు మంగళ రీప్లేస్‌మెంట్

## చెన్నైజట్టులోకి దక్షిణాఫ్రికా బౌలర్

**చెన్నై:** న్యూజిలాండ్ బౌలర్ కైల్ జెమీసన్ గాయం కారణంగా ఐపిఎల్ 2023కి దూరం అయ్యాడు. ఆతడికి రీప్లేస్‌మెంట్‌గా కేవలం నాలుగు అంతర్జాతీయ టి20లు మాత్రమే ఆడిన అనుభవం ఉన్న దక్షిణాఫ్రికా బౌలర్ సిసింద మంగళను చెన్నై సూపర్‌కింగ్స్ ఎంపికచేసుకుంది. సిసిండా 50 లక్షల బేస్‌ప్రైజ్‌కు ఫ్రాంచైజీలో చేరుతున్నాడు. ఇటీవల ముగిసిన ఎస్‌ఎ20 లీగ్‌లో మంగళ ఆకట్టుకున్నాడు. సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్ తరపున 12 మ్యాచ్‌ల్లో ఆడిన మంగళ 14 వికెట్లుతీసాడు. సిఎస్‌ఎ నాలుగురోజుల సిరీస్ డివజిన్‌వన్‌టోర్నీలోను లయన్స్‌తరపున ఆకట్టుకున్నాడు. 50 లక్షల ప్రాథమిక ధరకు ఐపిఎల్ వేలంలోకి వచ్చినా ఫ్రాంచైజీలు ఆతడిని పట్టించుకోలేదు. కానీ జెమీసన్ గాయంతో మంగళకు తొలిసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడే అవకాశం లభించింది. నాలుగు అంతర్జాతీయ టి20లే ఆడినప్పటికీ 94 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు 122 లిస్ట్‌ఎ, 127 టి20 మ్యాచ్‌లు ఆడిన అనుభవం 32 ఏళ్ల మంగళ సొంతం. టి20లో ఆతడు ఓవర్‌కు ఎనిమిదిపరుగుల ఎకానమీలో 136 వికెట్లుతీసాడు. అందులో రెండు ఐదు వికెట్ల హాల్స్‌కూడా ఉన్నాయి. యార్కర్లు వేయడంతోపాటు వైవిధ్యంగా బంతులను సంధించడం మంగళప్రత్యేకత. దూకుడుగా బౌలింగ్‌చేసిన ఆతడి తీరు టి20లకు నచ్చుతుంది. కైల్‌జెమీసన్‌లా మరీ పొడగరి కాకపోయినా కివీస్‌పేసర్లఆగే మంగలకూడా భారత పిచ్‌లమీద మంచి బౌన్స్ రాబడతాడని అంచనా. అయితే సిఎస్కె తొలిమ్యాచ్‌లకు మంగళ దూరం అవుతాడు. ఆతడికి దక్షిణాఫ్రికా సెంట్రల్‌కాంట్రాక్టు లభించింది. వెస్టిండీస్‌తో సిరీస్‌కు ఎంపికైన ఆతడు త్వరలో నెదర్లాండ్స్‌తో కూడా సిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్‌ఉంది.




# శ్రీలంకపై న్యూజిలాండ్ గెలుపు

## రెండు టెస్టుల సిరీస్ కివీస్ కైవసం

**వెల్లింగ్టన్:** శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో న్యూజిలాండ్ ఇన్నింగ్స్58 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండు టెస్టుల సిరీస్‌ను 2:0తో గెలుపొందింది. అంతకుముందు క్రైస్ట్‌చర్చ్ వేదికగాజరిగిన తొలి టెస్టులోన్యూజిలాండ్ చివరి బంతికి విజయం సాధించింది. రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసిన నికోలస్ ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా సెంచరీతో తొలి టెస్టులో కివీస్‌ను గెలిపించడంతోపాటు రెండో టెస్టులో ద్విశతకం బాదిన కేన్ విలియమ్సన్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. వెల్లింగ్టన్ టెస్టులో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 580/4 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. మాజీ కెప్టెన్‌కేన్ విలియమ్సన్ 296 బంతుల్లో 215 పరుగులుచేసాడు. హెన్రీ నికలోస్ 240 బంతుల్లో 200 పరుగులకు నాటౌట్‌కగా నిలిచాడు. భారీ లక్ష్యంతో బరిలోకిదిగిన శ్రీలంక 164 పరుగులకే మొదటి ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. కెప్టెన్ కరుణరత్నే 89 పరుగులు మినహా ఇతర ఆటగాళ్లెవరూ అర్ధసెంచరీ నమోదుచేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగుల భారీ ఆధిక్యం సాధించిన న్యూజిలాండ్ ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ శ్రీలంక తేలిగ్గా తలవంచుతుందనిభావించినా లంకజట్టు అద్భుత పోరాటపటిమను చూపించింది. 142 ఓవర్లపాటు బ్యాటింగ్‌చేసిన లంక 358 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లంకపరువు కాపాడే యత్నంచేసిన కెప్టెన్‌కరుణరత్నే రెండో ఇన్నింగ్స్‌లోనూ అర్ధసెంచరీచేసాడు. కుశాల్ మెండిస్ 50, దినేశ్ చండీమల్ 62 అర్ధశతకాలు బాదగా ధనంజయ డిసిల్వా రెండుపరుగుల తేడాతో సెంచరీచేసే అవకాశాన్ని కోల్పోయాడు. ప్రధాన బ్యాటర్లు రాణించడంతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక పోరాడింది. కానీ సాధించాల్సిన లక్ష్యం భారీగా ఉండటంతో ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో శ్రీలంక ఇపుడు ఓటమి పాలయింది.


# అభిమానిని ప్రపోజ్‌చేసిన రోహిత్‌శర్మ!



**విశాఖపట్టణం:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మైదానం లోపల బయటా కూడా చాలా సరదాగా ఉంటాడు. ఫ్యాన్స్ విషయంలో హిట్‌మ్యాన్ చాలా కూల్‌గా ఉంటాడు. తాజాగా ఇదే సంఘటన మరోసారి జరిగింది. తన బావమరిది పెళ్లికోసం తన తొలివన్డేకు దూరం అయిన రోహిత్ రెండో వన్డేలో ఆడాడు. సెకండ్ మ్యాచ్‌కోసం రోహిత్ విశాఖకు చేరుకోగా ఆతడితో సెల్ఫీలు దిగడానికి ఓ అభిమాని ఉత్సాహంచూపించాడు. గమనించిన రోహిత్ ఆతడికి చేరువగా వెళ్లాడు. ఎవరూ ఊహించనిరీతిలో తన చేతిలో ఉన్న గులాబీ పువ్వును తీసి ఆతడికి ఇచ్చాడు. ఆక్కడితో ఆగకుండా నువ్వునన్ను పెళ్లాడతావా అంటూ చిలిపిగా ఓ ప్రశ్నవేసి వెళ్లిపోయాడు. కెప్టెన్ సరదాగా తనతో మాట్లాడిన తీరుచూసి ఆ అభిమాని ఒరకంగా షాక్‌లోకి వెళ్లిపోయాడు.

# ఉద్యోగులను నిలువరించేందుకు 'ఆపిల్' కసరత్తు

**వాషింగ్టన్, మార్చి 20:** మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, ట్విట్టర్ ఇలా బడా టెక్ సంస్థలన్నీ ఉద్యోగులను భారీస్థాయిలో తొలగించాయి. ఈ బాట పట్టని ఒకే ఒక సంస్థ ఆపిల్. ఇప్పటి వరకూ ఆపిల్ ఉద్యోగుల తొలగింపునకు పూనుకోలేదు. అయితే ఉద్యోగులను కాపాడుకునే క్రమంలో ఆపిల్ విశ్వప్రయత్నమే చేస్తోంది.



ఖర్చులను తగ్గించుకుంటూ దుబారా ఖర్చులకు కత్తెర వేస్తోంది. అంతేకాకుండా కొందరు ఉన్నతోద్యోగులకు బోనస్‌లు కూడా నిలిపివేసింది. కొత్త ఉద్యోగులను కూడా పరిమిత సంఖ్యలోనే తీసుకుంటోంది. లేఆఫ్ బాటపట్టకుండా ఉండేందుకు ఆపిల్ యాజమాన్యం శతవిధాలుగా ప్రయత్నిస్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఆపిల్ టాప్ ఎగ్జిక్యూటివ్‌లు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా కొత్తతరం హోంపాడ్ ఉత్పత్తి ప్రారంభాన్ని వాయిదా వేస్తున్న ఆపిల్, ఆర్థికవనరులను తక్షణ అవసరాలకు కేటాయిస్తోందని తెలిసింది. యేటా రెండు సార్లు ఉద్యోగులకు ప్రమోషన్లు, బోనస్‌లు ఇచ్చే ఆపిల్ సుమారు ఈ విషయాల్లో దూకుడు తగ్గించింది. వృధా ఖర్చులు తగ్గించే క్రమంలో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్‌లో కోతలు విధించింది. అంతే కాకుండా ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగుల పర్యటనలకు కూడా కత్తెర వేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగులను తొలగిస్తే, ఆపిల్ నాయకత్వం తప్పు చేసిందన్న సంకేతాలు వెళతాయని ఆపిల్ భావిస్తోంది. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు అనుకున్న దానికంటే మరింత దిగదుడుపుగా ఉన్నాయన్న భావన కూడా మొదలవుతుందని ఆపిల్ యాజమాన్యం అభిప్రాయంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# క్రెడిట్ స్వ్యాయిస్‌తో యుబిఎస్ డీల్!


**జెనీవా, మార్చి 20:** ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న స్విట్జర్లాండ్ బ్యాంకు క్రెడిట్‌స్వ్యాయిస్‌ను కొనుగోలు చేసేందుకు ఆదేశంలోని దిగ్గజ బ్యాంకు యుబిఎస్ ముందుకు వచ్చింది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ 3.2 బిలియన్ డాలర్లు. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తోన్న ఆందోళనలకు తెరపడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. క్రెడిట్ స్వ్యాయిస్ పతనం ఖాయమనే విషయం ఇటీవలే తెరపైకి వచ్చిన విషయం విదితమే. అప్పటినుంచి దాన్ని రక్షించేందుకు స్విట్జర్లాండ్ ప్రభుత్వం సహా ఆ దేశ నియంత్రణాసంస్థలు తీవ్రంగా కృషి చేశాయి. అందులో భాగంగా యుబిఎస్‌తో చర్చలు జరిపాయి. ఎట్టకేలకు ఒప్పందం ఖరారయ్యేలా చూశాయి. 166యేళ్ల చరిత్ర ఉన్న క్రెడిట్ స్వ్యాయిస్ ఒకప్పుడు స్విట్జర్లాండ్ ప్రతిష్టకు మకుటంలా నిలిచింది. అలాంటి గడ్డు పరిస్థితులు ఎదుర్కోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఇది కేవలం స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవస్థకేకాకుండా యావత్ ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థను కుదుపులకు లోను చేసే అవకాశం ఉందని ప్రభుత్వం గ్రహించింది. స్విట్జర్లాండ్ రైల్ నెట్‌వర్క్‌కు నిధులు సమకూర్చడమే లక్ష్యంగా 1856లో




క్రెడిట్ స్వ్యాయిస్ ఏర్పాటైంది. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆర్థిక రంగంలో కీలక సంస్థగా మారింది. ఓ దశలో అమెరికా దిగ్గజమైన జెపి మోర్గాన్ చేజ్‌తో పోటీ పడింది. కానీ గత కొన్ని దశాబ్దాలుగా అనేక కుంభకోణాలు ఈ బ్యాంకులో వెలుగులోకి వచ్చాయి. సమస్యల నుంచి గట్టెక్కించే సంస్కరణల ఫలాల్ని నిర్వహణ లోపాలు నీరుగార్చాయి. మరోవైపు అనేక వివాదాలు చుట్టుముట్టి కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఫలితంగా సంస్థ ప్రతిష్ట మసకబారింది. ఇన్వెస్టర్ల విశ్వాసం సన్నగిలింది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనంతో అందరి కళ్లు క్రెడిట్ స్వ్యాయిస్‌పైకి మళ్లాయి. బ్యాంకింగ్‌వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్న సౌదీ నేషనల్ బ్యాంకు ఇకపై క్రెడిట్ స్వ్యాయిస్‌కు నిధులు సమకూర్చే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని తేల్చిచెప్పింది. దీంతో ఆందోళన తీవ్రమైంది. స్టాక్ మార్కెట్లలోని షేర్ల పతనం ఊపందుకుంది. స్విస్ కేంద్ర బ్యాంకు ఆఫర్ చేసిన 54 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం కూడా ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపలేకపోయింది. చేసేదిలేక ప్రభుత్వమే రంగంలోకి దిగింది. క్రెడిట్ స్వ్యాయిస్ పూర్తి షేర్లను 3 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌తో యుబిఎస్ కొనుగోలు చేస్తుంది. దీని కోంస 100 బిలియన్ ఫ్రాంక్ల క్రెడిట్ లైన్‌ను స్విస్ నేషనల్ బ్యాంకు సమకూరుస్తుంది. క్రెడిట్ స్వ్యాయిస్ ఆస్తుల వల్ల సంభవించబోయే నష్టాలకుగానూ స్విస్ ప్రభుత్వం 9 బిలియన్ ఫ్రాంక్‌ల గ్రాంట్ ద్వారా పూచీకత్తు అందచేస్తుంది. 16 బిలియన్ ఫ్రాంక్‌లు విలువ చేసే క్రెడిట్ స్వ్యాయిస్ బాండ్లు విలువను కోల్పోతాయి. క్రెడిట్ స్వ్యాయిస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ విభాగాన్ని యుబిఎస్ క్రమంగా కుదిస్తుంది.

# ఇకపై ఫ్లాగ్ స్టార్ బ్యాంకుగా మారనున్న సిగ్నేచర్ బ్యాంకు

**వాషింగ్టన్, మార్చి 20:** అమెరికాలో బ్యాంకింగ్ విధ్వంసం కొనసాగుతోంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే నెలలో మూడు బ్యాంకులు దివాలా తీశాయి. ఈ క్రమంలో చెలరేగిన ఆందోళనలను తగ్గించడానికి రెగ్యులేటరీ సంస్థలు చర్యలు చేపట్టాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో కుప్పకూలిన సిగ్నేచర్ బ్యాంకును న్యూయార్క్ కమ్యూనిటీ బ్యాంకును 2.7 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ డీల్‌లో భాగంగా సోమవారం నుంచి సిగ్నేచర్ బ్యాంకుకు చెందిన 40 శాఖలు ఫ్లాగ్ స్టార్ బ్యాంకుగా మానున్నట్లు వెల్లడించారు. ఫ్లాట్ స్టార్ బ్యాంకు అనేది న్యూయార్క్ కమ్యూనిటీ బ్యాంకు సబ్సిడరీ అని ఫెడరల్ డిపాజిట్ వెల్లడించింది. ఈ డీల్ ద్వారా సిగ్నేచర్ బ్యాంకుకు సంబంధించిన 38.4 బిలియన్ డాలర్ల ఆస్తులను ఈ డీల్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. సిగ్నేచర్ బ్యాంకు రుణాలలో 60 బిలియన్ డాలర్ల రిసీవర్‌షిప్‌లో ఉంటాయని, వాటిని సకాలంలో విక్రయిస్తామని అధికారులు తెలిపారు. రెగ్యులేటర్లు మూసివేసే సమయానికి సిగ్నేచర్ యుఎస్ చరిత్రలో మూడవ అతిపెద్ద బ్యాంకు వైఫల్యంగా నమోదైంది. డిసెంబరు 31, 2022 నాటికి సిగ్నేచర్ బ్యాంకు వద్ద మొత్తం 88.6 బిలియన్ డాలర్ల డిపాజిట్లను కలిగి ఉంది. అయితే బ్యాంకులు మునిగిపోవడంతో చాలా మంది డిపాజిటర్లు తమ డబ్బుల కోసం బ్యాంకుల వద్ద క్యూ కడుతున్నారు. డబ్బును సురక్షితంగా కస్టమర్లు తిరిగి పొందవచ్చని రెగ్యులేటరీ స్పష్టం చేసింది. ప్రజల్లో భయాందోళనలను తగ్గించేందుకు వారు చర్యలు వేగవంతం చేశారు.




# ఎయిరిండియా సర్వీసులు కుదింపు

**న్యూఢిల్లీ, మార్చి 20:** అమెరికాలోని కొన్ని నగరాలకు విమాన సర్వీసుల సంఖ్యను తాత్కాలికంగా కుదిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. సిబ్బంది కొరత వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని సంస్థ సిఇఒ క్యాంబెల్ విల్సన్ సోమవారం తెలిపారు. బోయింగ్ 777 విమానాలకు 100 మంది పైలటర్లు వచ్చే మూడు నెలల్లో చేరనున్నట్లు క్యాంబెల్ తెలిపారు. మరో 1,400 మంది క్యాబిన్ సిబ్బంది ప్రస్తుతం శిక్షణలో ఉన్నట్లు వెల్లడించారు. సిబ్బంది కొరత వల్ల సుదూర లక్ష్యాలకు నడిచే పలు విమానాలను ఇటీవల ఎయిరిండియా రీషెడ్యూల్ చేసింది. ఇలాంటి సమస్యలు తరచూ తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఎయిరిండియాలో 11,000 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. నష్టాల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను టాటా గ్రూప్ జనవరి 2022లో కొనుగోలు చేసింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సహా ఎఐఎటిఎస్‌ఎల్ లోనూ 50శాతం వాటాలను చేజిక్కించుకుంది. విహాన్‌డాట్‌ఏఐ పేరిట సంస్థలో మార్పులకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా విమానాల ఇంటీరియర్స్‌ను మరింత మెరుగుపర్చడం కోసం 400 మిలియన్ డాలర్లు కేటాయించింది. అలాగే 470 కొత్త విమానాల కోసం భారీ ఆర్డర్ పెట్టింది.



# జయంతి చౌహాన్ చేతికి 'బిస్లరీ'!


**న్యూఢిల్లీ, మార్చి 20:** టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌కు బిస్లరీ ఇంటర్నే షనల్‌ను విక్రయించే ప్రతిపాదన విజయవంతం కాకపోవ డంతో బిస్లరీ ప్రమోటర్, వ్యవస్థాపకుడు రమేష్ చౌహాన్ అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. చౌహాన్ కుమార్తె జయంతి చౌహాన్ ఇక మీదట బిస్లరీ ఇంటర్నేషనల్‌ను నడిపించనున్నట్లు ప్రకటన వెలువడింది. 'మా నిపుణులైన బృందం సాయంతో జయంతి వ్యాపారాన్ని నడిపిస్తుంది. వ్యాపారాన్ని మేము విక్రయించాలని అనుకోవడం లేదు' అని రమేష్ చౌహాన్ ప్రకటించారు. తన తండ్రి స్థాపించిన బిస్లరీ ఇంటర్నేషనల్ కంపెనీలో జయంతి చౌహాన్ (42) వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. సిఇఒ యాంగెలో జార్జ్ ఆధ్వర్యంలోని బృందం కంపెనీని నడి పించనుంది. వీరిపై జయంతి పర్యవేక్షణ ఉంటుంది. నిజానికి జయంతి చౌహాన్‌కు బిస్లరీ వాటర్ వ్యాపారం పట్ల ఆసక్తిలేదు. రమేష్ చౌహాన్ వృద్ధాప్యంలో ఉన్నారు. ఆయన వయసు 82 యేళ్లు. కుమార్తెకు ఆసక్తి లేకపోవడంతో కంపెనీని విక్రయానికి పెట్టారు. టాటా కన్స్యూమర్ చర్చలకు ముందుకు వచ్చింది. కానీ బిస్లరీని బిలియన్ డాలర్ల కంటే తక్కువకు విక్రయించే ఉద్దేశ్యం రమేష్ చౌహాన్‌కు లేకపోవ డంతో డీల్ సఫలం కాలేదు. ఈ క్రమంలో తాజా పరిణామాలు జరిగినట్లు తెలుస్తోంది. దేశ సంఘటిత రంగం ప్యాకేజ్డ్ నీటి వ్యాపారంలో బిస్లరీకి 32 శాతం వాటా ఉంది. భవిష్యత్తులో ప్రమోటర్లు తమ నిర్ణయం మార్చుకోరని చెప్పలేమని, మెరుగైన ఆఫర్ వస్తే విక్రయించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.



# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిసాయి. ఈ దశలో భారీ అమ్మకాల సెగతో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. బ్యాంకింగ్ సంక్షోభ పరిణామాలు మార్కెట్లను వెంటాడాయి. దిగ్గజ షేర్ల పతనం అవడంతో మరింత దిగజారాయి. మరోవైపు ఈ వారం జరగనున్న ఫెడ్ సమావేశం కూడా ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. ఉదయం సెన్సెక్స్ 57,773.55 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 57,084.91 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 360.95 పాయింట్ల నష్టంతో 57,628.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,066.60 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 16,828.35 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. చివరికి 111.65 పాయింట్లు క్షీణించి 16,988.40 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టాటాస్టీల్, టాటా మోటార్స్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు సహా క్రెడిట్ స్వ్యాయిస్ వంటి బ్యాంకుల ఆర్థిక ఇబ్బందులు మార్కెట్లను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఆయా సంస్థలను కాపాడడానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇన్వెస్టర్లలో మాత్రం భాయాలు తొలగడం లేదు. ఈ ప్రభావం మరికొన్ని బ్యాంకులకూ విస్తరించే ప్రమాదం ఉందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో ప్రారంభమైన అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్ పతనం ఇంకా కొనసాగుతూనే ఉంది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మధ్యలో కొన్నిరోజులు రాణించినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్ల పరిణామాలతో తిరిగి నష్టాల బాటపట్టాయి. సోమవారం అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్ లోయర్ సర్క్యూట్‌ని తాకాయి. ఒక్క అదానీ గ్రీన్ ఎనర్జీ మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.